RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 29.03.2024 | సంపుటి : 10 సంచిక : 259 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఫోన్ ట్యాపింగ్‌పై బిగుసుకుంటున్న ఉచ్చు

కేసులో మరో ఇద్దరు అరెస్ట్

- రాధాకిషన్, గట్టు మల్లులను విచారిస్తున్న పోలీసులు
- భుజంగరావు, తిరుపతన్నకు 5రోజుల పోలీసు కస్టడీ
- ప్రణీత్‌రావునూ మరోసారి కస్టడీకి కోరిగా.. నిరాకరించిన కోర్టు

దర్యాప్తు ముమ్మరం ● త్వరలో డీజీపీ, అదనపు డీజీపీ స్థాయి అధికారులకూ నోటీసులు

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను 5 రోజుల పోలీసుల కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును సైతం మరోసారి 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా..ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ముగ్గురు నిందితులు చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. ఈ కేసులో తాజాగా మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, గట్టు మల్లును అదుపులోకి తీసుకుని బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో విచారిస్తున్నారు. గట్టు మల్లు గతంలో ఎస్ఐబీలో సీఐగా పని చేశారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుతో వీరికి ఉన్న సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది.

ఫోన్ ట్యాపింగ్‌లో మరో ఇద్దరు అరెస్ట్

తెలంగాణలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటికే దర్యాప్తులో కీలక విషయాలను రాబట్టిన ఉన్నతాధికారులు మరింత వేగం పెంచారు. ఈ కేసులో మరో ఇద్దర్ని.. పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆ ఇద్దర్నీ పోలీసు అధికారులు విచారిస్తున్నారు. రాధాకిషన్, గట్టు మల్లులను విచారిస్తున్నారు. వీరు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశారని గుర్తించారు. ఈ ఇద్దరు కూడా పోలీసు అధికారులే కావడం



గమనార్హం. బుధవారం రాత్రి అధికారులను అదుపులోనికి తీసుకున్న పోలీసులు.. లోతుగా విచారణ చేపడుతున్నారు. ముఖ్యంగా.. ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావుతో ఉన్న

మిగతా 2లో..

జాతీయస్థాయిలో కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలు

- కొడంగల్‌కు పరిశ్రమలు తెస్తా
- నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా
- కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్

కొడంగల్(జనంసాక్షి): రాహుల్ గాంధీ 5 గ్యారెంటీలను ప్రకటిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఎన్నికలు వస్తే సెలవులొస్తాయి, తీర్థయాత్రకు వెళ్దాం అనుకుంటారని, అలా కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. తన ప్రతీ కష్టంలో కొడంగల్ ప్రజలు అండగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు.ఓటు హక్కు చాలా విలువైందని, తనకు ఎన్ని కార్యక్రమాలున్నా ఓటు వేసేందుకు కొండగల్ వచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌లో ఓటు వేసిన అనంతరం కొడంగల్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంత చేసిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, త్వరలో ఈ ప్రాంతానికి సిమెంటు పరిశ్రమ లు రాబోతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అపార మైన సున్నపు గనులు ఉన్నా, గత పాలకుల నిర్లక్ష్యంతో పరిశ్రమలు రాలేదని, పరిశ్రమల ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో భూముల విలువలు పెరుగుతాయన్నా రు.ఈ ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూ సేకరణకు సహకరిస్తేనే పరిశ్రమల ఏర్పాటు సులభతరం అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భూసేకరణలో పట్టా భూములకు, అసైన్డ్ భూములకు ఒకే ధర చెల్లించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అభివృద్ధికి సహకరించకపోతే ఇక్కడి ప్రాంతం నష్టపోతుందన్నారు. తాను ఎక్కడున్నా ఓ కన్ను కొడంగల్‌పై ఉంటుందని, ఇక్కడి వాళ్లను ఎప్పుడూ కాపాడుకుంటానని సీఎం వెల్లడించారు.

మిగతా 2లో..

సీజేఐతో రేవంత్ భేటీ



హైదరాబాద్(జనంసాక్షి): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తాజ్‌ఫలక్‌నుమాలో

మిగతా 2లో..

మేయర్ విజయలక్ష్మి,కేకే కాంగ్రెస్ తీర్థం

రేపు హస్తం పార్టీలో చేరుతున్న ప్రకటించిన జీహెచ్ఎంసీ మేయర్

హైదరాబాద్(జనంసాక్షి): భారాస ఎంపీ కె.కేశవరావు (కేకే), ఆయన కుమార్తె.. జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరను న్నారు. ఈ నెల 30న హస్తం పార్టీలో చేరను న్న ట్లు విజయలక్ష్మి స్వయంగా ప్రకటించారు. అధి కార పార్టీలో ఉంటేనే సమస్యల పరిష్కారం సులువవుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్‌లోకి వెళ్లాలను కుంటున్నాను. గతంలో సుదీర్ఘ కాలం ఆ పార్టీ లోనే ఉన్నా. కేసీఆర్

మిగతా 2లో..

కాంగ్రెస్‌లోకి కడియం

వరంగల్ /హైదరాబాద్ (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే కీలక నేతలం దరూ వరుసగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరుతున్న విషయం తెలిసిందే.

మిగతా 2లో..

బరి నుంచి తప్పుకున్న భారాస అభ్యర్థి కావ్య
మాజీ సీఎం కేసీఆర్‌కు కీలక లేఖ
బీఆర్ఎస్ పార్టీకి జనాదరణ కరువైందని వెల్లడి
స్కామ్‌లు, భూకబ్జాలు పార్టీ ప్రతిష్ఠ దిగజార్చాయని ఆవేదన

న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసేందుకు కుట్రలు

రాజకీయ ఒత్తిళ్లతో ముప్పు పొంచి ఉంది ● ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు

సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి 500 మంది న్యాయవాదుల లేఖ

న్యూఢిల్లీ(జనంసాక్షి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సుమారు 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ రాశారు. న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ లేఖ రాశారు. న్యాయ స్థానాల కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని లేఖలో పేర్కొన్నారు. లేఖ రాసిన వారిలో ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, మనన్ కుమార్ మిశ్రా, ఆదిష్ అగర్వాల్, చేతన్ మిట్టల్, పింకీ ఆనంద్, హితేష్ జైన్, ఉజ్వల వార్, ఉదయ్ హోల్లా, స్వరూపమా చతుర్వేది, సహా దేశవ్యాప్తంగా 500 మందికిపైగా న్యాయవాదులు లేఖ రాశారు. న్యాయవ్యవస్థ సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందని లేఖలో ఈ లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని 'ప్రత్యేక బృందాలు' న్యాయ పక్రియను ప్రభావితం చేయడానికి.. కోర్టు నిర్ణయాలను ప్రభావితం చేయడానికి 'కొన్ని ప్రత్యేక బృందాలు' ప్రయత్నిస్తున్నాయని న్యాయవాదులు ఆరోపించారు. రాజకీయ ఉద్దేశాలతో ఈ వర్గాలు నిరాధార ఆరోపణలు చేస్తూ న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నాయని లేఖలో ఆరోపించారు. న్యాయవ్యవస్థపై తప్పుడు కథనాలను ప్రచారం చేయడంతో పాటు, ప్రస్తుత విచారణలను కించపరచడం..

మిగతా 2లో..

ముగిసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్

ఓటేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల

99.86 శాతం ఓటింగ్ నమోదు ● 2న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు

మహబుబ్ నగర్(జనంసాక్షి): మహబుబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు పోలింగ్ పక్రియ పూర్తయింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకూ జరగింది. . ఈ ఎన్నికల్లో 99.86 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం1439 మందికి గానూ 1437 మంది స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌కర్నూలు, నారాయణ పేట కేంద్రాల్లో ఇద్దరు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం 10 పోలింగ్ కేంద్రాలకు గానూ 8 కేంద్రాల్లో 100 శాతం ఓటింగ్ నమోదైంది.కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్

మిగతా 2లో..

జైలు నుంచి కేజ్రీవాల్ పాలనను అడ్డుకోలేం

- సీఎంగా కొనసాగడానికి అడ్డంకి ఏంటీ?
- తీర్పు వెలువరించిన దిల్లీ హైకోర్టు
- ఢిల్లీ ముఖ్యమంత్రికి ఊరట

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు న్యాయస్థానంలో ఊరట లభించింది. జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని అడ్డుకోలేమని దిల్లీ హైకోర్టు చెప్పింది .అందుకు న్యాయపరంగా ఉన్న అడ్డంకులు ఏంటని ప్రశ్నించింది. ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసినందున ఆయన్ను సీఎం పదవి నుంచి తొలగించాలని సుర్జీత్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి దిల్లీ హైకోర్టులో ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని విచారించిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్ నేతృత్వంలోని ధర్మాసనం.. పాలనాపరమైన విషయాల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఆచరణాత్మక ఇబ్బందులు ఉండవచ్చు.. కానీ, సీఎంగా కొనసాగడానికి ఉన్న న్యాయపరమైన అడ్డంకి ఏంటని పిటిషనర్‌ను

మిగతా 7లో..

కేజ్రీవాల్‌కు మరో నాలుగు రోజుల కస్టడీ

ఏప్రిల్1న కోర్టు ముందు ప్రవేశ పెట్టాలని ఆదేశం

దేశం ముందు ఆప్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం

ఇదంతా రాజకీయ కుట్ర: కేజ్రీవాల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): దిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని దిల్లీ న్యాయస్థానం మరో నాలుగు

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

పంటదెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

తక్షణం రైతు రుణమాఫీ చేయాలి:కేటీఆర్

రాజన్న సిరిసిల్ల బ్యూరో మార్చ్ 28. (జనంసాక్షి): కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఇటీవల వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో రైతులు పంట నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న కరువు కాలం తెచ్చింది కాదని కాంగ్రెస్ పార్టీ తెచ్చిందని తీవ్రంగా విమర్శించారు . రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

సుర్రుమంటున్న సూరీడు

- తెలంగాణలో మండుటెండలు
- పలు జిల్లాలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు
- సాధారణం ఉష్ణోగ్రతల కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు అధికంగా నమోదు
- మార్చి మాసాంతంలో వడగాలులు
- ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన అధికారులు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పని చేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళికా సంస్థ ఎండల పెరుగుదలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆరుబయట పనిచేసే వారు, మధ్యాహ్నం పూట ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే ఉత్తమని చెబుతున్నారు. కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తలపై టోపీ వంటి ధరించాలని చెబుతున్నారు. వడదెబ్బకు గురి కాకుండా నీళ్లు ఎక్కువగా తాగాలని.. పండ్ల రసాలతో పాటు కొబ్బరినీళ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. మసాలా ఫుడ్స్‌కు దూరంగా

మిగతా 2లో..

ట్రూడో నోట.. మళ్లీ అదే పాట

నిజ్జర్ హత్యపై భారత్ ప్రమేయాన్ని కొట్టిపారేయలేమని వ్యాఖ్య

ఒట్టావా(జనంసాక్షి): ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు నేపథ్యంలో భారత్, కెనడా మధ్య దౌత్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలో భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తుపై తాజాగా స్పందించిన ట్రూడో.. మరోసారి భారత్ పై నోరుపారేసుకున్నారు. ఈ దర్యాప్తులో భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామన్న ఆయన..

మిగతా 7లో..

సరిహద్దులు పూర్తి సురక్షితం

యువతరం కోసమే అగ్నివీర్ : రాజ్‌నాథ్ సింగ్

దిల్లీ(జనంసాక్షి): దేశ సరిహద్దులు పూర్తి సురక్షితమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. సాయుధ బలగాలపై దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.ఓ జాతీయ వార్తా ఛానల్ ఏర్పాటుచేసిన సదస్సులో పాల్గొన్న ఆయన.. అగ్నివీర్ పథకంపై వస్తోన్న విమర్శలతో పాటు పలు అంశాలపై మాట్లాడారు. ఈసందర్భంగా తన 50 ఏళ్ల

మిగతా 7లో..

శ్రీధర్ బాబుకు కీలక పదవి

నేషనల్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా నియమించిన కాంగ్రెస్ అధిష్టానం

మంథని(జనంసాక్షి) : లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. నేషనల్ మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు ఇచ్చారు. చైర్మన్‌గా శ్రీధర్ బాబు, కన్వీనర్ గా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, సభ్యులుగా శ్యాం మోహన్, కమలాకేరా రావు, బీఎం వినోద్ కుమార్, రియాజ్, జానక్ ప్రసాద్ లను నియమించారు. ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఏ విధంగా మేనిఫెస్టోను చేరవేయా లనేదా నిపై అన్వేషించి పార్టీకి రిపోర్టు ఇస్తుంది. ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్తే పార్టీకి బెన్ ఫిట్ ఉంటుంది? కాంగ్రెస్ పార్టీకి ఎలా మద్దతు లభిస్తుంది? లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచేందుకు మేనిఫెస్టో ప్రభావం ఎంత వరకు ఉంటుంది? అనే తదితర అంశాలపై ఈ కమి టీ అధ్యయనం చేసి పదిహేను రోజుల్లో పార్టీకి నివేదికను సమర్పిస్తున్నది.

కాంగ్రెస్‌లోకి కడియం!

ఇదేకోవలో వరంగల్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య కూడా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్‌కు ఈ విషయంపై కావ్య లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, పార్టీకి జనాదరణ కరువైన నేపథ్యంలో ఎంపీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు కావ్య ప్రకటించారు. జిల్లా నేతల మధ్య సమన్వయం కొరవడిందని, ఎవరికి వారే అన్నట్టుగా ఉంటున్నారని ఆమె తెలిపారు. ఈ పరిస్థితుల్లో తప్పుకోవాలని అనుకుంటున్నా.. ఇప్పటికే పార్టీ ప్రతిష్ట దిగజారింది. అధినేత కేసీఆర్, కార్యకర్తలు మన్నించాలని ఆమె లేఖలో పేర్కొన్నారు అయితే స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ బరిలో వరంగల్ కాంగ్రెస్ నుంచి కడియం శ్రీహరి లేదా కావ్యకు టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఎన్ఐఏ డైరెక్టర్‌గా సదానంద వసంత్

– కసబ్‌ను పట్టుకున్న అధికారికి ప్రమోషన్

న్యూఢిల్లీ(జనంసాక్షి): మహారాష్ట్ర 'ఉగ్రవాద వ్యతిరేక దళం' అధిపతిగా ఉన్న సదానంద్ వసంత్ దాతెను 'జాతీయ దర్యాప్తు సంస్థ' ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్‌గా నియమిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ పదవిలో ఉన్న దినకర్ గుప్తా ఈనెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో రాబోతున్న 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి వసంత్–2026 డిసెంబరు 31 వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. 26/11 దాడిగా పేరొందిన ముంబయి పేలుళ్ల ఘటనలో కీలక ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్‌లను పట్టుకున్నది వసంతే. అప్పుడు ఆయన ముంబయి అదనపు పోలీసు కమిషనర్‌గా ఉన్నారు

ముగిసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్

అఫిషియో ఓటు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో ఆయన ఓటు వేశారు.స్థానిక సంస్థల కోటా ఎన్నికలో మొత్తం 1439 మందికి ఓటు హక్కు ఉంది. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పురపాలక కౌన్సిలర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1439 మంది ఓటర్లలో 900 మంది గతంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే. కానీ.. వీరిలో చాలా మంది ఇప్పటికే హస్తం గూటికి చేరారు. ఇంకొందరు కాంగ్రెస్ కు టచ్ లో ఉన్నట్లు సమాచారం. దీంతో కాంగ్రెస్ కు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేశారు. 1439 మంది ఓటర్లలో 888 మంది ఎంపీటీసీలు, 83 మంది జడ్పీటీసీలు, 449 మంది కౌన్సిలర్లు 14 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పోలింగ్ పక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేశారు. ఓటర్లను రెండు ప్రధాన పార్టీలు క్యాంపులకు తీసుకెళ్లాయి. ఇతర పార్టీలు ప్రలోభ పెట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో బీఆర్?ఎస్ క్యాంపులకు వెళ్లిన వాళ్లు కూడా పెద్దగా లేరనన అభిప్రాయం వినిపిస్తోంది. అందుకే విజయంపై కాంగ్రెస్ పార్టీ ధీమాగా ఉంది. అధికార కాంగ్రెస్ నుంచి.. టిటిడి బోర్డు మాజీ మెంబర్ జీవన్ రెడ్డి బరిలో ఉండగా.. బీఆర్ఎస్ తరఫున జడ్పీ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, ఇండిపెండెంట్ గా సుదర్శన్ గౌడ్ పోటీ పడుతున్నారు. ఎలాగైనా సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ తపన పడుతుండగా.. అధికార కాంగ్రెస్ ఆ స్థానాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నాలు చేసింది. ఏ పార్టీ వ్యూహాలు ఫలిస్తాయో చూడాలి. ఏప్రిల్ 2న ఉపఎన్నిక ఫలితం వెలువడనుంది.

ఫోన్ ట్యాపింగ్‌పై బిగుసుకుంటున్న ఉచ్చు

సంబంధాలపై దర్యాప్తు బృందం ఆరా తీస్తోంది. ఇవాళ అంతా విచారించి.. ఆ ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కాగా.. ప్రణీత్‌కు సహకరించిన ప్రతి ఒక్కర్నీ విచారించాలని దర్యాప్తు బృందం యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరుగుతోంది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు శివారు కమిషనరేట్‌నూ తాకిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్‌రావు పేరు వెలుగులోకి రాగా.. తాజాగా శివారు కమిషనరేట్‌లో టాస్క్‌ఫోర్స్ మాదిరి విభాగానికి (ఎస్‌వోటీ) ఇన్‌చార్జిగా వ్యవహరించిన డీసీపీ పాత్రను దర్యాప్తు అధికారులు గుర్తించారు. నాన్–క్యాడర్ అధికారే అయినా.. ఆయన ఆ కమిషనరేట్‌లో రియల్ ఎస్టేట్ పరంగా అత్యంత కీలకమైన దాదాపు అన్ని జోన్లకు డీసీపీగా పనిచేసినట్లు సమాచారం. సదరు అధికారి తన టీమ్‌తో కలిసి రూ.కోట్లలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు పంజా గుట్ట పోలీసులు అనుమానిస్తున్నారు. రియల్ ఎస్టేట్ పరంగా కీలకమైన జోన్లు కావడంతో.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు భూదందాలు, సెటిల్‌మెంట్లు చేసి, విధేయతను చాటుకున్నారని సమాచారం. సదరు డీసీపీ గత ప్రభుత్వ పెద్దలకు సమీప బంధువు కా వడంతో.. సీపీ స్థాయి అధికారి కూడా ఆయన చర్యలను పెద్దగా పట్టించుకునేవారు కాదని భావిస్తున్నారు. ఎస్ఐబీలో సేవలందించిన 15 మంది అధికారులు, సిబ్బందికి ఈ కేసుతో సంబంధాలున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. వీరంతా ఏళ్ల తరబడి ఇంటెలిజెన్స్‌లో పాతుకుపోయినట్లు తెలుస్తోంది. కొందరైతే ఎస్పీ, డీఎస్పీ స్థాయిలో పదవీ విరమణ చేసినా.. ఓఎస్డీలుగా కొనసాగారు. ట్యాపింగ్ వ్యవహారంలో వీరు కూడా కీలక పాత్రధారులు అని తెలుస్తోంది. ఎస్ఐబీ కేంద్రం గా సాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పక్క రాష్ట్రాలను కూడా తాకినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.

ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి సిట్ అధికారులు త్వరలో డీజీపీ, అదనపు డీజీపీ స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రధాన కార్యాలయం లక్డీకాపూల్‌లో ఉన్నప్ప టికీ... గ్రీన్‌ల్యాండ్స్‌లోని ఎస్ఐబీ కార్యాలయంలో కూడా ఆయనకు ఓ ఛాంబర్ ఉంది. గడిచిన కొన్నేళ్లుగా నిఘా విభాగాధిపతి అక్కడకు రాకపోవడంతో ప్రణీత్ రావు ఈ ఛాంబర్‌తో పాటు పక్కన ఉన్న రూమ్‌ను తన అక్రమ ట్యాపింగ్ వ్యవహారాల కోసం వార్‌రూమ్‌గా వినియోగించుకున్న ట్లు తేలింది. ఆ చాంబర్ ఇతరులు విని యోగించాంటే కచ్చితంగా నిఘా విభాగాధిపతి, డీజీపీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి అప్పట్లో ఏ కారణం చెప్పి ఈ అనుమతి తీసుకు న్నారు? ట్యాపింగ్ వ్యవహా రాలు తెలిసే అను మతి ఇచ్చారా? లాంటి సందేహాలు నివృత్తి చేసుకోవడానికి గాను వీరికి నోటీసులు ఇవ్వను న్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రావు, భుజంగ రావు, తిరుపతన్నల కస్టడీ పిటిషన్లతో పాటు ఈచట్టాన్ని జోడిస్తూ మెమోను కూడా అధికారులు కోర్టులో దాఖలుచేశారు. హార్డ్‌డిస్క్‌ల విధ్వంసంలో ప్రణీత్‌రావుతో కలిసి పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ కైతోజు కృష్ణను ఈ కేసులో సాక్షిగా చేర్చారు. నాటి ఎస్ఐబీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఆదేశాల నాటి ఎస్ఐబీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రణీత్‌రావు గత ఏడాది డిసెంబర్ 4న అర్ధరాత్రి కృష్ణతో కలిసే ఎస్ఐబీ కార్యాలయంలోకి వెళ్లాడు. అక్కడ తాను ఏర్పాటు చేసుకున్న వార్ రూమ్‌తో పాటు అధికారిక ట్యాపింగ్‌లు జరిగే లాగర్ రూమ్ దగ్గర సీసీ కెమెరాలను కృష్ణ ద్వారా ఆఫ్ చేయించాడు. అతని సహాయంతో వార్ రూమ్‌లోని 17 కంప్యూటర్లలో ఉన్న వాటితో పాటు విడిగా భద్రపరిచిన 50 హార్డ్ డిస్క్‌ల్నీ ఎలక్ట్రిక్ కట్టర్ వినియోగించి ధ్వంసం చేశాడు. ఈ కారణంగానే సిట్ అధికారులు కృష్ణను సాక్షిగా చేర్చారు. త్వరలో ఇతడితో న్యాయస్థానంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయించాలని నిర్ణయించారు. ఇప్పటికే సిట్ కృష్ణ వాంగ్మూలం నమోదు చేయగా.. భవిష్యత్తులో అతను సాక్ష్యం చెప్పకుండా ఎదురుతిరిగే అవకాశం లేకుండా ఈ చర్య తీసుకోనున్నారు.

రేపు మేయర్ విజయలక్ష్మి, కేకే కాంగ్రెస్ తీర్థం

నాకు చాలా గౌరవం ఇచ్చా రు. నాకు కూడా ఆయనపై గౌరవం ఉంది. పార్టీ అంశాలు, కవిత అరెస్టుపై కేసీఆర్‌తో చర్చించా. కవితను అక్రమంగా అరెస్టు చేశారు" అని కేకే తెలిపారు. తాను మాత్రం భారాసలోనే కొనసాగుతానని కేకే కుమారుడు విప్లవ్ కుమార్ తెలిపారు. తండ్రి, సోదరి నిర్ణయాలతో తనకు సంబంధం లేదన్నారు.కాగా తెలంగాణలె రసవత్తర రాజకీయాలు నడుస్తున్నాయి. నగర మేయర్ విజయలక్ష్మి 30న కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ క్రమంలో ఆమె తండ్రి, ఎంపి కె కేశవరావు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పార్టీ మారే ఉద్దేశం ఉన్నట్లు కెసిఆర్‌కు చెప్పడంతో ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కేకే వ్యవహరిస్తున్న తీరుపై కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'నీ ఫ్యామిలీకి పార్టీ ఏం తక్కువ చేసింది. సాకులు చెప్పవద్దు. తగిన ప్రాధాన్యత ఇచ్చినా ఎందుకు పార్టీ మారుతున్నారు ' అంటూ ఆయన వద్దే అసహనం వ్యక్తం చేశారు. కేశవరావు వచ్చి కలిసిన సందర్భంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ భేటీ అనంతరం కేకే కూడా తీవ్ర అసహనంతో ఇంటికి వెళ్లిపోయారు. ఇక కేకే నివాసానికి మాజీ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి వెళ్లడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఇంద్ర కరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. కేసీఆర్‌తో భేటీ అనంతరం కే కేశవరావు తన అసహనాన్ని మీడియాపై ప్రదర్శించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌజ్ నుంచి తన నివాసానికి చేరుకున్న సమయంలో మీడియా ప్రతినిధులు విజువల్స్ తీస్తుండగా ప్రస్టేషన్‌కు గురయ్యారు. ఇంటివద్ద వీడియోలు తీస్తున్న ప్రతినిధులపైకి దురుసుగా దూసుకొచ్చారు. నన్ను వీడియో తీసుకోండి అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. కాగా కేకే కూతురు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైంది. 30న ఆమె పార్టీలో చేరబోతున్నట్టు క్లారిటీ వచ్చింది. కాగా కే కేశవ రావు కూడా హస్తం పార్టీ గూటికి చేరబోతున్నారంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తికరమైన చర్చ కూడా జరగుతోంది. మరి కేకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి. మరోవైపు కేకే కుమారుడు విప్లవ్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరబోనని ప్రకటన చేశారు.గురువారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో కేకే భేటీ అయ్యారు. తమ పట్ల, తమ పార్టీ పట్ల కేకే వ్యవహరిస్తున్న తీరుపై ఈ సందర్భంగా కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సైతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు దీపా దాస్ మున్షితో భేటీ అయ్యారు. దీంతో విజయలక్ష్మితోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు పార్టీ వీడుతున్నట్లు ఓ వైపు ప్రచారం జరుగుతుండగా... 30న రేవంత్ రెడ్డి సమక్షంలో కేకే కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని ప్రచారం జరుగుతోంది

సిజెఐతో సిఎం రేవంత్ భేటీ

సీజేఐతో భేటీ అయ్యారు. రాజేంద్రనగర్‌లో బుధవారం జరిగిన నూతన హైకోర్టు నిర్మాణానికి సీజేఐ డీవై చంద్రచూడ్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీజేఐని రేవంత్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిసింది. హైకోర్టు నిర్మాణం గురించి వారి మధ్య కాసేపు చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది.

కేజ్రీవాల్‌కు మరో నాలుగు రోజుల కస్టడి

రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ గురువారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజీవ్రాల్‌ను ఇంకా విచారించేందుకు మరో ఏడు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా.. నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజీవ్రాల్‌ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశామని.. ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజీవ్రాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని 'ఈడీ'ని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు 'ఆప్'ను ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజీవ్రాల్ అన్నారు. మార్చి 21న కేజీవ్రాల్‌ను 'ఈడీ' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దిల్లీ మద్యం విధానం కేసు 'రాజకీయ కుట్ర' అని.. దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజీవ్రాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.

న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసేందుకు కుట్రలు

న్యాయస్థానాలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని న్యాయవాదులు లేఖలో ప్రస్తావించారు. న్యాయవ్యవస్థను ప్రభావితం చేయడానికి, న్యాయస్థానాలను అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ సమగ్రతను కాపాడేందుకు ఈ దాడులకు వ్యతిరేకంగా రక్షణ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌ను కోరారు. సవాళ్లను పరిష్కరించడంలో నిర్ణయాత్మక నాయకత్వాన్ని కోరుతూ.. ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభంగా ఉండేలా న్యాయవ్యవస్థకు మద్దతుగా ఐక్యంగా నిలబడాలని లేఖలో న్యాయవాదు కోరారు.

జాతీయస్థాయిలో ఐదు గ్యారెంటీలు

తాను ఎక్కడున్నా ఓ కన్ను కొడంగల్‌పైనే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు.కొడంగల్‌లోని తన నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి కాంగ్రెస్‌కు 50 వేల మెజార్టీ ఇవ్వాలని కోరారు."ఎన్నికలు వస్తే సెలవులొస్తాయి.. తీర్థయాత్రలకు వెళ్దామని కొందరు అనుకుంటారు. ఓటు చాలా విలువైనది. ఎన్ని కార్యక్రమాలున్నా.. ఓటు వేసేందుకు కొడంగల్ వచ్చాను. కార్యకర్తలను కలవాలని వచ్చాను. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలు నా వెంట ఉన్నారు. ప్రచారానికి రాకున్నా గెలిపిం చారు. ఇక్కడికి సిమెంట్ పరిశ్రమ రాబోతోంది. పరిశ్ర మలు వస్తే భూముల ధరలు పెరుగుతాయి. ఫార్మా కంపెనీలు వస్తే యువతకు ఉపాధి దొరుకుతుంది. ఏప్రిల్ 6న జరిగే తుక్కుగూడ కాంగ్రెస్ బహిరంగ సభ కు.. కొడంగల్ నుంచి 25 వేల మంది తరలిరావాలి. ఈ సభలో రాహుల్ గాంధీ పాల్గొంటారు. 5 గ్యారంటీలు ప్రకటిస్తారు" అని చెప్పారు.

ఆప్మెల్‌ను కేంద్ర స్వాధీనం చేసుకొని తెలంగాణకు అప్పగించాలి

- తెలంగాణ రాష్ట్రానిదే అప్మెల్..
- కేంద్ర హెూం శాఖ కార్యదర్శికి లేఖ రాసిన దినేష్..

గోదావరిఖని, మార్చి 28, (జనంసాక్షి): సింగరేణి కొంగు బంగారం సిరుల తల్లి సింగరేణి నల్ల బంగారం, తెలంగాణకు గుండెకాయ లాంటిదని తెలంగాణలో సింగరేణి లేనిది ఊహించలేనిది అప్మేల్ తెలంగాణ రాష్ట్రానికి చెందాలి సింగరేణికే దక్కాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కేంద్ర హెూంశాఖ కార్యదర్శికి లేఖ రాయడం జర్గిందన్నారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ఆప్మెల్ తెలంగాణదే దినితో పాటు కేంద్రానికీ హక్కులున్నయని ఏపీకి అసలు వాటాయే లేదని దానికి అనుకూలంగా షీలాభిడే కమిటీ నివేదిక భూములు, ఆస్తుల కోసమే ఏపీ ఎత్తుగడ అని పేర్కొన్నారు.తెలంగాణ, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపీ హెవీ మిషనరీ, ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఆప్మెల్)ను స్వాధీనం చేసుకోవాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎత్తుగడ మానుకోవాలని, విభజన చట్టాన్ని తప్పుగా అన్వయించి అత్యంత విలువైన ఆస్తులున్న ఆప్మెల్‌ను తమ వశం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వానికి, కేంద్రానికి సింగరేణిలో ప్రధాన వాటా ఉన్నందున ఆప్మెల్‌పై ఈ రెండింటికే పూర్తిగా హక్కు ఉంటుందని, తెలంగాణకు, కేంద్రానికి నష్టం కలిగిస్తూ, ఏపీ ప్రభుత్వానికి లాభం చేకూర్చేలా షీలాభిడే కమిటీ నివేదిక ఇవ్వడాన్ని మేము ఖండిస్తున్నామని అని పేర్కొన్నారు.ఎపికే ఆప్మెల్ చెందుతుందని షీలాభిడే కమిటీ ఏపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, తొమ్మిదో షెడ్యూలు సంస్థల విభజనలో తెలంగాణకు అన్ని విధాల అన్యాయం చేసిందని, తాజాగా ఆప్మెల్ నివేదికతో ఇది రుజువైందని, ఏపీ ప్రభుత్వం సైతం విభజన చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని మా వంతుగా వ్యతిరేకిస్తున్నమన్నారు.

ఏరకంగా చూసిన ఆప్మెల్ తెలంగాణకే దక్కాలని, షీలాభిడే కమిటీ నిర్ణయాలను సమీక్షించాలని, దీనిపై కేంద్రం స్పందించాలని ఫిర్యాదు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ అంశం ప్రత్యేకంగా చర్చించాలని కేంద్ర పై ఒత్తిడి చేయాలని కోరుతున్నాము అన్నారు.షెడ్యూలు–9 లో ఉన్న సంస్థల విషయంలో వివాదాలు, సందేహాలు ఉత్పన్నమయితే కేంద్రం జోక్యం చేసుకొని పరిష్కరించాలని విభజన బిల్లులోని సెక్షన్ 71(ఎ)లో పేర్కొన్నారన్నారు. కేంద్రం దీని ప్రకారం జోక్యం చేసుకోవాలని అభ్యర్థిస్తున్నమన్నారు. సింగరేణికి ఆప్మెల్ అనుబంధ సంస్థ. ఆప్మెల్‌లో సింగరేణికి 81.54 శాతం, ఏపీఐడీసీకి 5.79 శాతం, ఉమ్మడి రాష్ట్రానికి 0.86 శాతం, పబ్లిక్ షేర్ హెూల్డర్లకు 11.81 శాతం వాటాలున్నాయన్నారు.

సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ దీనిలో 51 శాతం వాటా సింగరేణికి, 49 శాతం వాటా కేంద్రానికి ఉంది.ఏ ప్రాంతంలో ఉన్న సంస్థలు అదే రాష్ట్రానికి చెందాలని విభజన చట్టంలో నిర్దేశించిన విధంగా ఆప్మెల్‌ను తమకే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం పట్టుబట్టటం సరికాదన్నారు.దీనిని తెలంగాణ ప్రజలు సింగరేణి ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని. తమ సంస్థ సింగరేణికి



చెందిందని, ఏపీ ప్రభుత్వ పరిధిలోకి తాము రాబోమని ఆప్మెల్ నిపుణుల కమిటీ సభ్యులు కూడ గతంలో పేర్కొన్నారు. ఆప్మెల్ సింగరేణికే చెందుతుందని స్పష్టం చేశారు. ఈ అభ్యంతరాలను పట్టించుకోకుండా షీలాభిడే ఆప్మెల్‌ను ఏపీకి కేటాయించాలని ప్రతిపాదించాడం సరికాదని, దీనిని తెలంగాణ ప్రజలు మరియు సింగరేణి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, ఆప్మెల్‌లో ఏపీకి 0.5శాతం వాటా కూడా లేదు, అలాంటప్పుడు షీలాభిడే కమిటీ నివేదిక ఎలా ఇస్తుంది? ఏపీ ప్రభుత్వం కూడా సంస్థ తమదే అని వాదించడం అసమంజసం. ఏపీ వైఖరితో సింగరేణికి, అందులో వాటాలున్న తెలంగాణకు, కేంద్రానికి నష్టం కలుగుతుందన్నారు. ఆప్మెల్‌కు విజయవాడలోనూ, దానికి సమీపంలోని కొండపల్లిలో విలువైన ఆస్తులున్నాయి.అమరావతికి 8 కిలోమీటర్ల దూరంలో దాదాపు 250 ఎకరాల భూమి, ఆటో నగర్లో 30 ఎకరాల భూమి ఇలా మొత్తం దాదాపు 1000 కోట్లు విలువ చేసే భూములు అప్మెల్ ఆస్తిగా ఉన్నాయని వాటి కోసమే ఏపీ ఆప్మెల్‌ను హస్తగతం చేసుకోవాలని చూస్తోంది. ఏపీ ప్రభుత్వ చర్యలకు అడ్డుకట్ట వేయాలని ఆప్మెల్ తెలంగాణకే కేటాయించాలని మద్దెల దినేష్ కేంద్ర హెూంశాఖ కార్యదర్శితో పాటు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సింగరేణి సి అండ్ ఎండి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో పాటు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గార్లకు లేఖలో పేర్కొన్నారని తెలిపారు.రాష్ట్రానికి సింగరేణికి అప్పజేపితే వేల కోట్ల లాభాలు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

సుర్రుమంటున్న సూరీడు

ఉండి తేలికైన ఆహారం తీసుకోవాలని అంటున్నారు. పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తం కావాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా అధికారులు హెచ్చరించారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువ అయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక

ఇక నుంచి 24 గంటలూ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

- అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు, ట్యాంకర్ల ఏర్పాటు
- రాత్రుల్లో నీటి సరఫరాకు ప్రత్యేక షిఫ్ట్
- కొత్తగా 250 ట్యాంకర్లు, డ్రైవర్ల కేటాయింపు

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : వచ్చే నెల మొదటి వారం నుంచి 24 గంటల పాటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దాన కిశోర్ వెల్లడించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో.. వేసవి కార్యాచరణ, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై ఆయన జలమండలి ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గతేడాదితో పోలిస్తే, ఈ సారి ట్యాంకర్ల డిమాండ్ 50 శాతం పెరిగిందన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే డిమాండ్ ను తట్టుకునేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోజుకి 9 వేల ట్రిప్పుల నీరు సరఫరా చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. వాణిజ్య అవసరాలకు నీరు సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా నైట్ షిఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఫిల్లింగ్ స్టేషన్ నుంచి వాణిజ్య వినియోగదారుల కోసం 300 అదనపు ట్రిప్పులు సరఫరా చేస్తామన్నారు. దీని కోసం 250 కొత్త ట్యాంకర్లు ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ, ఇతర మార్గాల ద్వారా 250 మంది డ్రైవర్లను కూడా సమకూర్చుకుంటామని పేర్కొన్నారు.

కొత్తగా 20 ఫిల్లింగ్ స్టేషన్స్...

ఏప్రిల్ మొదటి వారం నాటికి అదనంగా ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 6, జీహెచ్ంఎసీ అవతల ఓఆర్ఆర్ పరిధిలో కూడా భవిష్యత్తు అవసరాల నిమిత్తం.. 7 డివిజన్లలో.. డివజన్ కు ఒకటి చొప్పున 14.. మొత్తం 20 కొత్త ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. డిమాండ్ ను తట్టుకునేందుకు వీలుగా.. అవసరమైతే మరిన్ని ట్యాంకర్ల కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. దీని వల్ల వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. ట్యాంకర్ బుక్ చేసిన 24 గంటల్లో నీరు సరఫరా చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఒకవేళ ఆలస్యమైతే.. %మీ% ద్వారా సమచారం అందించాలని సూచించారు. ఈ సమీక్షలో ఎండీ సుదర్శన్ రెడ్డి, ఈడీ డా.ఎం.సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

బండి సంజయ్ సహా 9 మందిపై కేసులు

- ఎన్నికల నియమావళి ఉల్లంఘన
- పోలీసులపై దాడి ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపిన పోలీసులు

మేడిపల్లి, మార్చి 28 (జనంసాక్షి) : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై మేడిపల్లి పీఎస్ లో కేసు నమోదు అయ్యింది. బుధవారంనాడు మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో జరిగిన ఘర్షణలో గాయపడిన వారిని పరమార్శించేందుకు అక్కడికి వచ్చిన బండి సంజయ్ తో పాటు బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పెద్ద ఎత్తున జనం గుమికుడోద్దని మీరు ఇక్కడికి రావాలంటే ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకోవాలని చెప్పిన కూడా వినిపించుకోకుండా బండి సంజయ్ తో పాటు బీజేపీ నాయకులు బారీ కెడ్లను తోసుకుంటూ ముందుకు వేళ్లే క్రమంలో అడ్డుకున్న పోలీసులపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడిన పోలీసుల ఫిర్యాదు మేరకు బండి సంజయ్ తో పాటు సంఘటనలో పాల్గొని పోలీసులపై దాడి చేసిన 9 మంది బీజేపీ నేతలపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

హిర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద కుటుంబాలకు రంజాన్ వంట సామగ్రి పంపిణీ

కరీంనగర్, మార్చి 28 (జనంసాక్షి) : నగరంలోని 17, 18, 19 డివిజన్లలో హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో పేదలకు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బియ్యం వంట సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం నగరంలోని రేకుర్తి శేఖాన్ నగర్, షేకాబి కాలనీ, సాలంపుర, సాలెహ్ నగర్ లలో హిర ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ అబూ బకర్ ఖాలీద్ ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాస దీక్షలు పాటించే 200 పేద కుటుంబాలకు బియ్యం, వంట సామగ్రిని అందించామని చెప్పారు. రంజాన్ మాసం దాన, ధర్మాల మాసమని, ధనికులపై పేదలకు హక్కు కల్పించిన ధర్మం ఇస్లాం మాత్రమే నన్నారు. ఈనెలలో ఉపవాస దీక్షలు పాటించే ఏవ్యక్తి కైనా మంచి నీళ్లు మొదలు పండ్లు, డ్రైఫ్రూట్స్, వంట సామగ్రి రూపంలో సాయం అందించే వారికి సైతం ఉపవాస దీక్షలు పాటించినంత పుణ్యం లభిస్తుందని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లం సెలవిచ్చారని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ ఈబృహత్తర కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం, తమకు ఈ పుణ్య కార్యంలో బాగస్వామ్యులు చేయడం సంతోషాదాయకమన్నారు. హిర ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ నగర మున్సిపల్ డివిజన్లతో పాటు ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పల్లెల్లో సుమారు1400 కుటుంబాల్లో రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. హీర ఫౌండేషన్ కరీంనగర్, మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్టు కరీంనగర్ శాఖలకు పెద్ద ఎత్తున జకాత్, సదా?త్, అతియా, ఫిత్రాల రూపంలో విరాళాలు అందించి మారుమూల ప్రాంతాల్లో నివసించే పేదలకు సాయం అందించే యజ్ఞం లో బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9346355306ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హీర ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ అబూ బకర్ ఖాలీద్, హాఫిజ్ అహ్మద్ హిప్జి, హాఫిజ్ ఫరీదోద్దీన్, కలీం షరీఫ్, మహమ్మద్ రఫీ, ముఖరం, అబ్దుల్ రాఫె, ముఫ్తి ఇంతియాజ్, కొత్తపల్లి కాంగ్రెస్ నేత ఖాజా ఖాన్, సయీద్ మౌల్విసాబ్, హాఫిజ్ హమీద్, ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకున్న 'బర్రెలక్క'

- దగ్గరి బంధువు వెంకటేశ్‌తో మనువు

నాగర్‌కర్నూలు, మార్చి 28 (జనంసాక్షి) : సోషల్ మీడియా, తెలంగాణ పాలిటిక్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన బర్రెలక్క అలియాస్ శిరీష పెళ్లిపీఠలెక్కింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా వివాహం చేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్‌లో తన సమీప బంధువైన వెంకటేష్‌ను వివాహం చేసుకుంది శిరీష. ఈ పెళ్లికి శిరీష బంధు మిత్రులు సహా, తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖులు, ఎన్నికల సమయంలో ఆమె అండగా నిలిచిన విద్యార్థి నాయకులు, మేధావులు హాజరయ్యారు. శిరీష పెళ్లి వేడుకకు సంబంధించి పోటోలు, వీడియోలు సోషల్ మీడియా విపరీతంగా వైరల్ అవుతున్నాయి. నిరుద్యోగ సమస్యతో సతమతం అవుతూ.. ఉపాధి కోసం బర్రెలను కాయాల్సి వస్తోందంటూ సోషల్ మీడియాలో చేసిన ఒక్క పోస్టుతో శిరీష ఎంతో ఫేమస్ అయిన విషయం తెలిసిందే. అలా శిరీష కాస్తా బర్రెలక్కగా గుర్తింపు పొందింది. ఈ క్రమంలోనే తెలంగాణ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన బర్రెలక్క.. ఆ తరువాత జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసింది. ఆ సమయంలో ఆమెకు నిరుద్యోగ యువత, మేధావులు, ఇతర ప్రముఖులు సైతం సపోర్ట్ చేశారు. ఎన్నికల్లో ప్రచారం కోసం ఫైనాన్షియల్‌గా కూడా అండగా నిలిచారు. అలా ఒంటరి పోరుతో అందరి దృష్టిని ఆకర్షించిన బర్రెలక్క.. ఇవాళ వివాహ బంధంతో జంటగా మారింది.

భర్తను కట్టేసి చితకబాదిన భార్య

- దెబ్బలకు తాళలేక భర్త మృతి

కరీంనగర్, మార్చి 28 (జనంసాక్షి) : కరీంనగర్‌లో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భర్తను భార్య కట్టేసి కొట్టడంతోమృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న రోహిణి అనే మహిళ భర్తతో తరచూ గొడవ పడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి ఇద్దరి మధ్య గొడవ తలెత్తడంతో రోహిణి భర్తను కట్టేసి తీవ్రంగా హింసించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సిద్దిపేటలో బీఆర్ఎస్‌కు షాక్

- కొండపాక ఎంపీపీ పీఠం కాంగ్రెస్ కైవసం

సిద్దిపేట, మార్చి 28 (జనంసాక్షి) : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇలాకాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొండపాక మండలం, ఎంపీపీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ప్రస్తుత ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్యపై అవిశ్వాసం నెగ్గింది. దీంతో కొండపాక మండలానికి చెందిన మంచాల అనసూయ కనకరాములు ఎంపీపీగా ఎన్నిక అయ్యారు. ఆరుగురు బీఆర్ఎస్, ఇద్దరు కాంగ్రెస్, ఒక్క బీజేపీ ఎంపీటీసీ కలసి నూతనంగా ఎంపీపీగా కొండపాకకు చెందిన మంచాల అనసూయ కనకరాములును ఎన్నుకున్నారు.

కార్ల గోదాంలో భారీగా మంటలు

- గండిపేట ఘటనలో దగ్ధమైన కార్లు

రంగారెడ్డి, మార్చి28 (జనంసాక్షి) : రంగారెడ్డి జిల్లా గండిపేటలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఖానాపూర్‌లో ఓ కార్ల గోదాంలో భారీగా మంటలు చెలరేగాయి. అగ్ని కీలలు ఎగసిపడ్డాయి. ఈ ప్రమాదంలో గోదాంలో ఉన్న కార్లన్నీ మంటల్లో చిక్కుకున్నాయి. గోదాంలో 25 కార్లు ఉండగా.. అవన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీ మంటల కారణంగా నల్లటి పొగ దట్టంగా వ్యాపించింది. పొగతో స్థానిక ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం అని స్థానికులు చెబుతున్నారు. కాగా, ప్రమాదంపై సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది.. ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్ని ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలను నిర్ధారించే పనిలో పడ్డారు.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో నీతా అంబానీ పూజలు

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : ముంబయి ఇండియన్స్ జట్టు యజమాని, రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్మన్ నీతా అంబానీ బుధవారం రాత్రి బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శంచుకున్నారు. ముంబయి జట్టు ప్లేఆప్‌కు అర్హత సాధించాలని అమ్మవారికి ఆమె మొక్కులు చెల్లించుకున్నారు. ఎల్లమ్మ గుడిలో ఆమె 15 నిమిషాలు పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో నీతా అంబానీ, పెద్ద కుమారుడు ఆకాష్ అంబానీతో కలిసి అభిమానులను అలరించారు. హైదరాబాద్‌లో మ్యాచ్ ఉంటే చాలు బల్కంపేట ఎల్లమ్మను నీతా అంబానీ సందర్శించుకుంటారు. ఐపిఎల్‌లో భాగంగా ముంబయి ఇండియన్‌పై హైదరాబాద్ సన్ రైజర్స్ ఘన విజయం సాధించింది.

కల్యాణ వైభోగం

- అంగ రంగ వైభవంగా ఆది దేవుని కల్యాణం
- కన్యాదాతలు అప్పాల భీమశంకర్ ఇందిర దంపతులు
- కల్యాణానికి వేలాదిగా తరలివచ్చిన శివ పార్వతులు
- మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పణ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/వేములవాడ, మార్చి 28 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణమును ఆలయ అర్చకుల వేద మంత్రాల మధ్య నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగ వున్న శివ పార్వతులు, భక్తులు తరలివచ్చారు. పురవీధులన్ని భక్తులతో కిక్కిరిసిన పోయాయి.ఆలయం ముందు, ఆలయ ఆవరణలో భక్తులు శివకల్యాణం తిలకించేందుకు ఆలయ అధికారులు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.స్వామి వారి ఎదుర్కోళ్ళు కార్యక్రమని ఆలయము ముందు బాగాన నిర్వహించగా శివయ్యకు పెద్దలుగా ఆలయ అర్చకులు ఉండగా పార్వతి దేవికి ఆలయ ఈవో దంపతులు వ్యవహరించారు స్వామివారికి కర్ణ కానుకల కింద రూ 550 కోట్లు యిస్తామని ఒప్పుకున్నారు. గతంలో స్వామివారి కల్యాణాన్ని ఆలయ అద్దాల మండపంలో నిర్వహించేవారు. భక్తుల సౌకర్యం కోసం శృంగేరి పీఠాధిపతి ఆదేశాల మేరకు చైర్మన్ చాంబర్ వద్ద కళ్యాణ వేదుకలను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.ఎదుర్కోళ్ళు కార్యక్రమంలో మేళా తలాలతో ఉత్సవ మూర్తులను కల్యాణ వేదిక పైకి చేర్చారు.మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఆధ్వర్యంలో కార్యాలయం నుండి మేళా తాళాలతో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు, పండ్లను ఆలయ ఈవోకు అందచేశారు.స్వామివారి కళ్యాణం అభిజిత్ లగ్న సుముహూర్తము ఉదయం 10.55 నుండి 12.50 వరకు స్వామి వారి కల్యాణంను ఆలయ స్దాన చార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రాల మధ్య కళ్యాణ తంతు నిర్వహించారు.

కన్యాదాతలుగా అప్పాల భీమశంకర్ ఇందిర దంపతులు వ్యవహరించారు. మారో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు.శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా శివపార్వుతులు, ట్రాజెండర్లు, భక్తులు తరలివచ్చారు. రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణంను భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతిలో త్రిశూలను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.కల్యాణనికి సుమారు 30 వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు. కల్యాణ వేడుకలలో ప్రభుత్వ విప్,ఎంఎల్ఏ అది శ్రీనివాస్, ఆర్డిఓ రాజేశ్వర్, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్,మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు,కౌన్సిలర్లు,మున్సిపల్ కమీషనర్ అన్వేష్,డిఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో పట్టణ ఇన్చార్జి సిఐ శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ మహేందర్, ఆధ్వర్యంలో బారి బందోబస్తును ఏర్పాటు చేశారు.శివకళ్యాణ వేడుకలలో ఆలయ ఏఈవోలు, సిబ్బంది, శివపార్వతులు,భక్తులు, ట్రాంజండర్లు పాల్గొన్నారు.

మృత్యువాత పడుతున్న కూలీలు

రద్దీ ఎక్కువగా ఉన్న సమయాలలో ప్రధాన రహదారుల వెంట ప్రయాణిస్తున్న భారీ వాహనాల విషయంలో సమయానుకూలమైన ఆంక్షలు విధించేలా చర్యలు చేపట్టాలి. రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలి. మూల మలుపుల వద్ద హెచ్చరిలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

ప్రస్తుత్త కాలంలో వరినాట్లు, మిరుప తోటలు వివిధ పంటలకు సంబంధించిన వ్యవసాయ పనులకు సమయం ఆసన్నమైంది. ఈ కాలంలో రెక్కడితే కానీ డొక్కాడని జీవితాలను గడుపుతూ నిరుపేద ప్రజలు తమ గ్రామాల్లోని వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. బతుకుదెరువు కోసం ఎక్కువ కూలీ డబ్బులకు ఆశపడి తమ చుట్టూప్రక్కల గ్రామాలకు ఆటోలు, టాటాఐనీలు, టాటా మ్యాజిక్ మొదలయిన వాహనాలలో కూలీ పనుల నిమిత్తం వెళ్తున్నారు. కొన్ని సార్లు మండలాలను సైతం దాటి 50లేదా 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు కూలీ కోసం వెళ్తున్నారు. ఈ తరుణంలో వాళ్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో లెక్కకుమించి మందితో పలు ప్రధాన రహదారుల వెంట ప్రయాణం చేస్తున్నారు. గత ఏడాది హన్మకొండ జిల్లా శ్యాయంపేట మండలం మాందారిపేట గుట్ట వద్ద మూల మలుపుల వద్ద కూలీల తో వెళుతూ ఉన్న ఆటో ట్రాలీనీ లారీ ఢీకొట్టడంతో నలుగురు కూలీలు అక్కడే మరణించారు. అనేక మంది కూలీలు కాలు, చేతులు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందినారు. ఈ సంఘటన అందరినీ కలచి వేసింది. గత ఏడాది క్రితం పరకాల ప్రధాన రహదారి చలి వాగు వద్ద కూలీల తో వెళుతున్న ఆటోను వెనక నుండి వేగంగా వస్తున్న కార్ డీకొనడంతో ఇద్దరు కూలీలు చనిపోయారు. మిగతా వారికి కాళ్ళు చేతులు విరిగి ఆసుపత్రుల లో చికిత్స పొందుతూ వున్నారు. ముఖ్యంగా ఉదయం 7 గంటల సమయంలో మధ్యాహ్నం ఒంటి గంట కి మరియు సాయంత్రం 5 నుండి 6 గంటల వేళలో ఈ వ్యవసాయకూలీల వాహనాల రద్దీ పలు గ్రామాల్లో జోరుగా కనిపిస్తుంది. ఎలాంటి భయంలేకుండా లెక్కకుమించిన కూలీలతో వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి నిరూపేద కూలీల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఈ పరిస్థితి కి ,సంబంధిత వాహనాదారులకు అడ్డుకట్టవేసిలా అధికారులు చర్యలు చేపట్టాలి. వాహనాలలో తగిన మోతాదు కూడిన మందితో ప్రయాణాలు చేసేలా డ్రైవర్ల కి నిబంధనలు విధించాలి. అలాగే వాహనాలకు సంబంధించిన కండీషన్,వివిధ ధృవపత్రాలను పూర్తి స్థాయిలో సంక్రమంగా ఉండేలా తనిఖీలు చేయాలి. అదే విధంగా రద్దీ ఎక్కువగా ఉన్న సమయాలలో ప్రధాన రహదారుల వెంట ప్రయాణిస్తున్న భారీ వాహనాల విషయంలో సమయానుకూలమైన ఆంక్షలు విధించేలా చర్యలు చేపట్టాలి. రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలి. మూల మలుపుల వద్ద హెచ్చరిలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

కామిడి సతీష్ రెడ్డి
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.
జయశంకర్ భూపాలపల్లి
9848445134

ఏహ్ వతన్.. మేరే వతన్‌లో నర్గీస్ కనిపించింది

అవును.. ఇటీవల రిలీజ్ అయి ప్రేక్షకుల ఆదరణ పొందుతున్న చిత్రం లో అలనాటి నటి సునీల్ దత్ భార్య, సంజయ్ దత్ తల్లి నర్గీస్ కనిపించారు. ఎలాంటి వక్రీకరణలు లేని, కల్పితాలు లేని ఫ్రీడం ఫైటర్ ఉషా మెహెత చరిత్ర ను వివరించే సినిమా 'ఏహ్ వతన్ మేరే వతన్' చిత్రంచాలా అద్భుతమైన దేశ భక్తి, అప్పటి త్యాగాలు ఉట్టి పడే చిత్రం! ఓటిటి లో ఇప్పుడు ఉంది. తన రేడియో ద్వారా స్వాతంత్ర పోరాట వార్తలను, నేతల ఉపన్యాసాలను, ప్రజలకు అందించే క్రమంలో అనుభవించిన నిర్బంధాలను, కష్ట నష్టాలను, ప్రాణ త్యాగాలను ఇందులో చాలా సజీవ పాత్రల ద్వారా చూయించారు. ఉషా మెహెత పాత్రలో సారా అలీఖాన్ చాలా బాగా నటించింది, అనే కన్నా ఆ పాత్రలో జీవించింది. రాం మనోహర్ లోహియా పాత్రలో ఇమ్రాన్ హష్మీ, సారా అలీ ఖాన్ తండ్రి జడ్జి పాత్రలో సచిన్ ఖరేకర్‌ల నటన బాగున్నది. సారా అలీ ఖాన్ మిత్రుల పాత్రలు కౌశిక్, ఫహద్ పాత్రలో నటించిన ఇద్దరు యువకులు పాత్రల్లో జీవించారు. ఫహద్ పాత్రను చాలా బాగా తీశారు. కన్నన్ అయ్యర్ దర్శకత్వం బాగుంది. దారా ఫారుఖి స్క్రీన్ ప్లే, మాటలు బాగున్నాయి.

కూతురు, తండ్రి సెంటిమెంట్

సారా అలీ ఖాన్, తండ్రి పాత్రలోని సచిన్ ఖరేకర్ మధ్యన సంభాషలు, సెంటిమెంట్లు పండాయి. జడ్జిగా తనకు బ్రిటిష్ సర్కార్ ఇచ్చిన కారును ఎక్కమని తండ్రి కోరినప్పుడు సారా కారు ముందు బ్రిటిష్ జెండా చూసి కాలి నడకనే వెళ్లి పోవడం, రేడియో పెట్ట దానికి 4 వేలు అవసరం ఉండి ఆలోచిస్తున్న సందర్భంలో సారా నానమ్మ తన నగలు తెచ్చి ఇచ్చి ఇక ప్రారంభించండి, అంటూ ప్రోత్సహించిన సీన్ పండింది. అలాగే తండ్రి మీద ప్రమాణం చేసి ఉద్యమం లో పాల్గొన బోనని చెప్పి,తన బిడ్డ ఉద్యమంలో కీలకంగా ఉందని తెలిసిన తర్వాత, తండ్రి మీద నీకు అసలు గౌరవం, ప్రేమ లేదని తండ్రి బిడ్డ తో అంటాడు. అప్పుడు తండ్రి తో సారా నాన్న నేను నీతో అబద్ధం చెప్పింది నిజమే కాని, నాకు నీ మీద గౌరవం ప్రేమ లేదు అనడం సరికాదు, నాన్న నేను నిన్ను నా గుండెల్లో పెట్టుకున్నాను

అంటూ పేర్కొనడం, నాలుగేండ్ల శిక్ష తర్వాత బిడ్డ జైలు నుంచి బయటకు వచ్చినపుడు ప్రజలు ఆమెకు భారీగా వచ్చి స్వాగతం పలికినపుడు, నన్ను ఉషా తండ్రి అని అందరూ పిలుస్తూ ఉంటే గర్వంగా ఉందని ఆ తండ్రి మాటలు, సీక్వెన్స్ అద్భుతంగా పండింది. సమాచార సాధనం రేడియో అనేది స్వాతంత్ర ఉద్యమంలో ఎంత కీలంగా వ్యవహరించింది.

ప్రతీ సీన్ సహజంగా.. : రేడియో స్టేషన్‌ను పదే, పదే బ్రిటిషర్స్‌కు తెలిసిపోయివారు దాడులు చేసినపుడు, కొందరు సహచరుల మరణాలు, జైలు లో చిత్రహింసలకు గురి అయిన దృశ్యాలు



చాలా బాగా, నేచురల్‌గా చిత్రించారు. శత్రువు వ్యూహాలను తమకున్న తక్కువ వనరులతో కనుగొని, రేడియో స్టేషన్ ను ఎంతో రిస్క్ తీసుకుని షిఫ్ట్ చేస్తూ, ప్రాణాలకు తెగించి, రేడియో ద్వారా లడో యా మరో సందేశాన్ని, గాంధీజీ సందేశాలను, రాం మనోహర్ లోహియా సందేశాన్ని, ఆదేశాలను ప్రజలకు అందించి వారిని, ఉద్యమంలో పాల్గొనే విధంగా చైతన్య వంతులను చేయడం, చాలా సహజంగా తీశారు. ఫోటోగ్రఫీ, స్క్రీన్ ప్లే, పాటలు, మాటలు, సంగీతం బాగున్నాయి. సమర యోధులను బ్రిటిష్ సైనికులు చేజ్ చేయడం, మన వాళ్ళు కొందరు ఇన్ఫర్మర్లు గా మారి సమాచారం అందించడం, బ్రిటిష్ సైన్యం లోనూ కొందరు మనవాళ్ళు ఉద్యమకారుల ను ముందస్తు సమాచారం ఇచ్చి ఒక్కోసారి కాపాడిన తీరును కూడ అక్కడక్కడ చూయించారు.

సారాలో నర్గీస్ దత్ కనిపించింది

ఉషా పాత్రలో సారా ఖాన్ యాక్షన్ అద్భుతం, ఆమె డైలాగ్ డెలివరీ, ఎక్స్ప్రెషన్స్ సీనియర్ నటి నర్గీస్ దత్ ను తలపించాయి. మదర్ ఇండియా లోని నర్గీస్ సారా లో కనిపించింది. ఇమ్రాన్ హష్మీ తన నటన అనుభవాలను రామ్ మనోహర్ లోహియా పాత్రలో చూయించారు. ఓవర్ ఆల్ గా ఫ్రీడం ఫైట్ గురించి తెలుసుకోవాలి అనే ఆసక్తి ఉన్న వారికి, ముఖ్యంగా యువతకు, మహిళలకు ఈ సినిమా బాగా నచ్చుతుంది. సెంటిమెంట్ సీన్ లలో మీ రెండు కండ్లు ఓ నాలుగు చుక్కల నీళ్లు తీసుకుంటాయి. మంచి సినిమా, చూడండి! తప్పక చూడాల్సిన సినిమా! అన్నింటికీ మించి హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అందరూ కలిసి స్వాతంత్ర పోరాటంలో ఎలా పాల్గొన్నారు. వారి త్యాగాలను చాలా చిన్న స్టోరీలో, అంటే ఫ్రీడం ఫైటర్ ఉషా మెహత స్టోరీ లో చూయించడం గొప్ప విషయం! సారాఅలీ ఖాన్ క్యారియర్ లో ఇదో నెంబర్ వన్ సినిమా! సినిమా క్రిటిక్స్ ఈ సినిమా పై ఎన్ని స్టార్లు ఇస్తారో, ఇచ్చారో, నాకు తెలియదు కాని, నేను మాత్రం ఆకాశం లో స్టార్స్ అన్నీ ఈ సీనిమాకే ఇస్తాను! డోంట్ మిస్ ఇట్ ఇప్పుడు ఓటిటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ఉన్నది.

ఫారుఖి, అయ్యర్‌కు అభినందనలు

మంచి సినిమా అందించిన ఫారుఖి, అయ్యర్ కు అభినందనలు, ఇంకా వీరి జోడిలో మరిన్ని ఇలాంటి చిత్రాలు రావాలని కోరుకుందాం. కమ్యూనికేషన్ వ్యవస్థ అప్పుడు, ఇప్పుడు కీలకమే. అయితే అది కార్పొరేట్ల చేతుల్లో పడిపోయి ప్రభుత్వ ఒడిలో మీడియాగా మారినప్పుడు, ఇప్పుడు న్యాయంగా పనిచేస్తూ, ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకుంటున్న యూట్యూబ్ ఛానల్సే అప్పటి ఉషా మెహత రెడియోలు కాక తప్పదు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

దేశంలో ఎన్నికలు - ఈడి దాడులు

దేశంలో 2024 సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది, దేశంలో జరిగే లోక్ సభ ఎన్నికలలో అటు జాతీయ పార్టీ ల ఇటు ప్రాంతీయ పార్టీ లు గెలుపు కోసం పోటీ పడుతున్నాయి, జాతీయంగా బీజేపీ, కాంగ్రెస్, లు ప్రధానంగా ఉన్నాయి, ఎన్డీఏ మరియు ఇండియా అనే రెండు కూటములు గా విడి పోయి పోటీ చేస్తున్నాయి, ఇదే సమయాన అదునుగా ఒక పక్క ఈడి దాడులకు దిగింది, వరుసగా ప్రతి పక్ష నేతలపై దాడులు జరుగుతున్నాయి, హాస్తినను పాలిస్తున్న ఆప్ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ ను అటు తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు అయిన (ఎమ్మెల్సీ) కవిత ను అదే విధంగా దక్షిణ భారత కమ్యూనిస్ట్ నాయకుడు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కూతురు పైనా కూడా దాడులు చేసి కేస్ నమోదు చేయడం జరిగింది. ఇలా వరుసగా దాడులు దేనికి సంకేతం అని ప్రతి పక్ష నాయకులు వణికిపోతున్నారు. బీజేపీ బారి స్టంట్: ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రతి పక్ష నాయకులను టార్గెట్ చేసింది అని ప్రజలు అనుకుంటున్నారు, బీజేపీ అవలంబిస్తూన్న విధానాలు చూస్తే మనకు అర్థం అవుతుంది, రాబోయే ఎన్నికల్లో సుమారు 400 పైగా సీట్లు సాధించాలనే తపనతో అన్ని అనుకూలంగా ఉన్న పార్టీ లతో పొత్తు కుదుర్చుకుని మరలా ఒకసారి అధికారం లోకి రావడానికి ప్రయత్నం చేస్తుంది, ఇదే అదునుగా ఈడి నీ ఉపయోగించుకొని దాడులు చేయడం, దేనికి సంకేతం అని చెప్పవచ్చు, ఎన్నికల నేపథ్యంలో ప్రతి పక్షాలకు చాలా ప్రభావం పడుతుంది అని చెప్పవచ్చు, ఇన్ని రోజులు చేయక ఇప్పుడు ఎన్నికల సమయాన చేయడం ఎంటి ఇదొక రాజకియ ఎత్తుగడ గా మనం చెప్పవచ్చు, మరీ ఇలా చేస్తే ఓట్లు పడతాయి అనేది చూసుకోవాలి, ముందుగా ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా గెలవాలంటే ఆ పార్టీ చేసిన వాగ్దానాలు,అభివృద్ధి, వారు చేపట్టిన పథకాల అమలు దృష్ట్యా ఓట్లు రావటం జరుగుతుంది, అంతే కానీ ఇలా రాజకీయంగా ఒకరిని టార్గెట్ చేయడం ఎంత వరకు సమంజసం కాదు అని చెప్పుకోవచ్చు.

దక్షిణ భారతంపై పోకస్ : గత ఎన్నికల్లో కొన్ని తక్కువ సీట్లు అంటే కేవలం 2019 లో 29 వరకు సాధించుకున్న బీజేపీ ఇప్పుడు సౌత్ లో బాగానే టార్గెట్ చేసింది, సుమారు 132 గాని ఒక యాభై సీట్లకు పైగా రావటానికి చాలా ప్రయత్నం చేస్తున్నది, చూడాలి అటు తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మరియు కర్నాటక, తమిళ నాడు, కేరళ, ఇటీవల కాలంలో మోడీ తరుచూ రావటం మనమా చూసాము, వివిధ రకాల తాయిలాలు ఇవ్వడం ఓట్ల కోసం ప్రయత్నాలు చేయడం చూశాం ఏది ఏమైనప్పటికి దక్షిణ భారతం ఓట్లు పెద్దగా తీసుకోలేరు అని చెప్పవచ్చు, ఇక్కడ ఉన్న ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండటమే దానికి కారణం గా చెప్పవచ్చు. బీజేపీ పదేళ్లుగా విఫలం: బీజేపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తరువాత దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకు పోయింది అని మనం గమనించాలి, నోట్లు రద్దు చేసి నల్లదనం బయటకి తెస్తా అని ఇప్పటివరకు తీసుకురాలేదు, 370 ఆర్టికల్ రద్దు, రైతులకు చట్టాలకు తీసుకువచ్చి విఫలం అయ్యారు, రైతులకు మద్దతు ధర చట్టబద్ధం చేయకపోవటం వల్ల రైతులు చాలా పెద్ద మొత్తంలో ధర్నాలు చేయడం జరిగింది, దేశంలో ఇంకా పేదరికం, నిరుద్యోగం, రేట్లు పెరిగి పోతున్నాయి, బ్యాంక్ లను లూటీ చేసిన మొసం చేసి దేశాన్ని వదిలి వెళ్లిన వాళ్ళను నేటి వారు దేశానికి తీసుకు రాలేక పోయారు, వేలకు వేల కోట్లతో విగ్రహాలు, నిర్మించడం, ప్రజా ధనాన్ని వృదా చేయడం, అదేవిదంగా కోవిడ్ లో మోడీ ప్రభుత్వం విఫలం అయ్యింది అని చెప్పాలి ఎందుకంటే, కోవిడ్ చాలా చిన్న వ్యాధి అనడం ప్రభుత్వ హాస్పిటల్ లలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోక పోవటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు, ఆక్సిజన్ కొరత వల్ల వేల ప్రాణాలు గాల్లో కలిశాయి,ఇవన్నీ మనం చూస్తూనే ఉన్నాం, ప్రజలు ఇవన్నీ గమిస్తున్నారన్నారు అని చెప్పచ్చు, ఎది ఏమైనా బిజేపి ఎన్ని దాడులు చేసిన అంతిమంగా ప్రజలు కు ఎవరూ నచ్చితే వారికే ఓట్లు వేస్తారని చెప్పవచ్చు, కాబట్టి ఈడి దాడులు ఎన్నికల నేపథ్యంలో స్టంట్ గా చెప్పవచ్చు, కాబట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నూతన నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అని చెప్పుకోవచ్చు. జై హింద్ జై తెలంగాణ.

కిరణ్ ఫిషర్, అడ్వకేట్
NFFPESJ **తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
సెల్: 7989381219

కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలి

గత ఆరు నెలలుగా 'రక్తపు రుచి మరిగిన ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం' పాలస్తీనా పజ్రానీకంపై నరమేధాన్ని నిరాటకంగా కొనసాగిస్తూ నే ఉంది. నేడు గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు మరియు మరచిపోలేని నెత్తుటిగాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే అనేక యుద్ధ నేరాలకు పాల్పడుతూనే ఉంది. యావత్ పప్రంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధన్మా దంతో ముందుకెళుతోంది. 'హమాస్ అంతమే లక్ష్యం' అని పేర్కొ ంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మా ద బాంబు దాడులతో నేడు గాజా ఒక 'మృత్యు కూపం'గా మారిపోయింది. లక్షలాది మంది పజ్రానీకం అనేక సమస్యలతో విలవిలలాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభదత్రా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం.

'కాల్పు ల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి' అని అంతర్జాతీయం గాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్ని ంటిని తోసిపుచ్చు తూ ఇజ్రాయిల్ పధ్రాని బెంజమిన్ నెతన్యా హు యుద్ధోన్మా దంతో దుందుకుడుగా వ్యవహరిస్తుండడం ఏమాతం్ర సహేతుకం కాదు. ఈ తరుణంలోనే స్లోవేనియా, స్విట్జర్లాండ్తో సహా భదత్రా మండలిలోని అరబ్ దేశాల కూటమి అల్జీరియా ద్వా రా 'గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండను పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తక్షణమేఆపివేసేదిశగా వెంటనేకాల్పు ల విరమణ చేపట్టాలి' డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి (ఐరాస) భదత్రా మండలి తొలిసారితీర్మా నాన్ని పవ్రేశపెట్టింది. భదత్రా మండలిలోని ఎన్ని కైన పదిదేశాలు కలసికట్టుగా ఈ తీర్మా నాన్ని పతిప్రాదించడం గమనార్హం. 'గాజాలో కాల్పు ల విరమణ జరిగి అంతిమంగా పశ్రాంత వాతావరణాన్ని నెలకొల్పా లి' అని ఈ తీర్మా నం నొక్కిచెప్పింది. ఐక్యరాజ్య సమితి భదత్రా మండలి మొట్టమొదటిసారిగా చేసిన తీర్మా నాన్ని పప్రంచవ్యా ప్తంగా అత్యధిక దేశాలు స్వా గతించాయి.

గతంలో గాజాపైరూపొందించిన మూడు ముసాయిదా తీర్మా నాలను వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్న అమెరికా ఈసారిఓటింగ్ సమయంలో గైర్హాజరు కాబడితన వీటో అధికారాన్ని వినియోగించుకొకపోవడాన్ని పత్ర్యేకంగా గమనించవచ్చు . కాగా భదత్రా మండలిలోని మిగతా 14 దేశాలు తీర్మా నానికిఅనుకూలంగా ఓటు వేశాయి. ఈ అన్యా య యుద్ధోన్మా ద పరిస్థితులలో నేడు 'ఇజ్రాయిల్ క్రమంగా పప్రంచ దేశాల మద్దతును కోల్పో తూనేఉంది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు . ఒంటెద్దు పోకడలతో దుందుకుడుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయేపమ్రాదం లేకపోలేదు.

ఐక్యరాజ్య సమితి భదత్రా మండలి చేసిన తీర్మా నాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించి గాజాపై కొనసాగించిన దాడుల్లో మరుసటిరోజే80 మందికిపైగా చనిపోగా మరో 90 మందికిపైగా గాయాలపాలు కావడం విచారకరం. గాజా పజ్రలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవంగ్రా వ్యతిరేకిస్తూ నే ఉంది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఐక్యరాజ్య సమితి భదత్రా మండలి ఆమోదించిన తీర్మా నానికితూట్లు పొడిచి అన్యా యంగా కాల్పు ల మోతలను కొనసాగిస్తూ కర్కశంగా వ్యవహరించడం ఏ రకంగాను సహేతుకం కాదు. అందువలన ఇకనైననూ ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మా ద విధానాలను విడనాడాల్సి న అవసరం ఉంది.

నేడు గాజా పజ్రానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కు బిక్కు మంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నా రు. ఉత్తర గాజాలో ఇప్పటికే 70 శాతానికి పైగా పజ్రలు తీవమ్ర ట్కన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నా రు. నేడు గాజాలో అక్కడిపజ్రలు ఆకలి కేకలతో అల్లాడుతూ విమానాల నుండి జారవిడచబడేఆహార పొట్లాల కోసం ఎగబడుతూనేమృత్యు వు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజాలో 2023, అక్టోబరు 7 నుండినేటివరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33 వేల మందికి పైగా పాలస్తీనా పజ్రలు చనిపోగా 74 వేల మందికి పైగా పజ్రలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మా దానికి పరాకాష్టగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు మరియు బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మా ద క్రూరత్వా లకు గాజా పజ్రలు బలి కావడం కడు విషాదకరం. ఏది ఏమైననూ ఐక్యరాజ్య సమితి (ఐరాస) భదత్రా మండలి ఆమోదించిన తీర్మా నానికి కట్టుబడి ఉండాల్సి న అవసరం తప్పకుండా ఉంది. తద్వా రా గాజాలో కాల్పు ల విరమణ జరిగిఅంతిమంగా నరమేధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు . గాజాలో కాల్పు ల విరమణ జరిగి అంతిమంగా శాంతి స్థాపన జరిగేవరకు అంతర్జాతీయంగా పగ్రతిశీల పజ్రాస్వా మ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

స్పందన.. అభినందన ఆక్సిజన్

ఎవరైనా ఎపుడైనా
అద్భుత కార్యాన్ని చేస్తే...
ఘనవిజయాన్ని సాధిస్తే...
కొత్త రికార్డులను సృష్టిస్తే...
మనం...మనస్ఫూర్తిగా
సంతోషంగా స్పందించాలి
శభాష్ అంటూ భుజం తట్టాలి
చిరునవ్వుతో షేక్ హ్యాండ్ ఇవ్వాలి
ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవాలి

వారి పట్టుదలను..
ఏకాగ్రతను.. దీక్షను
కసిని కృషిని...కఠోర పరిశ్రమను...
చూపిన ధైర్యసాహసాలను శ్లాఘించాలి
గజమాలతోవారిని ఘనంగా
సత్కరించాలి

అలా సమయానికి
స్పందించేవారే.....సహృదయులు...
సంస్కారవంతులు...స్ఫూర్తి ప్రదాతలు...

కానీ...
ఆ విజేతలకు
అందిన.. ఆ గౌరవానికి..
పొందిన.. ఆ గుర్తింపుకు..
దక్కిన.....ఆ అఖండవిజయానికి...
ఆనందించక...అభినందించక....
లోపాలనెతికే వారే....అసూయాపరులు
అహంకారులు...అంధులు...అజ్ఞానులు

ఔను ఎప్పుడైనా సరే
ఒక మంచి పనిని చేసి విజయాన్ని
సాధించినవారిని అభినందించడానికి...
ఆపదలో నిస్వార్థంగా ఆదుకున్నవారికి
మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడానికి...
"ఒక అడుగు"...ముందుండాలి...

కానీ...
కళ్ళలో నిప్పులతో...
కడుపులో మంటతో...
ఓర్వలేక విమర్శించడానికి...
లోపాలను ఎత్తి చూపడానికి...
"వెయ్యి అడుగులు"...వెనకుండాలి

రచన.
"కవిరత్న"
"సహస్ర కవి"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

జీవితమే ఒక నాటకరంగం!

కావ్యేషు నాటకం రమ్యమ్..
పండితుడు పామరుడు భేదం లేని
తాధాత్మ్యతనందించే అద్భుత ప్రక్రియ
హావభావ ప్రకటనల స్థలం రంగస్థలం
అది మాట్లాడితే కావ్యాలు మనసు
రంగస్థలంలో శాశ్వతాలై పోతాయి
జీవిత సత్యాలు విచ్చుకొంటాయి
నిజానిజాలతో కళ్ళు తెర్చుకొంటాయి
రంగులు పులిమి రంగస్థలం తెరిస్తే
బాధలన్నీ ముఖాల వెనకే దాచుకున్న
స్వంత ముఖం లేని బహుముఖాలు
ధరించిన ఆహార్యానికి అనుగుణంగా
ఆంగికం అభినయం వాచకం..
అలవోకగా వొలికించే కళాకారులు
చప్పట్లు తప్ప పచ్చనోట్లు ఆశించరు
నిజానికి వాళ్ళ జీవితమే ఒక నాటకం
ఆత్మానుభూతిని పొందగలిగే ప్రదర్శనే



కళాకారుడి నిజ అంతరంగ నిదర్శనం
జాతి మత భాష ప్రాంతాలకు అతీతం
ధర్మార్థ కామ మోక్షాల్ని చూపే సాధనం
కళ్ళ ముందే ఆడే మన నిత్యజీవితం!!

భీమవరపు పురుషోత్తమ్

ఒక నదికి రెండు తీరాలా

ఒక నదికి రెండు తీరాలా
ఒక మదికి రెండు భావాలా
ముసుగు తీయ్
అడుగు వేయ్
ఒక తెర రెండు ఫోటోలా
ఒక సిరా రెండు ఆటోగ్రాఫ్లా
నిస్తేజం గూళ్ళు నిర్లిప్తం వూళ్లు
నీ మీదే ఆధారం
గుమిగూడే జనం ఒనగూడే ప్రయోజనం
నీ ఆలోచనే ప్రధానం
ఒక ఒరలో రెండు కత్తులా
ఒక చెరలో రెండు పొత్తులా
ద్వంసానికి దరిచేరినట్లే
ఒక నయనం రెండు చూపులైతే
విధ్వంసానికి తెరతీసినట్లే
ఒక పయనం రెండు దారులైతే

బిబి కోటం చంద్రశేఖర్
9492043348

బీఆర్ఎస్‌ని మరింత బలోపేతం చేద్దాం

- పార్టీ మారుతున్నారన్న పుకార్లు నమ్మొద్దు
- 30వ తేదీ తాండూరుకు మాజీ మంత్రి కేటీఆర్
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు మార్చి 28(జనం సాక్షి)

బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం తాండూరు పట్టణం తన నివాసంలో పట్టణంతో పాటు 4 మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తను పార్టీ మారుతున్నారన్న పుకార్లు నమ్మొద్దని నాయకులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను బారీ మేజార్టీతో గెలిపించుకుందామన్నారు.

30వ తేదీ శనివారం తాండూరు జీపీఆర్ గార్డెన్స్‌లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్మహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హజరు అవుతారని పేర్కొన్నారు. నాలుగు మండలాలతో పాటు పట్టణంలో ని బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైల్ రెడ్డి, పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, రాంలింగారెడ్డి, వీరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గౌడి వెంకటేశం, నరేందర్ రెడ్డి, పటేల్ ఉమాశంకర్, అంతారం రాములు, రాకేష్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, వసంత్ కుమార్, అశోక్ కుమార్, జైపాల్రెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

మన ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటోకు మాత్రమే ఇద్దాం!

కాప్రా, మార్చి 28 (జనం సాక్షి)

మన ఇంటిలోని చెత్తను అటు ఇటు ఎటు వేయవద్దు.. స్వచ్ఛ ఆటోకు మాత్రమే ఇద్దాం! .. అంటూ గురువారం కాప్రా సర్కిల్ ఏంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ ఆదేశాలనుసారం, ఈ ఏస్ సుధాకర్ పర్యవేక్షణలో గురువారం చర్లపల్లి డివిజన్లో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య విభాగం జవాన్లు రాజన్, శ్రీశైలంలో ఆధ్వర్యంలో శివ సాయి నగర్ తదితర కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాల్సిందేనని పారిశుద్ధ్య విభాగం అధికారులు పారిశుద్ధ్య ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరుగా ఇవ్వని ఇళ్ల యజమానులపై అవసరమైతే చర్యలు తీసుకుంటామన్నారు, అదేవిధంగా సహకరించిన వారికి ప్రోత్సాహక పత్రాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ లక్ష్మి పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి

కొడంగల్ మార్చి 28 (జనం సాక్షి):

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికకు సంబంధించి కొడంగల్‌లో వంద శాతం పోలింగ్ జరిగింది. కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్, బొంరాస్ పేట్, కొడంగల్ మండలాల పరిధిలో 56 మంది ఓటర్లు ఉండగా అందులో ముగ్గురు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, 40 మంది మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు పట్టణ స్థానిక సంస్థల ఎక్స్ ఆఫీషియో సభ్యులైన శాసనసభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కొడంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి,జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరావులు సందర్శించి పరిశీలించారు.

ఎన్నికల్లో వంద శాతం ఓటు నమోదవ్వాలి

- స్వీప్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివ రావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనం సాక్షి)

ఎన్నికలలో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సాంబశివ రావు అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్‌లో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో నోడల్ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని 5 నియోజకవర్గాలలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, చైతన్యం తేవాలని అన్నారు. యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా, స్వీప్ ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేయాలనీ, పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా, క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అంబాసిడర్లను నియమించాలని అన్నారు. డబ్బు, మద్యం, బహుమతుల ఎన్నికల వేళ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లతే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించవచ్చన్న విషయాన్ని, యువ ఓటర్లకు తెలియజేయడం కనీస భాద్యత అని అన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయడం ద్వారా వంద నిమిషాలలో ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కు పై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని స్వచ్ఛత, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. హై స్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణి చేయాలని, అట్టి పత్రల పై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని అన్నారు. మెస్సేజ్ ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రతి నియోజక పరిధిలో స్వీప్ ప్రోగ్రాం కోసం బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు దేశంలోని ప్రతి ఒక్కరికి సమానమని అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ కృష్ణారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చక్రిపురంలో ఎమ్మెల్యే పాదయాత్ర

ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మార్చి 28 (జనం సాక్షి)

ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం, టీచర్స్ కాలనీ, సీతారాం కాలనీ, మారుతి కాలనీ, గాంధీ నగర్, సోనియా గాంధీ నగర్ ఫేస్ 2 కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రజలతో మమేకమై విస్తృతంగా పర్యటించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలో కొన్ని చోట్ల డ్రైనేజీ సమస్య, మంచినీటి పైప్ లైన్ సమస్యలను గుర్తించారు. అదేవిధంగా వీధి దీపాలు, సీసీ రోడ్ ఎర్పాటు చేయలని కాలనీ వాసులు కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతామని నియోజకవర్గ పరిధిలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమందిస్తామని, సంబందిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు దప్పు గిరిబాబు, చక్రిపురం కాలనీ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి, బుచ్చిరెడ్డి, టీచర్స్ కాలనీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, సీతారామ్ కాలనీ ప్రెసిడెంట్ ఆశోక్ ముదిరాజ్, గాంధీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం, మారుతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, మహేందర్, జోన్ల ప్రభాకర్ రెడ్డి, పటేల్ శ్రీకాంత్, అనిల్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపించండి..ప్రజలకు అందుబాటులో ఉంటా

రాగిడి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరి,మార్చి 28 (జనం సాక్షి)

మల్కాజిగిరిలోని సఫీల్ గూడ పార్కులో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి లోని సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్‌పై లాఫింగ్ క్లబ్ సభ్యులను, వాకర్స్ ను కలిసి పార్కులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి నుంచి బయట పడేందుకు వ్యాయామం దోహద పడుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పార్కులో ఉన్న పలు సమస్యలతో పాటు గుర్రపు డెక్క తొలగింపు,జిమ్ పరికరాలు,దోమల నివారణ, పారిశుధ్య సమస్యల కోసం కృషి చేస్తామని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వాకార్స్‌కు హామీ ఇచ్చారు. నన్ను ఎంపీగా గెలిపిస్తే స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానని, మల్కాజిగిరి సమస్యలపై పార్లమెంటులో కొట్లాడుతనాని హామీ ఇచ్చారు. అనంతరం లాఫింగ్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. లాఫింగ్ కమిటీ సభ్యులు చెప్పిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్,జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, జేవీసీ వెంకన్న, రావుల అంజయ్య, రాము యాదవ్, బద్దం పరుశురాం, నవీన్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గౌలికర్ దినేష్, ఇబ్రహీం, సాదిక్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో న్యాయవాద వృద్ధి కీలకమైంది

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మార్చి 28(జనం సాక్షి)

నేటి సమాజంలో న్యాయవాద వృత్తి అత్యంత కీలకమైందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు .నూతనంగా ఎన్నికైన తాండూరు బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం పట్టణ సమీపంలో ని ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి శ్రీనివాస్ మరియు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

దమ్మాయిగూడలో ఉద్రిక్తత యువకుడిపై కత్తితో దాడి

ఆందోళనకు దిగిన స్థానికులు, బీజేపీ నాయకులు

జవహర్ నగర్ మార్చి 28, (జనం సాక్షి):

కిరాణ డబ్బుల కోసం వెళ్లిన ఓ యువకుడిపై కత్తిపోట్లతో దాడికి పాల్పడిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. దమ్మాయి గూడలోని సాయిరాంనగర్‌లో రామ్ లాల్(21) కిరాణదుకాణం పెట్టుకుని జీవిస్తున్నాడు. అదేకాలనీలో నివసించే ముజమిల్ అహ్మద్ (31) బీటెక్ పూర్తి చేసి గత కొంత కాలంగా ఇంటి వద్దనే నివాసముంటున్నాడు. రామ్ లాల్ కిరాణ దుకాణం నుండి నిత్యం అహ్మద్ కుటుంబ సభ్యులు కిరాణ సమాను తీసుకుంటారు. ఈ క్రమంలో ఇరువురు ఒకరిఒకరు డబ్బులు ఇచ్చిపుచ్చుకుంటున్నారు. కిరాణ దుకాణం సామానుకు సంబందిన రూ. 2వేలు ఇవ్వాలని రామ్ లాల్, అహ్మద్ తల్లికి ఫోన్ చేయగా ఇంటికి వచ్చి తీసుకుపొమ్మని చెప్పింది. దీంతో బుధవారం సాయంత్రం 6.30 నిమిషాల సమయంలో డబ్బులు అడిగే క్రమంలో రామాలాల్, అహ్మద్‌ల మద్య గొడవ జరిగింది. దీంతో అక్కడే ఉన్న కత్తిని తీసుకుని అహ్మద్, రామ్ లాల్ పై దాడికి పాల్పడ్డాడు. దీంతో స్థానికులు గుర్తించి రామ్లాల్ను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

దమ్మాయిగూడలో ఉద్రిక్తత

దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, బీజేపీ నాయకుల డిమాండ్ దమ్మాయి గూడలోని ఆదిత్యా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రామ్ లాల్‌ను స్థానికులతో పాటు బీజేపీ నాయకులు పరమార్శించి నిరసన వ్యక్తం చేశారు. ఇది హిందువులపై ముస్లీంల దాడేనని సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డుపై ఫైరాయించి పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. జవహర్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన కారులను సముదాయించారు.

సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ మార్చి 28 (జనం సాక్షి)

స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మహదేవపురం లో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తదితర పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కే వెంకటరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, మురళీకృష్ణ, గోవర్ధన్ రెడ్డి, చిన్న చౌదరి, నరేందర్ రెడ్డి, రంగారావు, భాస్కరరావు, శ్రీనివాసరావు, ప్రవీణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరబోతుంది

- ఆశీర్వాద యాత్రతో ప్రారంభించాం.. విజయయాత్రతో ముగిస్తా
- అప్కి భార్ చార్‌సోపార్ బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి

శంషాబాద్, మార్చి 28 (జనం సాక్షి)

శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలో గల అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రమూర్తి దేవాలయంలో గురువారం చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కోండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కేవీ వెంకట రమణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్క వేణుగోపాల్, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించారు. వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద యాత్ర తో ప్రారంభించాం, విజయ యాత్రతో ముగిస్తామన్నారు. దేశంలో బీజేపీ కూటమి 400 ప్లెగా ఎంపీ సీట్లు గెలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదంతో దేశంలో బిజెపి కూటమి 400 ప్లెగా ఎంపీ సీట్లు గెలుస్తాయన్నారు. బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సమయానికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు లేక ఇతర పార్టీలోంచి తీసుకువచ్చి పోటీ చేస్తున్నారు, తను గతంలో ఎంపీగా ఉన్నప్పుడే చేవెళ్లలో అభివృద్ధికి పునాదులు వేశామన్నారు. ఇప్పుడు ఉన్న ఎంపీ అభ్యర్థి చేవెళ్ల నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వంలోని నేషనల్ హైవేలను విస్తరించామన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం చొరవతో పంటలకు గిట్టుబాటు ధర కోసం ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైందాన్నారు. తీవ్ర ఇబ్బందులు రైతులు ఉన్నారు. వ్యవసాయానికి సాగునీరు తో పాటు తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 గ్యారెంటీ లంటూ కాలయాపన చేయడం తప్ప అమలకు ఎక్కడ నోచుకోలేదన్నారు. గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలు మోసపోయారని ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రజలు ఆవేదన వెళ్లగెక్కారన్నారు. తమాకు ఎవరితో పోటీ లేదు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తన పోటీ పడతానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తెలంగాణ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ అవకాశాన్ని ఓటు రూపంలో తీరుస్తామన్నారు. చేవెళ్ల పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమైతాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగర బోతుంది అని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాసరెడ్డి, శ్రీరాములు యాదవ్, కే ఏస్ రత్నం, వై శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, రవి కుమార్ యాదవ్, నందకిషోర్, నాన్న వాళ్ల కుమార్ యాదవ్, బుక్క ప్రవీణ్, దేవేందర్, సిద్ధులు, రాజ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
29 మార్చి 2024

ప్రశాంతంగా మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు , గత వారం రోజులుగా క్యాంపుల్లో ఉండి నేరుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక బరిలో ముగ్గురు అభ్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి , బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి , స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్ గౌడ్ లు ఉన్నారు. ఈ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పోలింగ్ కేంద్రాలలో 1439 మంది ఓటర్ లకు గాను 1437 మంది ఓటర్ లు (99.86%,) ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహబూబ్ నగర్

ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో మొత్తం 245 మంది కి 245 మంది ఓటర్ లు 100 శాతం పోలింగ్ నమోదు అయింది. మహబూబ్నగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చసిన పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.

రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు వాణి ప్రసాద్

మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ అనంతరం అన్ని పోలింగ్ కేంద్రాల నుండి సాయుధ పోలీస్ బందోబస్తుతో బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామాగ్రిని అంద చేశారు. వాటిని పరిశీలన చేసి స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచారు. రిసెప్షన్ సెంటర్ లో బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామాగ్రి భద్ర పరిచే ఏర్పాట్లు ఎన్నికల పరిశీలకులు వాణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్,లు పర్యవేక్షణ చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ మార్చి 28 (జనం సాక్షి)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోలింగ్‌లో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతోపాటు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ వనజా ఆంజనేయులు గౌడ్ తదితరులు ఓటేశారు. కసిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా తిరిగి ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో ఉండగా 1439 మంది ఓటర్లు ఉండగా 1437 మంది ఓటేశారు. మే 2వ తేదీన ఫలితం తేలనుంది.

పేటలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

99.5 పోలింగ్ భారీ బందోబస్తు

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 28 (జనం సాక్షి):

ప్రజా ప్రతినిధుల పాలమూరు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది.మొత్తం 205ప్రజా ప్రతినిధుల్లో 204మంది ఓటు వేయగా 99.5 పోలింగ్ శాతం నమోదు అయింది. ఉదయం 10గంటల వరకు 57 మంది, 12గంటల వరకు 121మంది,మధ్యాహ్నం 2గంటల వరకు 195 మంది, సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసే వరకు 204మంది ప్రజా ప్రతినిధులు ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ తీరును జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పోలింగ్ కేంద్రాన్నీ పరిశీలించి పరిస్థితి తెలుసుకున్నారు. కాగా ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

నవీన్ రెడ్డి గెలుపు ఖాయం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 28 (జనం సాక్షి)

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపు ఖాయమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నవీన్ రెడ్డికి ఓటు వేసి మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులం దరికీ ధన్యవాదాలు అని తెలిపారు. అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా పార్టీకి మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలిపారని తప్పక విజయం సాధిస్తామని అన్నారు.ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రజాప్రతినిధులు ప్రజలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

ఓటు హక్కు నియోగించుకున్న ఎమ్మేల్యేలు

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 28 (జనం సాక్షి):

పాలమూరు ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక గురువారం జరగగా నారాయణపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో నారాయణపేట ఎమ్మేల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ,మక్తల్ ఎమ్మేల్యే వాకిటి శ్రీహరి పోలింగ్ ప్రారంభం అయిన కొద్ది సేపట్లోనే వరుసలో వచ్చి ఓటు వేసే హక్కును వినియోగించుకున్నారు.అలాగే నారాయణపేట జెడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు ఎమ్మెల్యేలతో కలిసి వచ్చి ఓటు వేశారు.

క్యాంపు నుంచి నేరుగా వచ్చి...

క్యాంపులకు వెళ్ళిన ప్రజా ప్రతినిధులు క్యాంపులు నుంచి నేరుగా బస్సుల్లో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు.కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు బెంగళూర్ నుంచి రాగా బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు గోవా నుంచి రాగా బిజెపి కౌన్సిలర్లు వేరుగా గోవా నుంచి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ ఆధ్వర్యంలో వచ్చి ఓటు వేశారు. పార్టీ ఆదేశాను సారం ఓటు వేశానని తెలిపారు. పోలింగ్ సరళి పరిశీలించిన ఎమ్మేల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి నారాయణపేటలో జరిగిన ప్రజా ప్రతినిధుల ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని ఎమ్మేల్యేలు పర్ణిక రెడ్డి,వాకిటి శ్రీహరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి, సిఎం సోదరుడు తిరుపతి రెడ్డి పరిశీలించగా బిఆర్ఎస్ తరపున మాజీ ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు.

మదీనా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో మార్చి 28 (జనం సాక్షి)

వనపర్తి పట్టణంలోని బసవన్నగడ్డలో గల మదిన మసీదులో కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు పజిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి పాల్గొని ముస్లిం సహోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని హిందూ ,ముస్లింలు కలిసిపోయి రంజాన్ మాసాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, వెంకటేష్ ,లక్ష్మీ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చెందర్, నాయకులు లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి ముస్లిం సోదరులు తాహెర్, నిరంజన్, రహీం, చాంద్బాషా, యాకూబ్, షఫీ,అఖ్తర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- **12.5 తులాల బంగారం 6 మొబైల్ ఫోన్లు ఒక కార్ స్వాధీనం**
- **మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి**

తూప్రాన్ మార్చి 28(జనం సాక్షి):

తూప్రాన్ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో నుండి బంగారాన్ని దొంగతనం చేసిన అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు రిమాండ్కు పంపినట్లు మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. మహారాష్ట్రాకి చెందిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను తూప్రాన్ పోలీసులు చాకచక్యంతో పట్టుకున్నారని ఆయన వివరించారు. గత నెల ఫిబ్రవరి 17న తూప్రాన్‌లో ఫంక్షన్‌కి హాజరు అయిన ఉప్పలపు శ్వేత అనే మహిళ తిరిగి హైదరాబాద్‌కి వెళ్తుండగా టోల్ ప్లాజా వద్దకి రాగానే హ్యాండ్ బ్యాగ్ చుసుకొగ అందులో ఉన్న 12.5 తులాల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో వెంటనే ఆమె తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు. ఈ మేరకు తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి పోలీసులు మూడూ గ్రూప్‌ల విడిపోయి దర్యాప్తు నిర్వహించారు. తూప్రాన్ బైపాస్ అవరణలో ముగ్గురు మహిళలు ఇద్దరు పురుషులు మహారాష్ట్రకి చెందిన మారుతి వెగనార్ కారులో అనుమానాస్పదంగా తిరుగుందడం గమనించి వారిపై నిఘా పెట్టి గురువారం నాడు వారి ఫోన్ నంబర్ ఆధారంగా ట్రాక్ చేసి పట్టుకుని విచారించగా నిజం ఒప్పుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన వైశాలి విజయ్ సొలంకే, హినా కరణ్ రహదే, జయాశ్రి అంకుష్ విజయ్ బింరావు, కరణ్ సంతోష్‌లను విచారించగా వారి నుండి 12.5 తులాల బంగారం,6 మొబైల్ ఫోన్లు,ఒక మారుతి వెగనార్ కార్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు వారిని విచారించగా సంగారెడ్డి,సదాశివపేట రామాయంపేట మహారాష్ట్ర లో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు వైశాలి విజయ్ సోలంకి విజయ భీమ్రావు భార్యాభర్తలని వీరు గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడి జైలుకు సైతం వెళ్లారని తెలిపారు.

తూప్రాన్ పోలీసులకి అభించలసులు

తూప్రాన్ పట్టణ మరియు ఇతర ప్రాంతాల్లో ఇటీవల ఇస్తనుసారంగా రెచ్చిపోతున్న ఈ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను చాకచక్యంతో తో పట్టుకున్న డీఎస్పీ సోమ వెంకట్ రెడ్డి, సీఐ కృష్ణ ఎస్ఐ శివానందంను వారి టీమ్‌ను ఎస్పీ బాలస్వామీ అభించంచరు. కానిస్టేబులు గోవర్ధన్ నాగేంద్రబాబు వెంకట్ సురేష్ లకు జిల్లా ఎస్పీ బాలస్వామి రివార్డులను అందజేశారు.

ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతం

గద్వాల నడిగడ్డ, మార్చి 28 (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి బి.యం.సంతోష్ తెలియజేశారు. గురువారం గద్వాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 225 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. పోలింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు పరిశీలించారు.

ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీదే విజయం

రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, మార్చి 28 (జనం సాక్షి)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఉప ఎన్నికలలో భాగంగా ప్రభుత్వ బాలికల కళాశాలలో తమ ఓటు హక్కును రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినియోగించుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లో గతంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండగా అసెంబ్లీ ఎన్నికల లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ స్థానం ఖాళీ ఖాళీ అయిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించిందని అదేవిధంగా ఎమ్మెల్సీ స్థానాలు కూడా ఫలితాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. లోక్సభ ఎన్నికల విజయం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ముందుండి పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలి

అడిషనల్ డైరెక్టర్ డా.అమర్ సింగ్ నాయక్

నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 28(జనం సాక్షి):

నేడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కీటక జనిత వ్యాధులపై జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు మరియు సూపర్వైజరి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్ డా. అమర్ సింగ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని, వైద్య అధికారులకు పర్యవేక్షణా సిబ్బందికి సూచించారు. దోమ కాటు వలన డేంగీ, మలేరియా, పైలేరియా, చికెన్ గునియా లాంటి ఎన్నో వ్యాధులు ప్రబలుతున్నాయని, వాటిని నిర్మూలించేందుకు ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ముఖ్యంగా దోమలు పుట్టకుండా చూడాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలేకుండా చూడాలని, వారానికి ఒక్కరోజు డ్రై పాటించాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమ తెరలు వాడే లా ప్రజలకు విస్తృతంగా అవగహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ, కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వివరిస్తూ, అవసరమైన ప్రతి ఒక్కరికి మలేరియా, డెంగ్యూ తదితర పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయనీ ప్రజలకు అవగహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్, డిప్యూటి డైరెక్టర్ వెంకటేశ్, ఎంటమాలజిస్ట్ సైదులు, డిప్యూటి డి.ఎమ్.ఎచ్. ఓ. డా. వెంకట్ దాస్, డా. బీమా నాయక్, ప్రొగ్రాం అధికారులు డా. రవి కుమార్ నాయక్, జిల్లా మలేరియా అధికారి డా. తార సింగ్,డా. ప్రదీప్ ,అసిస్టెంట్ మలేరియా అధికారి అర్. శ్రీనివాసులు, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు బార్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సీనియర్ న్యాయవాది వి. రాధాకృష్ణ

నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 28(జనం సాక్షి):

నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు కొత్త అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది వి. రాధాకృష్ణ ఎన్నికయ్యారు. 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల అనుసారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఎస్ .అర్జునయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించి నిర్వహించిన బార్ ప్రెసిడెంట్ ఎన్నికల్లో న్యాయవాది వి. రాధాకృష్ణ, బార్ సెక్రెటరీగా ఏ. పర్వత రెడ్డి గెలుపొందారు. వీరితో పాటు వైస్ ప్రెసిడెంట్‌గా వి. రఘునాథ్ రావు, జాయింట్ సెక్రటరీగా సయ్యిద్ ఫసియొద్దిన్, ట్రెజరర్‌గా వి.బంగారయ్య, ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా కంచే శంకర్, ఖాజా అబ్దుల్ రహీమ్, జీ. భవానీ బాయ్, పీ రజనీ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గెలుపొందిన వారికి తోటి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

పిర్యాదులను నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల నడిగడ్డ, మార్చి 28 జనం సాక్షి.

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి గతంలో నమోదు అయిన కేసులను పరిశీలించారు. గత సంవత్సరం నాన్ గ్రేవ్ కేసులలో యు ఐ లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించి వారికి సంబంధించిన సాక్ష్యాధారాలను సేకరించి పక్కబందీగా గా విచారణ పూర్తి చేసి ఫైనలైజ్ చేయలని అన్నారు. కోర్టు లలో చార్జిషీట్ వేసిన కేసులలో వెంటనే సి సి నెంబర్ల పొందాలని అన్నారు. కేసులను చేదించడం లో మంచి ఎఫర్ట్స్ పెట్టాలని ఎస్సైనీ ఆదేశించారు. ప్రాపర్టీ కేసులలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, పని చేయని సీసీ కెమేరాలను వెంటనే పునరుద్ధరించాలని కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. మున్సిపాలిటీ లో కాలనీల స్థానికులతో మాట్లాడి ఎంట్రన్స్ దగ్గర సి సి కెమేరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. ఆయా కేసులలో ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్ పెండింగ్ లేకుండా చూడాలని, వెంటనే రిపోర్ట్స్ తెపించుకొని కోర్టులో చార్జి షీట్ వేయాలని అన్నారు. గతంలో నమోదు అయిన కేసులు ఏఏ స్థాయిలో ఉన్నాయే తెలుసుకొని,విచారణ పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను పరిశీలించి పలు సూచనలు చేశారు .పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. ప్రతి రోజు సిబ్బందికి స్టేషన్‌లో రోల్ కాల్ నిర్వహించి వారి వారికి కేటాయించిన వీదులపై బ్రీఫ్ చేయలని ఎస్సై కి సూచించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24×7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను, డయల్ -100, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదును ఆన్లైన్లో లో ఎంట్రీ చేసి తీసుకున్నా చర్యలను బాధితులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని సూచించారు.

పిర్యాదుదారుల నుండి 13 పిర్యాదులు స్వీకరణ

వడ్డేపల్లి మండల ప్రజలకు గురువారము అందుబాటులో ఉంటానని రెండు రోజుల క్రితం పత్రికా ప్రకటన ద్వారా ఎస్పీ తెలియజేసినందున గురువారము పోలీస్ స్టేషన్‌కు వచ్చిన 13 మంది పిర్యాదు దారుల నుండి ఎస్పీ పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో స్వయంగా మాట్లాడి అట్టి పిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి, చీటింగ్, చీట్ ఫౌండ్స్ మోసాలు ,భర్తల వేదింపులు , మిసింగ్ కేసులు, ప్లాట్ల కబ్జాలు, దౌర్జన్యంగా ఇతరుల ప్లాట్ లోకి వచ్చి బెదిరించుట పిర్యాదులు రాగ వచ్చిన ప్రతి పిర్యాదు పై పకడ్బందీగా విచారణ చేసి వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్సై, సిఐని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కె.సత్య నారాయణ, శాంతి నగర్ సిఐ రత్నం, శాంతి నగర్ ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం

కళ్యాణ వేదిక అపహాస్యం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారము ఆదిదేవుడి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణ తంతు పూర్తి కాగానే స్వామివారి ఉత్సవ మూర్తులను ఆలయంలోకి తీసుకు వెళ్లిన మరుక్షణమే భక్తులంతా వేదిక పైకి చేరుకొని తమకు అందిన కాడికి పూలు, పండ్లు తలంబ్రాలు తీసుకెళ్లారు. కళ్యాణం పూర్తి కాగానే కళ్యాణ వేదిక వద్ద ఎలాంటి బందోబస్తును ఆలయ అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులంతా కల్యాణ వేదికను ఎక్కడముతో తోపులాట జరిగింది.

బ్యాంకర్లతో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమావేశం..

గోదావరిఖని(జనంసాక్షి): రామగుండం నియోజకవర్గంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, రిప్రజెంటేటివ్‌లతో ఎన్టీపీసీ మిలీనియం హాల్లో ఎలెక్ట్రోరల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడినది.ఇట్టి సమావేశంలో సస్టైనబుల్ బ్యాంక్ ట్రాన్సాక్షన్స్ గురించి చర్చించడం జరిగింది.సమావేశంలో అంతర్గాం తహసిల్దార్ రామ్మోహన్, డిప్యూటీ తహసిల్దార్లు ఎం.తిరుపతి, ఎన్. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రావొద్దు

- ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించండి
- మొక్కల సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోండి
- చేగుర్తిలో కలెక్టర్ పమేలా సత్పతి నర్సరీ పరిశీలన

కరీంనగర్ బ్యూరో, మార్చి 28 (జనంసాక్షి) : గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో ఎస్డీఎఫ్ నిధులతో కొత్తగా వేసిన తాగునీటి బోర్ వెల్, ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, బోరు ఎన్ని ఫీట్లు వేశారు, గ్రామంలో ఎన్ని ట్యాంకులు ఉన్నాయని వాటి సామర్థ్యం ఎంత, ఎక్కడి నుంచి నీటిని సరఫరా చేస్తున్నారని అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని, గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మార్చి 31 లోపు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని, లేకపోతే నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉందని ఈ అంశానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం ఇదే గ్రామంలో నర్సరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకానికి తీసుకుంటున్న చర్యలు, ఏమేం మొక్కలు ఎక్కువగా పెంచుతున్నారని సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే పూల మొక్కలు, బెండ తోటను పరిశీలించి చాలా చక్కగా పెంచుతున్నారని సిబ్బందిని అభినందించారు. వేసవి నేపథ్యంలో మొక్కలు వాడిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించాలని కలెక్టర్ సూచించారు. మొక్కల సంరక్షణ పైనే ప్రత్యేక దృష్టి సారించాలని, హరితహారానికి అన్ని మొక్కలను సిద్ధం చేయాలని అదేవిధంగా గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీల హాజరు, ఏమేం పనులు చేపట్టారని వేసవి కాలం నేపథ్యంలో ఉదయం పూటనే కూలీలతో పనులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సూర్య ప్రకాశ్, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ ప్రభాకర్, ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి, ఆర్ఐ వాస్తవిక్, పీఆర్ ఏఈ రమణారెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వర్షాలు కురవాలి

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి:మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

వీణవంక, మార్చి 28(జనంసాక్షి) వీణవంక రాష్ట్రంలో రానున్న వర్షాకాలంలోవర్షాలు సమృద్ధిగా కురవాలి.ప్రజలు సుబిక్షంగా ఉండాలని మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వీణవంక మండలంలోని మామిడాలపల్లి.గ్రామంలో జరుగుతున్న శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు.వల్బాపూర్ గ్రామాలలో జరుగుతున్న సీతారాముల కళ్యాణానికి పలు వివాహాలకు చల్లూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఎలవేన సవిత- మల్లయ్య.రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన పలు వివాహ వేడులకు ముఖ్యఅతిథిగాహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ మామిడాల పల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం హర్షించదగిన విషయమన్నారు.ఆధ్యాత్మికతతో ప్రశాంత జీవనం లభిస్తుందని తెలిపారు.రానున్న రోజుల్లో మామిడాలపల్లి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అనంతరం ఆలయ ప్రహారీ గోడ నిర్మాణానికి 50వేల రూపాయలను అందజేస్తానని బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు వల్బాపూర్ గ్రామంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్.ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి.జడ్పీటీసీ మాడ వనమాల - సాదవరెడ్డి.సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి. జమ్మింట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు.ఎంపీటీసీలు మూల రజిత-పులా ్లరెడ్డి.మాజీ సర్పంచ్లు బండ సుజాత- కిషన్ రెడ్డి.పోతుల నర్సయ్య. కొత్తిరెడ్డి కాంత రెడ్డి.మర్రి స్వామి. సింగిల్వాండో డైరెక్టర్ కామిడి కావ్య- శ్రీనివాస్ రేడ్డి.ఆలయ కమిటీ చైర్మన్లు రాజమౌళి.శ్రీనివాస్ నాయకులు.కార్యకర్తలు తోపాటు తదితరులుపాల్గొన్నారు

టిఎన్జీఓ భవన సముదాయానికి పన్ను మినహాయింపు విజ్ఞాపన పత్రం అందజేత

కరీంనగర్ బ్యూరో మార్చి 28 (జనంసాక్షి) :గురువారం రోజు కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ అందుబాటులో లేని కారణంగా రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులును కలిసి కరీంనగర్ టిఎన్జీఓ భవన సముదాయానికి పన్ను మినహాయింపు గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జీఓ.నం. 552 ఎంఎ ఉ యుడి , డిపార్ట్ మెంట్ తేది 25-10-1994 ప్రకారం ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కి సంబంధించి పన్ను మినహాయింపు ఇవ్వాలని గవర్నమెంట్ ఆర్డర్ జారీ చేయడం జరిగింది. అట్టి ఆర్డర్ ఉన్నా కూడా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ప్రతి సంవత్సరము డిమాండ్ నోటీసులు రావడం జరుగుతుందని అట్టి ఆర్డర్ ను అనుసరిస్తూ టీఎన్జీవోస్ వెల్ఫేర్ సొసైటీ భవనాలను డిమాండ్ నుంచి తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కి తెలియపరచి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో పలుమార్లు ఈ విషయంపై అప్పటి మున్సిపల్ కమిషనర్ అధికారులకు తెలియపరచడం జరిగిందని ఈ సందర్భంగా రెవిన్యూ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ... నేను కూడా మీ సంఘములో భాగస్వామిని గనక తప్పకుండా మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ల దృష్టికి తీసుకువెళ్లి సమస్య కు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మేందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేశ్ భరద్వాజ్, అర్బన్ కార్యదర్శి సుమంత్ రావు, జిల్లా నాయకులు రాజేశ్వరరావు, పవన్ కుమార్, వంశీ అజయ్, నారాయణ, శ్రీమాన్ రెడ్డి, కరుణాకర్, షేక్ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లోనూ బిల్లులు స్వీకరించే కౌంటరు..

- మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ..

గోదావరిఖని(జనంసాక్షి):సెలవు రోజుల్లోనూ నగర పాలక సంస్థ కార్యాలయంలో బిల్లులు స్వీకరించే కౌంటర్లు యధాతథంగా పని చేస్తాయని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు.ఈ నెల 29న గుడ్ ఫ్రైడే, 31న ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలైనప్పటికీ ఆస్తి పన్ను, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ రుసుములు ఆయా రోజుల్లో రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో చెల్లించవచ్చని ఆయన తెలిపారు.అలాగే బిల్ కలెక్టర్లు కూడా సెలవు దినాల్లోనూ విధులకు హాజరై వసూలు చేస్తారని ఆయన తెలిపారు. అవకాశాన్ని ఎక్కువ మంది బకాయదారులు ఉపయోగించుకోవాలనే సదుద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భ్రూణహత్యలను అరికట్టేందుకు పక్కాకార్యాచరణ

లింగ నిర్ధారణ పిసిపి ఎన్‌డిటి యాక్ట్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

గోదావరిఖని, మార్చి 28, (జనంసాక్షి): మన సమాజంలో భ్రూణ హత్యలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు .గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఎన్.టి.పి.సి మిలీనియం హాల్లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావ్, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు వైద్య అధికారులకు పిసిపి ఎన్ డిటి యాక్ట్ పై నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,సమాజంలో లింగవివక్షతకు వ్యతిరేకంగా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అమ్మ కడుపు నుండి వివక్షతకు గురవడం దారుణమని, సమాజంలో ప్రతి ఒక్కరూ లింగ వివక్షతకు వ్యతిరేకంగా కృషి చేయాలని తెలిపారు.భ్రూణ హత్యల కారణంగా స్త్రీల సంఖ్య వేగంగా పడిపోతుందని, భ్రూణ హత్యల నివారణకు ప్రభుత్వం 1994 లో పీసీ పిఎన్ డీటీ యాక్ట్ తీసుకోచ్చిందని, దీని ప్రకారం లింగ నిర్ధారణ చేసిన గర్భస్రావాలు చేయించిన ఇరువర్గాలు శిక్షార్హులు అవుతారని అదనపు కలెక్టర్ తెలిపారు.మొదటిసారి తప్పుకు 3 సంవత్సరాల జైలు, 10వేలు జరిమానా, రెండవసారి తప్పు చేస్తే 5 సంవత్సరాల జైలు,50 వేలు జరిమాన విధించే అవకాశముందన్నారు.అమ్మ కడుపులో ఉన్న ఆడపిల్లలను సంరక్షించాలని, పురుషులతో సమానంగా మహిళలను సైతం పెంచాలని అవగాహన కల్పించాలని ప్రతి ఆడపిల్లకు తప్పనిసరిగా విద్య అందించాలని అదన పు కలెక్టర్ తెలిపారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, విధ్య మహిళకు విలువైన ఆస్తి అన్నా రు. బాల్య వివాహాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని,బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నివారించాలని అన్నారు.మానసిక ఒత్తిడికి లోనైన వారి సహాయార్థం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసిందని, మానసికంగా ఆందోళన చెందుతున్న వ్యక్తులు 144617 నెంబర్ ఫోన్ చేస్తే వారికి సరైన కౌన్సిలింగ్ సలహాలు అందించి వారిని సంరక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. పిల్లల సంరక్షణ, పునరావాసం కోసం 1098, వృద్ధులకు సేవలు అందించడం కోసం 1456, దివ్యాంగుల కోసం 11326, స్వీప్ ప్రోగ్రామ్ కోసం 1950, సైబర్ క్రైమ్ బాధితుల కోసం 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఈ నెంబర్లను ప్రజలకు అవగహాన కల్పించాలని సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళ సాధికారత కో ఆర్డినేటర్ దయ అరుణ, డిప్యూటి డిఎంహెచ్ఓ కృపాబాయ్, డిసిపివో ఫర్విన్, పెద్దపల్లి సిడిపివో కవిత, రామగుండం సిడిపివో జి.స్వరూపరాణి, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం లు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి భవన్‌లో ఐఎన్‌టీయూసీ సమావేశం..

గోదావరిఖని, మార్చి 28, (జనంసాక్షి): హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సింగరేణి సీ అండ్ ఎండీ బలరాంనాయక్ పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా సెంట్రల్ కమిటీ నాయకులు, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు పాల్గొని సింగరేణి వ్యాప్తంగా ఉన్న సమస్యలను బలరాం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కార్మికుల సొంత ఇంటికల, పెర్క్స్ మీద ఇన్‌కమ్ టాక్స్ రద్దు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వంటి వాటిపై దృష్టి సారించాలని కోరారు.అంతే కాకుండా కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం కృషి చేసి సింగరేణి వ్యాప్తంగా నూతన ఉద్యోగాల కల్పన కోసం కృషి చేయాలని కోరారు.వీటికి సీఎండీ సానుకూలంగా స్పందించి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను అత్యధిక ఉత్పత్తి సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంతో సెంట్రల్ సీనియర్ నాయకులు, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు పి.ధర్మపురి, నర్సింహారెడ్డి, వికాస్ పాల్గొన్నారు.

హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గోస్కుల శ్రీనివాస్

హుజూరాబాద్, మార్చి 27 (జనంసాక్షి):

న్యాయవాదుల సంఘంకు గురు వారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా గోస్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా బండి రమేష్,, ప్రధాన కార్యదర్శి గా మట్టెల తిరుపతి , లైబ్రరీ సెక్రటరీ అప్పని రాజు, కోశాధికారి గా ఎం దివ్య,సీనియర్ ఎక్సిక్యూటివ్ మెంబర్ గా పులుగు లింగారెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కె.భగవాన్ రెడ్డి, సికె జేమ్స్,ఎన్. సత్యనారాయణలు తెలిపారు. మొత్తం 115 మంది ఓటర్లకు గానూ 113 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి పోటీ చేసిన గోస్కుల శ్రీనివాస్ కు 71ఓట్లు, యతిపతి అరున్ కుమార్ కు 41ఓట్లు వచ్చాయి, కాగా ఒక ఓటు చెల్లకుండా పోయింది.. ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసిన బండి రమేష్ కు59 ఓట్లు బోనగిరి కుమారస్వామి కి 52 ఓట్లు రాగా 2 ఓట్లు చెల్లలేదు, ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన మట్టెల తిరుపతి కి 64 ఓట్లు,ఎర్రోళ్ల రమేష్ కు 45 ఓట్లు రాగా 4 ఓట్లు చెల్లకుండా పోయాయి. కోశాధికారి పదవికి పోటీచేసిన ఎం దివ్య కు 66 ఓట్లు రాగా, సిహెచ్ భానుకిరణ్ కు 44 ఓట్లు రాగా 3 ఓట్లు చెల్లకుండా పోయాయి. లైబ్రేరియన్ పదవికి పోటీచేసిన అప్పని రాజు కు 56 ఓట్లు, బత్తుల తిరుపతి కి 54 ఓట్లు రాగా 3 ఓట్లు చెల్లకుండా పోయాయి, సీనియర్ ఎక్సిక్యూటివ్ సభ్యులుగా పోటీచేసిన పులుగు లింగారెడ్డికి 65 ఓట్లు, అందె వెంకటేశ్వర రావు కు 48 ఓట్లు వచ్చాయి. కాగా సహాయ కార్యదర్శి గా పి.జ్యోత్న దేవి, స్పార్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ గా కల్వల సౌమిత్ర, జూనియర్ ఎక్సిక్యూటివ్ మెంబర్ గా కె.సరిత, మహిళా సభ్యురాలు గా ముశం మౌనిక గతం లోనే ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.

కరీంనగర్ టికెట్ బ్రాహ్మణులకు కేటాయించాలి

సీనియర్ నేత మృత్యుంజయం అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలి ● కాంగ్రెస్ అధిష్టానానికి అఖిల బ్రాహ్మణ సంఘం డిమాండ్

కరీంనగర్ బ్యూరో, మార్చ్ 28 (జనంసాక్షి) : రానున్న లోక సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాల్లో బ్రాహ్మణులకు ఒక స్థానాన్ని కేటాయించాలని అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించని కరీంనగర్ పార్లమెంటు స్థానాన్ని బ్రాహ్మణులకే కేటాయించాలని కాంగ్రెస్ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేసింది. గురువారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశం ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం ఆమోదించింది. బ్రాహ్మణ కుటుంబాలు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి వెన్నదన్నుగా ఉంటూ, ప్రతి ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతు నిస్తూ వస్తున్న విషయాన్ని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కస్సా భూమేశ్వర రావు, పురం ప్రేమ్ చందర్ రావు గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు బ్రాహ్మణుల పట్ల చిన్నచూపు చూస్తూ వారికి రాజకీయ అవకాశాలు లేకుండా చేస్తున్నాయని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ఎక్కువగా ఉన్నదని కనుక చట్టసభల్లో వారికి అవకాశం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు.

మృత్యుంజయంకు టికెట్ కేటాయించాలి

ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించని కరీంనగర్ పార్లమెంటు స్థానం నుండి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సును కోరుకునే మాజీ శాసనస భ్యులు కటకం మృత్యుంజయంకు టికెట్ కేటాయించాలని వారు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షునిగా, కరీంనగర్ శాసనసభ్యునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మృత్యుంజయంకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే ఆయనను గెలిపించే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న మృత్యుంజయం ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ ఎదుగుదలకు ఎంతో దోహదం చేశారన్నారు. ఇలాంటి నాయకునికి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ టికెట్ ఇవ్వడం వల్ల బ్రాహ్మణ కులానికే కాకుండా, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే వ్యక్తిని ఎంపిక చేసిన వారు అవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణులను విశ్వసించి, బ్రాహ్మణ జాతిని గౌరవించే విధంగా నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అఖిల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కస్సా భూమేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు నేదునూరి వామన్ రావు, ప్రధాన కార్యదర్శి పురం ప్రేమ్ చందర్ రావు, ఉపాధ్యక్షులు జీవి రంగారావు, బండపల్లి ఉపేందర్ శర్మ, యోగ మాస్టర్ సంపత్ కుమార్, డాక్టర్ దీపక్ బాబు, మూగ హరిశంకర్ శర్మ, నాయకులు బొమ్మన రాధాకిషన్ రావు, బొప్పరాజు అశోక్ రావు, మూగ నాగన్న, రాజు, జీవి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడిపై కండక్టర్ దురుసు ప్రవర్తన

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనంసాక్షి): సిరిసిల్ల బస్ డిపో కండక్టర్ ప్రయణికుని చేయి వేసుకున్న ఘటన గురువారం వే ములవాడ బస్ స్టాండ్ లో చోటు చేసుకుంది. ప్రయా ణికుడు సాయి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి వేములవాడకు సిరిసిల్ల డిపోబస్‌లో ప్రయాణిం చ్‌నని టికెట్ కోసం రూ 100 ఇచ్చి టికెట్ తీసుకు న్నాడ న్నారు.మిగితా చిల్లర అడగ్గా దిగే సమయంలో ఇస్తా అని చెప్పిన కండక్టర్ గమ్యస్థానం వచ్చాక రావాల్సిన డబ్బులు అడుగగా కండక్టర్ దురుసుగా మాట్లాడుతూ తన ఫోన్ ను కిటికీ నుండి కింద పడేసి కలర్ పట్టుకొని కొట్టడంతో తోటి ప్రయాణికులు ఆపే ప్రయత్నం చేశారన్నారు. నీ ఇష్టం వున్నా చోట పిర్యాదు చేసుకో అంటూ బెదిరించాడన్నారు.కండక్టర్ పై వేములవాడ డిపో మేనేజర్ మురళీకృష్ణకు ప్రయాణికుడు సాయి పిర్యాదు చేయగా,విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

భారత సరిహద్దులు పూర్తి సురక్షితం

రాజకీయ ప్రయాణంలో పలు విశేషాలను పంచుకున్నారు. భారత్-చైనా సరిహద్దు అంశంలో విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. తాను ఎన్నడూ ఇబ్బందికరంగా భావించలేద ్నారు. 'దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, నేను చేయగలిగినదంతా వారికి (విపక్షాలకు) చెబుతాను. కానీ, రక్షణరంగంలో మాత్రం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన విషయాలు ఎన్నో ఉంటాయి. వాటిని బహిరంగంగా చెప్పలేం. మన సైన్యం, భద్రతా దళాలపై విశ్వాసం ఉండాలి. రక్షణ మంత్రిగా ఐదేళ్లు, అంతకుముందు హోం మంత్రిగా ఉన్నాను. నేను చూసిన, అర్థమైన, అంచనా వేసిన ఆధారంగా.. మన దేశం, దేశ సరిహద్దులు పూర్తిగా సురక్షితమని హామీ ఇవ్వగలను' అని రక్షణమంత్రి రామ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.'సాయుధ బలగాల్లో యువతరం ఉండాలన్న వాదనను ప్రతిఒక్కరూ అంగీకరిస్తారు. మన జవాన్ల సరాసరి వయసు 30-50 ఏళ్లు. 18-20ఏళ్ల వయసులో అగ్నివీరులుగా చేరితే.. వారి పోరాట స్ఫూర్తి కొంచెం ఎక్కువగా ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇది సాంకేతిక యుగమని, దేశ యువత కూడా ఈ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. అగ్నివీర్ పథకం ద్వారా అటువంటి వారిని సాయుధ బలగాల్లో తీసుకుంటున్నారని అన్నారు. వారి భవిష్యత్తుపై ఈ పథకం ఎలాంటి ప్రభావం చూపదని, ఇందుకోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందన్నారు.

ట్రూడో నోట.. మళ్లీ అదే పాట

కేసులో దిల్లీ ప్రమేయాన్ని తేలిగ్గా తీసుకోలేమంటూ వ్యాఖ్యలు చేశారు .కెనడాకు చెందిన కేబుల్ పబ్లిక్ అఫైర్స్ మీడియా ఛానల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ట్రూడో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్ సహకారంపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. "కెనడా గడ్డపై మన పౌరుడి హత్య జరగడం అత్యంత తీవ్రమైన అంశం. ఇందులో భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని విశ్వసనీయ ఆరోపణలు వచ్చాయి. దీన్ని మేం తేలిగ్గా కొట్టిపారేయలేం. విదేశీ ప్రభుత్వాల చట్టవిరుద్ధమైన చర్యల నుంచి కెనడా పౌరులను కాపాడుకునే బాధ్యత మాపై ఉంది. అందుకే దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం" అంటూ మళ్లీ పాత పాటే పాడారు."ఈ కేసులో కెనడా ప్రభుత్వం తగిన దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటన ఎలా జరిగిందన్నది మరింత లోతుగా తెలుసుకునే విషయమై.. భారత ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేసేందుకు మేం ఎదురుచూస్తున్నాం. మా పౌరులు ఏ అంతర్జాతీయ శక్తుల జోక్యానికీ గురికాకుండా చూసుకోవడం మా కర్తవ్యం" అని వ్యాఖ్యానించారు.గతేడాది జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. ఆయన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేస

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
29 మార్చి 2024
తెలంగాణ

జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

నల్గొండ బ్యూరో, మార్చ్ 28 (జనంసాక్షి): యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను నల్గొండ జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. ఈ యసంగిలో 5 లక్షల మె. టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేసినట్లు ఆమె తెలిపారు. గురువారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొల్లగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ వరి కోతలు పూర్తయిన ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు . వేసవిని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ఇబ్బందులు కలగకుండా , అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించామని, ముఖ్యంగా తాగునీరు, ఉండేందుకు నీడతో పాటు, ఆశ ,అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సైతం సిద్ధంగా ఉంచడమే కాకుండా ఇతర సదుపాయాలన్నింటిని కల్పించినట్లు ఆమె వెల్లడించారు. కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వేసవిలో తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటల పై రైతులు దృష్టి సారించాలని, ఆరుతడి పంటలు వేసుకున్నట్లయితే ఎలాంటి నష్టం రాదని, అంతే కాకుండా దిగుబడి సైతం ఎక్కువగా వస్తుందని ,మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. లెమన్ గ్రాస్, వాణిజ్యపరమైన రెడ్ చిల్లి ,ఎల్లో చిల్లి వంటి ప్రత్యేకమైన పంటలు పండించడం ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని, ఇజ్రాయిల్ లాంటి ఎడారి దేశంలో 10, 15 రకాల పంటలు పండిస్తున్నారని, ఒకే పంట పై ఆధారపడకుండా వివిధ రకాల పంటలు పండించడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి సి ఓ ఆర్. కిరణ్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఓ నాగిరెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి శ్రీకాంత్, తహసిల్దారు శ్రీనివాస్ తో పాటు, ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జి అనంత రెడ్డి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవు

ఎస్పీ చందన దీప్తి..

నల్లగొండ బ్యూరో, మార్చి, 29 (జనంసాక్షి) సో షల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియా లో విద్వేషకర, తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫోటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొ ట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం కే సులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు విద్వేషకర పోస్టులు, చేసిన షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

రబీ ధాన్య సేకరణ కార్యాచరణ పై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష

ఖమ్మం బ్యూరో, మార్చి 28 (జనంసాక్షి): ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 1 లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో రబీ ధాన్య సేకరణ కార్యాచరణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 151 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు,ఇట్టి కేంద్రాలు ఏప్రిల్ 1 నుండి అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. జిల్లాలో రబీలో 171357 మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు రానున్నట్లు అంచనా వుందని అన్నారు. ఐకెపి ద్వారా 28, పిఏసిఎస్ ద్వారా 96, డిసిఎమ్ఎస్ ద్వారా 27 ధాన్య కొనుగోలు కేంద్రాలు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. గన్ని బ్యాగులు, తూకం, తేమ యంత్రాలు, ప్యాడీ క్లినర్లు కేంద్రాలకు అందజేయాలన్నారు. కేంద్రాల బాధ్యులకు శిక్షణ నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతున్న కేంద్రాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. సెక్టార్ల వారిగా ధాన్య రవాణాకు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను సిద్ధం చేయాలన్నారు. మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, సంబంధిత వారితో సమావేశాలు చేపట్టాలన్నారు. కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీడ, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రకారం తేమ శాతం వుండేలా, తాల్ లేకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి, కనీస మద్దతు ధర పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, డిఆర్డీఓ సన్యాసయ్య, ఆర్టీవో ఆఫ్రీన్, డిఎం మార్కుఫెడ్ సునీత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ చెల్లింపు లక్ష్యాన్ని ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలి

కలెక్టర్ హరిచందన..

నలగొండ బ్యూరో, మార్చ్ 28, (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2023- 24 వానకాలం కష్టం మిల్లింగ్ రైసు (సి ఎం ఆర్) చెల్లింపు లక్ష్యాన్ని ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రైస్ మిల్లర్లను కోరారు. గురువారం ఆమె మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2023- 24 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ ప్రతిరోజు 4000 మెట్రిక్ టన్నులు ఇవ్వాల్సి ఉండగా, మిల్లర్లు 50 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని, అలాకాకుండా తక్షణమే సి ఎం ఆర్ ను 100 శాతానికి పెంచాలని అన్నారు. ఇంకా 1,86,000 మె. టన్నుల సిఎంఆర్ ఇవ్వాల్సిందని తెలిపారు. రైస్ మిల్లర్లు సాధ్యమైనంత త్వరగా ఈ సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేస్తే ఈ సీజన్లో రానున్న రైస్ ను నిలువ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఈ విషయమై డిప్యూటీ తాసిల్దార్లు మిల్లుల వారిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో మిల్లర్లు వారి సిఎంఆర్ చెల్లింపు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం తీసుకోవాలని, ప్రత్యేకించి సన్నధాన్యం కొనడంలో రేట్లు పెంచడం లేదా తగ్గించడం చేయవద్దని కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పద్మశ్రీ రైస్ మిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించి సీఎంఆర్ ను పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, మిర్యాలగూడ ఆర్డిఓ శ్రీనివాస్ రావు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నల్గొండ అధ్యక్షులు నారాయణ ,పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్రచారంపై నిఘా పెంచాలి

సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ప్రారంభం

ముందస్తు అనుమతులు తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్టి నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ నందు సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్ట్రాగామ్, వాట్సప్, యూ ట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సోషల్ మీడియా ఐటమ్స్ పై ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు పొందాలని సూచించారు. ఫిర్యాదుల కేంద్రం నుంచి యంత్రాంగం ఇంటర్నెట్ బేస్డ్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచారాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డీపీఆర్ఓ రమేష్ కుమార్, డిఈ మల్లేశం, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మార్చి28(జనంసాక్షి) : ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భూ రక్షణా బృందాలతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి జాబితాను తగుచర్యల నిమిత్తం భూ రక్షణా బృందాలకు అందజేసినట్లు, వాటిపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో స్థలాల వారిగా అధికారులు చేపట్టిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. వైఎస్సార్ కాలనీలో ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన అసైన్డ్ భూమిపై సర్వే చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఎన్ని ప్లాట్లు ఉన్నవి, ఎన్ని ప్లాట్లలో నిర్మాణాలు ఉన్నవి, ఎన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నది తనిఖీలు చేయాలన్నారు. ప్లాట్ల విషయమై ఆధారాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివాసం లేని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

కారేపల్లి , మార్చి28(జనంసాక్షి) ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని కారేపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 X7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం,నగదు సరఫరా కాకుండా పటిష్ఠ నిఘా

అంతర్ రాష్ట్ర, సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారుల పరస్పర సమన్వయ సమావేశం

వాడపల్లి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్.పి

నల్గొండ, మార్చి 28 (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర, సరిహద్దు జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు సంబంధిత ఇతర అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్ నందు పరస్పర సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం నందు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. సరిహద్దు ప్రాంతాల్లో ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఇరు రాష్ట్రాల పరస్పర సమాచారం పంచుకోవడం ద్వారా కట్టడి చేసేందుకు వీలు ఉంటుందని అన్నారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం, సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని ఎన్నికలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి నల్గొండ జిల్లాలో వాడ పల్లి సమీకృత చెక్ పోస్ట్,నాగార్జున సాగర్ సమీకృత చెక్ పోస్ట్,సాగర్ టెయిల్ పాండ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు,నగదు మద్యం పంపిణీ పై పటిష్ట నిఘా ఉంచినట్లు, సరిహద్దు జిల్లా అధికారులు కూడా చెక్ పోస్ట్ ల నగదు మద్యం సరఫరా కాకుండా నిఘా ఉంచాలని,సమాచారం అందితే వెంటనే తెలియ చేయాలని అన్నారు. అనంతరం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన సమీకృత చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్,ఎస్.పి తనిఖీ చేశారు. ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం,నగదు సరఫరా కాకుండా పటిష్ఠ నిఘా పెడుతూ తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి.లు ఆయా శాఖల అధికారులు,సిబ్బందికి సూచించారు.

మద్యం, నాటుసారా, గంజాయి దిగుమతికి అడ్డుకట్ట వేయాలి..

- సరిహద్దు రాష్ట్రాల అధికారులతో సమీక్షా సమావేశం
- ఉమ్మడి జిల్లా ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్ జనార్ధనరెడ్డి

బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్పీడీలోని మయూరి క్లబ్లో జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో మద్యం, నాటుసారా, గంజాయి దిగుమతికి అడ్డుకట్ట వేయాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్ రాష్ట్రాల ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. తెలంగాణకు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి మద్యం, నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా కాకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఆబ్కారీ డిప్యూటీ కమీషనర్ జనార్ధనరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వద్ద అధికారులతో కలిసి చెకోపోస్టులు ఏర్పాటు చేసి ఉమ్మడిగా దాడులు నిర్వహించి, ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎన్నికల దృష్ట్యా పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మద్యం, గంజాయి, నాటుసారా తరలించకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించుకుంటూ ఉమ్మడిగా దాడులు నిర్వహించి వీటిని అరికట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ గణేష్, ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్యచంద్రరావు, ఏలూరు, సుక్మా, బీజాపూర్, కొత్తగూడెం జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు రామకృష్ణ, గజేందర్, రాథోడ్, రాహుల్, కరంచంద్లతో పాటు భద్రాచలం సీఐరహీమున్నీసాబేగం, కొత్తగూడెం డీటీఎఫ్ సీఐ సాంబమూర్తి, జంగారెడ్డిగూడెం, చింతలపూడి ఎస్ఈబీ సీఐలు పట్టాభి, ప్రసాద్, ఎస్సైలు అల్లూరి సీతారామరాజ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

ఖమ్మం టౌన్ ,మార్చి 28 (జనంసాక్షి): రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో నిర్వహించిన ఎ.ఎల్.ఎమ్.టి. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను సీఈఓ కార్యాలయపు వెబ్ సైట్ నందు ఉన్న పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన వివరాలను ఎన్ఐసి ద్వారా పొందుపరిచి పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాలయ సిబ్బందితో సహా తమ వివరాలను పొందుపరిచే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేనని కలెక్టర్ స్పష్టం చేసారు. మే 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకుంటామన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజురు చేయడం జరుగుతుందన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కొత్తగూడెం ఆర్.డి.ఓ లు గణేష్, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

ఖమ్మం అర్బన్,మార్చి28(జనంసాక్షి) అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసుల సమిష్టి కృషి, సమాచార మార్పిడితో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏలూరు ఎస్పీ డి.మేరి ప్రశాంతి అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాలో అక్రమ రవాణా, చట్ట వ్యతిరేక కార్యకాలాపాలకు కట్టడి చేసేం దుకు చేపట్టిన చర్యలలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం, ఏలూరు జిల్లాల పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏలూరు ఎస్పీ మేరి ప్రశాంతి, ఖమ్మం అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, కల్లూరు ఏసీపీ రఘు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, జంగారెడ్డి గూడెం డిఎస్పీ రవిచందర్, న్యూజివీడు డిఎస్పీ లక్ష్మయ్య, సరిహద్దు పోలీస్ స్టేషన్ల సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు. సమావేశంలో పోలీస్ అధికారులు మాట్లాడుతూ అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు అక్రమ మద్యం, నగదు సరఫ రాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలన్నారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించారు. రౌడీ షీటర్లు,గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్లను ఏ

ఏప్రిల్ 1 నుంచి టయోటా కార్ల ధరల పెంపు

దిల్లీ మార్చి 28 (జనం సాక్షి):

ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్ల ధరలను పెంచనుంది. ఎంపిక చేసిన మోడళ్లపై 1 శాతం వరకు ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. ముడి సరకుల ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన కారణంగా ఈ పెంపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వస్తాయని కంపెనీ ప్రకటించింది. దేశీయంగా టయోటా కంపెనీ గ్లాంజా వంటి హ్యాచ్‌బ్యాక్‌ల మొదలు ఫార్చ్యూనర్ వంటి ఎస్‌యూవీల వరకు వివిధ రకాల కార్లను విక్రయిస్తోంది. టయోటా జనవరిలో ఒకసారి ధరల పెంపు చేపట్టింది. ఈ ఏడాది ధరలు పెంచడం రెండోసారి. మరోవైపు కార్ల తయారీ సంస్థ హోండా కూడా వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ధరల పెంచుతున్నట్లు ప్రకటించింది.

భారీ లాభాల్లో సూచీలు

సెన్సెక్స్ 655, నిఫ్టీ 203

ముంబయి మార్చి 28 (జనం సాక్షి):

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండో రోజూ సూచీలు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు..ఐటీ, బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు దూసుకెళ్లాయి. ఓ దశలో సరికొత్త రికార్డులను తిరగరాస్తాయనుకున్న సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1100 పాయింట్ల లాభాల్లోకి వెళ్లినప్పటికీ.. తర్వాత 655 పాయింట్లతో సరిపెట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 73,149.34 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఓ దశలో 74,190 పాయింట్లకు చేరుకున్న సెన్సెక్స్.. చివరికి 655 పాయింట్ల లాభంతో 73,651.35 వద్ద ముగిసింది. నిఫ్టీ 203.25 పాయింట్ల లాభంతో 22,326.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.40గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా రాణించాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐటీసీ షేర్లు స్వల్ప

నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 86.70 డాలర్లు, బంగారం ఔన్సు 2,218 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

లాభాల పరుగుకు కారణమిదే..

నిన్నటి అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. డౌజోన్స్ 1.22 శాతం, ఎస్‌అండ్‌పీ 500.. 0.86 శాతం, నాస్‌డాక్ 0.51 శాతం చొప్పున లాభపడ్డాయి. ఇవాళ ఆసియా-పసిఫిక్ మార్కెట్లలో సానుకూలత కనిపించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా మార్కెట్లు భారీ లాభాల్లో ముగియడంతో మన మార్కెట్లలోనూ అదే ఉత్సాహం కనిపించింది. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లూ సూచీలకు కలిసొచ్చాయి. బుధవారం రూ.2,170 కోట్ల విలువైన షేర్లను వీరు కొనుగోలు చేసినట్లు డేటా చెబుతోంది. దేశీయ మదుపరులు రూ.1198 కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేశారు. గడిచిన రెండు నెలలుగా అమ్మకాలు చేపట్టిన విదేశీ మదుపరులు.. మార్చిలో కొనుగోళ్లకు ముందుకు రావడం గమనార్హం. దేశీయంగా స్థూల ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం అదుపులోకి రావడం, ఈక్విటీ మార్కెట్లు రాణిస్తుండడం వంటివి విదేశీ మదుపరులను ఆకర్షిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లూ సూచీల పరుగుకు కారణమయ్యాయి. ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టిన బ్యాంకులు/ ఆర్థిక సంస్థలు అధిక మొత్తంలో ప్రొవిజన్లు పక్కన పెట్టాలని డిసెంబర్‌లో ఆర్‌బీఐ నిబంధనలు తీసుకొచ్చింది. తాజాగా ఆ నిబంధనలను సడలించడంతో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు రాణించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2 శాతం మేర లాభపడింది.

కోటక్ చేతికి సొనాటా ఫైనాన్స్: ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ కోటక్ మహీంద్రా ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీ సొనాటా ఫైనాన్స్‌ను కొనుగోలు చేసింది. రూ.537 కోట్లకు కొనుగోలు చేసినట్లు కోటక్ బ్యాంక్ తన రెగ్యులేటరీలో పేర్కొంది. సొనాటాకు 10 రాష్ట్రాల్లో 549 బ్రాంచిలు ఉన్నాయి. ఈ కొనుగోలుతో సొనాటా పూర్తిగా కోటక్ మహీంద్రా అనుబంధ సంస్థగా కొనసాగనుంది.

గూగుల్ కృత్రిమ మేధ నిపుణులకు జుకర్‌బర్గ్ గాలం?

వాషింగ్టన్ మార్చి 28 (జనం సాక్షి):

కృత్రిమ మేధ టెక్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ టెక్నాలజీకి ఉండే ఆదరణ అంతాఇంతా కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. సర్వం ఏఐమయమౌతుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీంతో టెక్ కంపెనీలన్నీ అప్రమత్తమయ్యాయి. ఏఐ ఆధారిత ఉత్పత్తుల రూపకల్పనకు సిద్ధమయ్యాయి. డిమాండ్‌కు తగిన స్థాయిలో నిపుణుల సరఫరా లేకపోవటం తలనొప్పిగా మారింది. ఈనేపథ్యంలో ఇతర కంపెనీల్లోని ప్రొఫెషనల్స్‌కు గాలం వేస్తున్నాయి. తాజాగా ఫేస్‌బుక్, వాట్సప్ మాతృసంస్థ మెటా సైతం ఇతర కంపెనీల్లోని ఏఐ నిపుణులను ఆకర్షించే పనిలో పడిందని వార్తలు వస్తున్నాయి. స్వయంగా కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ పలువురికి వ్యక్తిగతంగా ఈమెయిల్స్ పంపుతున్నట్లు సమాచారం. గూగుల్‌లో కృత్రిమ మేధ విభాగం డీప్‌మైండ్‌లో పనిచేస్తున్న కీలక ప్రొఫెషనల్స్‌ను సైతం ఆయన సంప్రదించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండానే వేతనం, ఇతరత్రా ప్రోత్సాహకాలపై ఆయన వారికి హామీ ఇస్తున్నట్లు చెప్పారు. మెటా తమ ఏఐ కార్యకలాపాలను ముమ్మరం చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. తమ ప్లాట్‌ఫామ్‌లో వీడియో రికమండేషన్లను పూర్తిగా ఏఐతో అనుసంధానం చేయాలనుకుంటున్నట్లు చెప్పాయి. కేవలం రీల్స్ మాత్రమే కాకుండా మొత్తం వీడియోలకు ఒకే ఏఐ మోడల్‌ను తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నట్లు ఇటీవల ఫేస్‌బుక్ హెడ్ టామ్ అలిసన్ వెల్లడించారు. దీనికే రికమండేషన్ వ్యవస్థను సైతం అనుసంధానిస్తామని తెలిపారు. తద్వారా యూజర్ల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్‌ను అందించడంతో పాటు ప్లాట్‌ఫామ్ స్పందన సైతం మెరుగవుతుందని వివరించారు. ఇప్పటికే రీల్స్, గ్రూప్స్, ఫీడ్ వంటి ఫీచర్ల కోసం మెటా వివిధ రకాల ఏఐ మోడల్స్‌ను ఉపయోగిస్తోంది. వీటన్నింటిలో రికమండేషన్లను ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావడంలో భాగంగా ఇటీవల అత్యాధునిక ఏఐ మోడల్స్‌ను పరీక్షిస్తోంది. కానీ, మెటాను కంప్యూటర్ చిప్‌ల కొరత వేధిస్తోంది. 2023లో 4.5 బిలియన్ డాలర్లు వెచ్చించి ఎన్వీడియా నుంచి హెచ్100 చిప్‌లను కొనుగోలు చేసింది. ఇటీవల బీ200 చిప్ విడుదలైన నేపథ్యంలో వీటినీ సమకూర్చుకునే యత్నాల్లో ఉంది.

మ్యూచువల్ ఫండ్స్‌లో మదుపు చేస్తున్నారా..?

రీకేవైసీకి మార్చి 31 డెడ్‌లైన్!

మార్చి 28 (జనం సాక్షి)

మ్యూచువల్ ఫండ్‌లో మదుపు చేస్తున్నారా? అయితే, రీకేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి) చేయడం తప్పనిసరి. ఎవరైతే అధికారిక ధ్రువీకరణ పత్రాలతో గతంలో కేవైసీ చేయలేదో వారంతా తిరిగి వివరాలు సమర్పించాలని 'రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్, కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, కెఫిన్ టెక్..ఫండ్ పంపిణీదారులకు సందేశాలు పంపుతున్నాయి. దీనికి 2024 మార్చి 31ని గడువుగా విధించాయి.

ఏయే పత్రాలు..

కేవైసీ/రీకేవైసీ నిబంధనలు పూర్తి చేసేందుకు ఖాతాదారులు గుర్తింపు, చిరునామా ధ్రువీకరణలు, ఆదాయం వివరాలు, ఫొటో, మొబైల్ నెంబరు అందించాలి. పాన్, ఆధార్, ఓటర్ ఐడీ, ఎంఎన్ఆర్ఈజీఏ కార్డు, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్‌ను అధికారిక పత్రాలుగా ఆర్‌టీఏలు పేర్కొన్నాయి. మ్యూచువల్ ఫండ్లలో మదుపు ప్రారంభించినప్పుడు విద్యుత్, గ్యాస్ బిల్లులు, బ్యాంకు ఖాతాలు సమర్పించి కేవైసీ నిబంధనలు పూర్తి చేసిన వారు.. మరోసారి తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంది. లేదంటే మార్చి 31 నుంచి కొత్త పెట్టుబడులను అనుమతించబోరు. రిడెమ్షన్‌లు సైతం ఆగిపోతాయి.

భాజపాలో చేరిన భారత సంపన్న మహిళ

అదే బాటలో సీనియర్ ఎంపీ

దిల్లీ మార్చి 28 (జనం సాక్షి):

సార్వత్రిక ఎన్నికల ముంగిట భారతదేశపు సంపన్న మహిళ, హరియాణా మాజీ మంత్రి సావిత్రి జిందాల్ కాంగ్రెస్‌ను వీడి భాజపాలో చేరారు. హస్తం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె.. గురువారం సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొన్నారు. ఆమె తనయుడు, ప్రముఖ వ్యాపారవేత్త నవీన్ జిందాల్ కాంగ్రెస్‌ను వీడి, భాజపాలో చేరిన రోజుల వ్యవధిలోనే సావిత్రి కూడా అదే పార్టీలో చేరారు. కుటుంబ సభ్యుల సలహా మేరకు తాను పార్టీ మారుతున్నట్లు ప్రకటించిన ఆమె.. గత పదేళ్లుగా ఆదరాభిమానాలు చూపించిన హిస్సార్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. భూపేంద్ర సింగ్ హుడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆమె మంత్రిగా పని చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి కమల్ గుప్త చేతిలో పరాజయం పాలయ్యారు. ఫోర్బ్స్ తాజా సంపన్నుల జాబితా ప్రకారం.. సావిత్రి జిందాల్ (దివంగత పారిశ్రామిక వేత్త, మాజీ మంత్రి ఓపీ జిందాల్ సతీమణి)కి 29.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. భారత దేశంలో అత్యంత సంపన్న మహిళ ఆమెనే.

బీజేడీకి షాక్.. భాజపా గూటికి భర్తృహరి

సార్వత్రిక ఎన్నికల ముంగిట ఒడిశాలో అధికార బిజు జనతాదళ్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. కటక్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎంపీగా ఎన్నికైన భర్తృహరి మెహతాబ్ భాజపాలో చేరారు. రాష్ట్రానికి చెందిన ప్రముఖ నేతల సమక్షంలో కాషాయ కండువా కప్పుకొన్నారు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో భాజపా ఆయనకు టికెట్ కేటాయించే అవకాశముంది. 2019 ఎన్నికల్లో భాజపా నుంచి బరిలోకి దిగిన ప్రకాశ్ మిశ్రాను.. మెహతాబ్ భారీ మెజార్టీతో ఓడించారు. 1998లో తొలిసారి ఎంపీగా ఎన్నికైన మెహతాబ్.. 1999, 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లో వరుసగా విజయాలు సాధించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఉత్తమ చర్చ చేసినందుకు గుర్తింపుగా 2017 నుంచి 2020 వరకు నాలుగేళ్ల పాటు ఆయనకు 'సంసద్ రత్న' అవార్డు వరించింది. బీజేడీలో అసురశక్తులు పెరిగిపోయాయని, అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించాలన్న ధ్యేయంతో ఏర్పడిన ఆ పార్టీ విలువలకు సమాధి కట్టిందన్న భర్తృహరి వ్యాఖ్యలు బీజేడీలో ఇటీవల చర్చనీయాంశమయ్యాయి. అంతలోనే ఆయన పార్టీ మారడం గమనార్హం.

భారత్ ప్రమేయాన్ని కొట్టిపారేయలేం

నిజ్జర్ హత్యపై ట్రూడో మళ్లీ అదే పాట..!

ఒట్టావా మార్చి 28 (జనం సాక్షి):

ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు నేపథ్యంలో భారత్, కెనడా మధ్య దౌత్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలో భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసు దర్యాప్తుపై తాజాగా స్పందించిన ట్రూడో.. మరోసారి భారత్‌పై నోరుపారేసుకున్నారు. ఈ దర్యాప్తులో భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామన్న ఆయన.. కేసులో దిల్లీ ప్రమేయాన్ని తేలిగ్గా తీసుకోలేమంటూ వ్యాఖ్యలు చేశారు. కెనడాకు చెందిన కేబుల్ పబ్లిక్ అఫైర్స్ మీడియా ఛానల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ట్రూడో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్ సహకారంపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. "కెనడా గడ్డపై మన పౌరుడి

హత్య జరగడం అత్యంత తీవ్రమైన అంశం. ఇందులో భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని విశ్వసనీయ ఆరోపణలు వచ్చాయి. దీన్ని మేం తేలిగ్గా కొట్టిపారేయలేం. విదేశీ ప్రభుత్వాల చట్టవిరుద్ధమైన చర్యల నుంచి కెనడా పౌరులను కాపాడుకునే బాధ్యత మాపై ఉంది. అందుకే దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం" అంటూ మళ్లీ పాత పాటే పాడారు. ఈ కేసులో కెనడా ప్రభుత్వం తగిన దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటన ఎలా జరిగిందన్నది మరింత లోతుగా తెలుసుకునే విషయమై.. భారత ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేసేందుకు మేం ఎదురుచూస్తున్నాం. మా పౌరులు ఏ అంతర్జాతీయ శక్తుల జోక్యానికీ గురికాకుండా చూసుకోవడం మా కర్తవ్యం" అని వ్యాఖ్యానించారు. గతేడాది జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. ఆయన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని భారత్ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది.

భారత సంతతి డాక్టర్‌కు 2 కోట్ల కోర్టు ఫీజు

సాయానికి ముందుకొచ్చిన మస్క్

వాషింగ్టన్ మార్చి 28 (జనం సాక్షి):

కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విజృంభిస్తున్న రోజులవి. ప్రపంచమంతా స్తంభించిపోయింది. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి కష్టాలను చూసి కెనడాలోని ఓ వైద్యురాలు అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. దీంతో ఆమె తీవ్ర విమర్శలపాలయ్యారు. వైద్యవర్గాలు సైతం ఆమెను తప్పుబట్టాయి. కోర్టులో దావా వేశాయి. ఫలితంగా ఇప్పుడామె ఆ ఫీజులు భరించలేక నిధులను సమీకరించాల్సిన దుస్థితి తలెత్తింది. ఆమెకు బిలియనీర్ ఎలాన్ మస్క్ మద్దతుగా నిలిచారు. ఇంతకీ ఎవరామె? కరోనా వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా కెనడా ప్రభుత్వం 2020లో కఠిన లాక్‌డౌన్లు విధించింది. అనంతరం వ్యాక్సినేషన్‌ను తప్పనిసరి చేసింది. దీంతో సామాన్యులు ఇబ్బంది పడటంతో భారత సంతతి వైద్యురాలు కుల్విందర్ కౌర్ గిల్ ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించారు. ఎక్స్ వేదికగా ఆమె అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీంతో వైద్యవర్గాలు, మీడియా ఆమెపై కోర్టుకు వెళ్లాయి. దీన్ని సవాల్ చేసిన కుల్విందర్.. తనపై కావాలనే కుట్రపూరితంగా బురద జల్లుతున్నారని న్యాయస్థానంతో దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆమెను తప్పుబట్టింది. విమర్శకుల గళాన్ని ఆమె అణచివేసేలా ఉందంటూ దావాను కొట్టివేసింది. వారి లీగల్ ఖర్చులన్నీ కలిపి మూడు లక్షల కెనడా డాలర్లు (సుమారు రూ.1.85 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. దీనికి ఈ మార్చి 31 గడువుగా విధించింది. ఇప్పటి వరకు న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవడానికే తాను సంపాదించిందంతా ఖర్చయిపోయిందని కుల్విందర్ వాపోయారు. పైగా అప్పులు కూడా చేయాల్సి వచ్చిందని తెలిపారు. కోర్టు విధించిన జరిమానా చెల్లించడానికి ఆన్‌లైన్ వేదికగా నిధుల సమీకరణను ప్రారంభించారు. ఆమెకు దాతలు మద్దతుగా నిలిచారు. ఇప్పటి వరకు రెండు లక్షల కెనడా డాలర్లకు పైగా సమకూర్చారు. ఈ విషయం ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ దృష్టికి వెళ్లింది. వాక్ స్వాతంత్ర్యాన్ని రక్షించడంలో భాగంగా ఆమెకు సాయం చేస్తానని ముందుకొచ్చారు. మిగిలిన మొత్తాన్ని తాను అందజేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్లాట్‌ఫామ్‌పై

ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించిన కుల్విందర్‌కు వేధింపులు ఎదురవుతున్నాయని ఎక్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. పైగా తమ పాత యాజమాన్యం ఆమె అభిప్రాయాలను సెన్సార్ చేసిందని తెలిపింది. 'కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ ఆఫ్ ఓంటారియో' విచారణ, క్రమశిక్షణా చర్యల వల్ల ఆమె వృత్తిగత జీవితంపైనా ప్రతికూల ప్రభావం పడిందని చెప్పింది. ఈ నేపథ్యంలో మూడు లక్షల కెనడా డాలర్లు చెల్లించడానికి కావాల్సిన మిగిలిన సొమ్మును అందజేస్తామని హామీ ఇచ్చింది.

జాతీయం అంతర్జాతీయం

భారత్‌తో వాణిజ్యం.. మాట మార్చిన పాకిస్థాన్!

ఇస్లామాబాద్ మార్చి 28 (జనం సాక్షి):

భారత్‌తో వాణిజ్య సంబంధాలపై పాకిస్థాన్ మాట మార్చింది. వీటి పునరుద్ధరణ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని వారం క్రితం చెప్పిన దాయాది దేశం.. తమ విధానంలో ఎటువంటి మార్పు లేదని తాజాగా ప్రకటించింది. దానిని పునరుద్ధరించే ప్రణాళిక లేదని పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే. '2019లో జమ్మూ కశ్మీర్‌పై భారత్ నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ విషయంలో పాకిస్థాన్ వైఖరిలో ఎటువంటి మార్పు లేదు' అని పాకిస్థాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జహ్రా బలోచ్ పేర్కొన్నారు. పొరుగు దేశాలతో సంబంధాల పునరుద్ధరణపై అడిగిన ప్రశ్నకు ఇలా స్పందించారు. భారత్‌తో వాణిజ్య సంబంధాల పునరుద్ధరణ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని పాకిస్థాన్ నూతన విదేశాంగ మంత్రి ఇస్సాక్ దార్ ఇటీవల పేర్కొన్నారు. లండన్ పర్యటనలో భాగంగా మార్చి 23న స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. పొరుగు దేశాల పట్ల తమ వైఖరిలో మార్పు ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. తమ దేశ వ్యాపారవేత్తలు భారత్‌తో వ్యాపారాన్ని మళ్లీ కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇలా పేర్కొన్న కొన్ని రోజులకే.. అటువంటిది ఏమీ లేదంటూ పాక్ విదేశాంగ కార్యాలయం క్లారిటీ ఇవ్వడం గమనార్హం. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత భారత్‌తో వాణిజ్య సంబంధాలను పాక్ రద్దు చేసింది. భారత్ తన చర్యను ఉపసంహరించుకుంటేనే చర్చలు మొదలుపెడతామని షరతులు విధించింది. దీనికి భారత్ ఏమాత్రం తలొగ్గలేదు. ఇటీవల పాకిస్థాన్ రెండోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన షెహబాజ్ షరీఫ్ కూడా కశ్మీర్‌పై తన అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు.

నాటో దేశాలపై దాడి చేయం

ఎఫ్-16లను మాత్రం కూల్చివేస్తాం: పుతిన్

మాస్కో మార్చి 28 (జనం సాక్షి)

నాటో దేశాలపై రష్యా దాడి చేస్తుందనే వాదనను ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఖండించారు. కానీ, ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు ఎఫ్-16 యుద్ధ విమానాలను అందజేస్తే మాత్రం వాటిని కూల్చేస్తామని స్పష్టం చేశారు. బుధవారం టోర్జోక్ ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరాన్ని ఆయన సందర్శించారు. అక్కడి పైలట్లతో ముచ్చటించిన ఆయన కొద్దిసేపు సైనిక హెలీకాప్టర్‌లోని సిమ్యులేటర్‌లో కూర్చుని దాన్ని పరిశీలించారు. "1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి రష్యా వైపుగా విస్తరించింది. కానీ, నాటో దేశాలపై దూకుడుగా వ్యవహరించాలనే ఆలోచన మాకు లేదు. పోలండ్, చెక్ రిపబ్లిక్‌లపై రష్యా దాడి చేస్తుందని పశ్చిమ దేశాలు పిచ్చి వాదన చేస్తున్నాయి. వాషింగ్టన్‌తో మాస్కో సంబంధాలు ఇంతవరకూ దిగజారలేదు. ఒకవేళ ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా సైన్యాన్ని పంపినా, ఎఫ్-16లను ఇచ్చినా వాటిని కూల్చివేయడం ఖాయం. పొరుగు దేశాల నుంచి రష్యాను లక్ష్యంగా చేసుకున్నా.. అమెరికా కోసం ఆ దేశాలు మూల్యం చెల్లించుకోవాల్సిందే" అని పుతిన్ వెల్లడించారు. దాదాపు రెండేళ్ల నుంచి రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. మాస్కోతో పోరాటంలో ఎఫ్-16ల అవసరం ఉందని కీవ్ చెబుతోంది. పొరుగున ఉన్న బెల్జియం, డెన్మార్క్, నార్వే, నెదర్లాండ్స్ దేశాలు వాటిని తమకు అందజేయాలని కోరింది. ఎఫ్-16లను ఉక్రెయిన్‌కు ఇచ్చేందుకు అమెరికా అంగీకరించడంతో నెదర్లాండ్స్, డెన్మార్క్‌లు ముందుకొచ్చాయి. త్వరలో ఉక్రెయిన్ పైలట్లు శిక్షణ తీసుకోనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా తెలిపారు. ఈ నేపథ్యంలోనే పుతిన్ వ్యాఖ్యలు చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
29 మార్చి 2024
తెలంగాణ

రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర..

- బీజేపీతో ముఖ్యమంత్రి మ్యాచ్ ఫిక్సింగ్..
- ఢిల్లీ పెద్దలకు చేరుతున్న ముడుపులు..
- బాధల్లో ప్రజలు..హస్తిన చుట్టూ కాంగ్రెస్ నేతలు..
- ఓటుతోనే జాతీయ పార్టీలకు చెక్‌పెట్టాలి..
- మాజీ మంత్రి ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే సుమన్ ధ్వజం..

గోదావరిఖని, మార్చి 28, (జనంసాక్షి):

రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర చేస్తుందని..బీజేపీతో ముఖ్యమంత్రి మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని..ఢిల్లీ పెద్దలకు ముడుపులు చేరుతున్నాయని..బాధల్లో ప్రజలుంటే..హస్తిన చుట్టూ కాంగ్రెస్ నేతలు తిరుగుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ధ్వజమెత్తారు.గురువారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ అహంకార పూరితంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆక్షేపించారు.నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వంద రోజులలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఎన్నికల సందర్భంలో ప్రగల్భాలు పలికిన అధికార పార్టీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.20లక్షల ఎకరాల చేన్లు ఎండిపోతున్నాయని వాపోయారు.రేవంత్‌రెడ్డి మాయలోపడి కాంగ్రెస్ పార్టీ తప్పిదాలు చేస్తుందన్నారు.రైతుబంధు ఇవ్వడం లేదని,రైతు భీమా కూడా అమలు చేయక పోవడం ఎంత వరకు సమంజసమని వారు.ప్రశ్నించారు.ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కుతూ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేస్తున్నారని, కోట్లాది రూపాయలు ఉన్న వివేక్ కుటుంబం జనరల్ సెగ్మెంట్లలో ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు.

రిజర్వేషన్ కోటాలో పోటీ చేయడం వల్ల మాదిగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికలలో ఓటమిపాలు అయితే కాంగ్రెస్‌లోనే కొనసాగుతామని హామీ ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే వివేక్ సోదరులు చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలుగా పోటీ చేశారని, ఇప్పుడు వివేక్ కుమారుడు పోటీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు వారికి వారి ఆస్తులను కాపాడుకోవడానికి ప్రాధాన్యత తీస్తారని, ప్రజాసంక్షేమం వారికి పట్టదని ఆక్షేపించారు.ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు ఆలోచించాలని, తమ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని, రాజ్యాంగాన్ని ప్రమాదంలో నెట్టుతుందన్నారు. ఓటుతోనే బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్, బీజేపీలు రెండు ఒకటేనని రెండు జాతీయ పార్టీలకు ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు.రేవంత్‌రెడ్డి బిజెపితో మ్యాచ్‌ఫిక్సింగ్ చేసుకున్నారని విమర్శించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కౌశికహరి, గోపు ఐలయ్య, పిటి స్వామి, ఎన్.మారుతి, శంకర్‌గౌడ్, పెంట రాజేష్, కృష్ణవేణి, కవితాసరోజని పాల్గొన్నారు.

మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :

మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగిఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ, పిల్లల సంరక్షణ చట్టాలు, పొక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు, పోష్ చట్టం, పి.సి. – పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించాలి, గుడ్, బ్యాడ్ టచ్‌ల గురించి విద్యార్థులకు వివరించారు. పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం–1994, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం గురించి అవగాహన కల్పించామని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించుకున్నవారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష , 10 వేల రూపాయలు జరిమాన విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వైద్య శాఖ అధికారులు అడపిల్లలకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమం, పోషక విలువలను వివరిస్తూ, పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు గురించి అవగాహన పెంచుకొని ఆందోళనలను తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.విజయ రావు, వైద్యాధికారులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వప్న, డిపిహెచ్.ఎన్.ఓ. డోరుకమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంతో పునర్జన్మ..

- నేత్రదాత రమేష్‌కు నివాళులు..
- సంస్మరణ సభలో కుటుంబానికి అభినందన పత్రం..

గోదావరిఖని, మార్చి 28, (జనంసాక్షి):

మనం మరణించినా మరికొందరికి పునర్జన్మను ప్రసాదించే గొప్ప అవకాశం ఒక్క అవయవ దానంకు మాత్రమే సాధ్యమని, అందరూ అవయవ దానం చేయడానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రఘుపతి గౌడ్, కే.ఎస్.వాసు అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన ఆరె రమేష్ అనే లెక్చరర్ ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందగా, ఆయన నేత్రాలను మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం మార్కండేయ కాలనీ లో నేత్రదాత రమేష్ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదాత రమేష్ కు జోహార్లు అర్పించి మాట్లాడారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబందింత సమస్యలతో బాధపడే రమేష్ కు ఆయన భార్య నీలవేణి, భర్తను బతికించుకునేందుకు తన కిడ్నీని దానం చేశారు. కానీ కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగి ఏడు నెలలు కూడా గడవకముందే రమేష్ మృత్యువాత పడ్డారు. భర్తను కోల్పోయిన దుఃఖంలో ఉన్న కిడ్నీదాత నీలవేణి తన భర్త నేత్రాలను మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి దానం చేసి ఆదర్శంగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు రఘుపతి గౌడ్, కే.ఎస్.వాసు కొనియాడారు. అనంతరం నేత్రాదత భార్య నీలవేణి, కుటుంబ సభ్యలకు సదాశయ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత సోదరులు శ్రీనివాస్, సతీష్, సోదరి కనకదుర్గ, బావమరిది రెవెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌కం టాక్స్ రద్దు చేయాలని సింగరేణి సీఅండ్ఎండీకి వినతి

యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :

సింగరేణి ఉద్యోగులకు విధిస్తున్న ఇన్‌కం టాక్స్‌ను రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంని హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం హైదరాబాదులో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్‌ని కలిసి ఆయనకు ఐటీ రద్దు చేయాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగిందని ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెర్క్స్ పై విధిస్తున్న ఇన్‌కంటాక్స్‌ని పూర్తి రద్దు చేయాలని, ప్లేడే ఎన్–1 రద్దు చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై మంత్రి, సీఅండ్ఎండీ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, పోగుల ధర్మపురి, ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, అక్రమ్, ప్రభాకర్, ఎట్టెం కృష్ణ, నవీన్, ప్రణయ్, ఐరెడ్డి సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జాతీయ ఎస్సి కమీషన్ మెంబర్ వడ్డేపల్లి రాంచందర్ ను శాలువాతో సన్మానించిన

- బీజేపీ నాయకులు శనిగరపు రమేష్,ఎల్లంకి రాజు ,పోతారపు కొమురయ్య

సుల్తానాబాద్,మార్చి 28 (జనంసాక్షి) :

జాతీయ భావంతో నిబ్బద్దత కలిగిన కార్యకర్త రామచందర్ పేద కుటుంబం నుండి మామూలు సింగరేణి కార్మికుని బిడ్డగా చిన్నతనం నుండి ఏబీవీపీ ఆరెస్సెస్ బీజేపీలో అంచెలంచెలుగా పనిచేస్తూ వచ్చారు సామాన్య కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం .బీజేపీ లో మాత్రమే సాధ్యమని నిరూపించారని శనిగరపు రమేష్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు యెల్లంకి రాజు, పోతారపు కొమురయ్య పాల్గొన్నారు.

వార్డు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

- నిత్యం పరిశీలనలో వార్డు సమస్యలు
- చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

సుల్తానాబాద్, మార్చి 28(జనంసాక్షి) :

నిత్యం వార్డు సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 07వార్డు యాదవ్ నగర్‌లో పరిసరాల పరిశుభ్రత లు పరిశీలించారు అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ వార్డు ప్రజలు కాలనీలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని కాలనీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని ప్రతి ఒక్కరూ విధిగా తడి, పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనం తో వచ్చిన సిబ్బందికి అందించాలని కాలువలలో చెత్త చెదారం వేయవద్దని ప్లాస్టిక్ గాజు సీసాలు ఇతరత్రా నిలువ చేసి సిబ్బందికి అందించాలని కవర్లు ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని వాటి ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకుంటే తద్వారా మున్సిపల్ పూర్తిగా స్వచ్ఛ మున్సిపల్ గా మారుతుందని రోడ్ల పై ఇంటి చుట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమలు, ఈగలు దరిచేరకుండా పరిశుభ్రంగా గృహాలు ఉంటాయని అన్నారు. విధిగా ప్రతి ఒక్కరు సహకరించి సుల్తానాబాద్ మున్సిపల్ ను స్వచ్ఛ మున్సిపల్ గా మార్చేందుకు సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య సిబ్బందిచే పేరుకుపోయిన మురికి కాలువలను శుభ్రం చేయించారు. అనంతరం ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కూకట్ల గోపి, సానిటరీ జవాన్లు రాజకుమార్ఆ,నంద్ లతోపాటు కాలనీవాసులు, పలువురు పాల్గొన్నారు.

వివి రావు పేట చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

మల్లాపూర్ మార్చి 28 (జనంసాక్షి):

మల్లాపూర్ మండలంలోని వీవీరావుపేట చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డీఈ దేవానంద్, ఏఈ రాకేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్. చెరువుల ను పూడిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. శిఖం భూములు కలిగిన రైతులు చెరువుల్లో నీళ్లు లేనప్పుడు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ ఫిషేర్మెన్ కమిటీ మండల అధ్యక్షుడు రోడ్డ రాజు, స్థానిక మత్స్య సహకార సంఘం సభ్యులు, గంగపుత్రులు పాల్గొన్నారు.

భారీ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

- సంస్థ డైరెక్టర్ సత్యనారాయణరావు

యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :

సంస్థ నిర్దేశించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే భారీ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోనేలా చూడాలని సంస్థ డైరెక్టర్ (ఇఅండ్ఎం) సత్యనారాయణ రావు డివిజన్ అధికారులకు సూచించారు. గురువారం రాత్రి ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 ప్రాజెక్టు క్వారీలోకి దిగి పని స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీలో పనిచేస్తున్న ఉద్యోగులను కలిసి మెరుగైన బొగ్గు ఉత్పత్తి సాధించుటకు ఉద్యోగులతో కలిసి మాట్లాడారు. వార్షిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సూచించారు. ఆయన వెంట ఏరియా జనరల్ మేనేజర్ ఎల్‌వీ. సూర్యనారాయణ, ప్రాజెక్టు అధికారి సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, అధికారులు విజయ్ కుమార్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

సింగరేణిలో లోపభూయిష్టంగా నోటిఫికేషన్లు

- సింగరేణి నోటిఫికేషన్‌లలో దివ్యాంగులకు 4% రిజర్వేషన్ కల్పించాలి
- ఏఐటీయూసీ యూనియన్ డిమాండ్..

యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :

సింగరేణిలో లోపభూయిష్టంగా నోటిఫికేషన్లు. జారీ చేస్తు న్నారని, అలాగే సింగరేణి నోటిఫికేషన్‌లలో దివ్యాంగులకు 4శాతం రిజ ర్వేషన్ కల్పించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యాన్ని బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎక్స్‌టర్నల్, ఇంటర్నల్ నోటిఫికేషన్లలో యాజ మాన్యం దివ్యాంగులను విస్మరించిందన్నారు. దివ్యాంగులకు 2016లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో విడుదలైనప్పటికీ ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకోకుండా నోటిఫికేషన్ వేయటం వల్ల దివ్యాంగులకు నష్టం వాటిల్లుతుందన్నారు. సింగరేణి నోటిఫికేషన్లో రాజ్యాం గబద్ధంగా ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరుపున డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తూ చట్టపరంగా వెళ్లవలసి ఉంటుందని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ సమావేశం లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్ర కాష్, బ్రాంచ్ ఇంచార్జీ రాజ రత్నం, ఉపాధ్యక్షులు బీ. అన్నారావు నాయకులు బీ. శ్యాంసన్, గందం సాంబశివరావు, రవికుమార్, సం పత్, చిట్టంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి

- స్వయంగా పార తీసుకొని
- డ్రైనేజీ శుభ్రం చేసిన వైనం
- అనతి కాలంలోనే ప్రజల మన్నన ల్ని పొందుతున్న గాజుల లక్ష్మి

సుల్తానాబాద్,మార్చి 28 (జనంసాక్షి) :

సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి అనతి కాలంలోనే అందరిమన్న నల్ని పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు చైర్మన్గా ఎన్నిక అయిన తర్వాత నిత్యం ప్రజా సమస్యలపైనే దృష్టి సారిస్తూ అన్ని వార్డులను సందర్శించి ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేస్తున్నారు. గురువారం ఏడవ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి ఏకంగా మున్సిపల్ సిబ్బంది నుండి పార తీసుకొని సైడ్ డ్రైనేజ్ ఎలా శుభ్రం చేయాలో తీసి చూపించి పలు సూచనలు చేశారు ఎండాకాలం కావడంతో ఎండలు సైతం లెక్కచేయకుండా తన పదవికి న్యాయం చేస్తున్న గాజుల లక్ష్మి వంటి ప్రజా ప్రతినిధులు నేటి కాలంలో చాలా అరుదుగా ఉంటారని పలువురు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పడాల శ్రీరాములు

సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) : సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 43 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగంచుకున్నారు. అధ్యక్ష స్థానానికి ఆలూరి శ్రీనివాసరావు, పడాల శ్రీరాములు పోటీపడగా పడాల శ్రీరాములు కు 29 ఓట్లతో అధ్యక్షుడు గా విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవికి బోయిని భూమయ్య, జోగుల రమేష్, వేపూరి తిరుపతి లు పోటీ పడగా జోగుల రమేష్ 23 ఓట్లతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పెగడ శ్యాం సుందర్, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా వడ్లకొండ రవికిరణ్, లైబ్రరీ కార్యదర్శిగా అవుల శివ కృష్ణ, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లక్ష్మీరాజం, బాలకిషన్ ప్రసాద్, పబ్బతి లక్ష్మీకాంత్ రెడ్డి, అకారపు సరొత్తంరెడ్డి, వోడ్నాల రవీందర్, అవునూరి సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మల్యాల కరుణాకర్, తాళ్ళపల్లి లక్ష్మణ్, అరెల్లి రాములు, వంగల యుగంధర్ రెడ్డి, బొబ్బిలి శ్యాం, గుడ్ల వెంకటేష్ లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు.

బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :

పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా గోమాస శ్రీనివాసును ప్రకటించడంతో గురువారం బిజెపి సుల్తానాబాద్ పట్టణ మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు సీనియర్ బిజెపి నేత చిట్టవేణి సదయ్య బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

రోహిత్‌తో ఆకాశ్ అంబానీ ప్రత్యేక భేటీ

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : ఇండియన్ ప్రీమియర్ లీగ్చరిత్రలో ముంబై ఇండియన్స్ జట్టు చెత్త రికార్డును మూట గట్టుకుంది. ఏకంగా 5 సార్లు ఐపీఎల్ ఛాంపియన్ గా నిలిచిన ముంబైపై సన్ రైజర్స్ హైదరాబాద్ ఏకంగా టోర్నీ చరిత్రలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది. బుధవారం (మార్చి 27) రాత్రి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్లను చితక బాదుతూ హైదరాబాదీ బ్యాటర్లు ఏకంగా 277 పరుగులు చేశారు. అనంతరం బ్యాటర్లు ధాటిగానే ఆడినా లక్ష్యం మరీ ఎక్కువైపోవడంతో ముంబై ఇండియన్స్ జట్టు 31 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమి తర్వాత ముంబై జట్టు యజమాని ఆకాష్ అంబానీ రోహిత్ శర్మను కలిశాడు. వీరి మధ్య సుదీర్ఘ చర్చలు కూడా జరిగాయి. ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలను అప్పగించింది. కానీ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేదు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు అందించిన అపఖ్యాతిని మూటగట్టుకోవడం ఆ ఫ్రాంచైజీని తీవ్రనిరాశకు గురిచేసింది. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ ఓనర్లు ఆకాష్ అంబానీ, నీతా అంబానీలు రోహిత్ శర్మతో జట్టు పరిస్థితిపై చర్చించినట్లు వస్తున్నాయి. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారడంతో క్రికెట్ అభిమానులు, నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పిస్తారని, మళ్లీ రోహిత్ కే పగ్గాలు కట్టబెడతారంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 277 పరుగులు చేసింది. హైదరాబాద్ తరఫున హెన్రిక్ క్లాసెన్ అజేయంగా 80 పరుగులు చేశాడు. 34 బంతుల్లో 7 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. అభిషేక్ శర్మ 63 పరుగులతో, ట్రావిస్ హెడ్ 62 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. బదులుగా భారీ లక్ష్య ఛేదనలో ముంబై 246 పరుగులు మాత్రమే చేసింది. తిలక్ వర్మ ఇన్నింగ్స్ 64 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ముంబై బౌలర్లను పరిశీలిస్తే.. పీయూష్ చావ్లా 2 ఓవర్లలో 34 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. షమ్స్ ములానీ 2 ఓవర్లలో 33 పరుగులు ఇచ్చాడు. మఫాకా 4 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చాడు.

'ఎస్ఆర్‌హెచ్' ఆటగాళ్లే

ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్ హైదరాబాద్

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 టోర్నమెంట్ ప్రారంభమై ఒక వారం పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు జరిగాయి. బుధవారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ చారిత్రాత్మక మ్యాచ్‌లో హైదరాబాద్ 277 పరుగుల రికార్డు స్కోరు చేయగా, లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై 246 పరుగులకే ఆలౌటైంది. ఐపీఎల్‌లో ఈరోజు జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్ జరుగుతోంది. రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో, చెన్నై జట్టు రెండింటినీ గెలిచింది. నాలుగు పాయింట్లు సాధించింది. ప్రస్తుతం చెన్నై రన్ రేట్ ం1.979లుగా నిలిచింది. సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆడిన ఒక మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచింది. దీంతో ఖాతాలో రెండు పాయింట్లు చేరాయి. అయితే, రన్ రేట్ ం1.000 కలిగి ఉంది. ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక ఓటమి, ఒక విజయం సాధించి 2 పాయింట్లు సాధించి మూడో స్థానానికి చేరుకుంది. హైదరాబాద్ నికర రన్ రేట్ ం0.675గా నిలిచింది. శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు కూడా ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. కేకేఆర్ నెట్ రన్ రేట్ ం0.200లుగా నిలిచింది. శిఖర్ ధావన్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 1 విజయం, 1 ఓటమితో 2 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. పంజాబ్ నెట్ రన్ రేట్ ం0.025లుగా నిలిచింది. ఫాఫ్ డుప్లెసిస్ నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదో స్థానానికి ఎగబాకింది. ఆడిన 2 మ్యాచ్‌ల్లో 1 ఓటమి, 1 విజయంతో 2 పాయింట్లు సాధించి ఆరో స్థానంలో ఉంది. బెంగళూరు నెట్ రన్ రేట్ – 0.180లుగా నిలిచింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచి, మరో మ్యాచ్‌లో ఓడి 2 పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది. గుజరాత్ నెట్ రన్ రేట్ –1.425లుగా నిలిచింది. రిషబ్ పంత్ నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్ ఒక మ్యాచ్‌లో ఓడి పాయింట్లు సాధించకుండా ఎనిమిదో స్థానంలో ఉంది. ఢిల్లీ నెట్ రన్ రేట్ –0.455లుగా నిలిచింది. హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడి పాయింట్లు సాధించకుండా తొమ్మిదో స్థానంలో ఉంది. ముంబై నెట్ రన్ రేట్ –0.925లుగా నిలిచింది. కేఎల్ రాహుల్ నేతృత్వంలోని లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఒక మ్యాచ్‌లో ఓడి ఖాతా తెరవకుండానే పదో స్థానంలో ఉంది. లక్నో నెట్ రన్ రేట్ –1.000లుగా నిలిచింది. ఆరెంజ్ క్యాప్ జాబితాలో హైదరాబాద్‌కు చెందిన హెన్రిచ్ క్లాసెన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతను ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 143 పరుగులు చేశాడు. ఆర్సీబీ స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో మొత్తం 98 పరుగులు చేశాడు.

హైదరాబాద్ జట్టులోని మరో బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ రెండు మ్యాచ్‌లు ఆడిన 95 పరుగులతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. పర్పుల్ క్యాప్ జాబితాలో సీఎస్‌కే ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్ మొత్తం 6 వికెట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అతని వెనుక పంజాబ్ కింగ్స్ ఆటగాడు హర్‌ప్రీత్ బ్రార్ ఉన్నాడు. బ్రార్ ఆడిన రెండు మ్యాచ్‌లలో 3 వికెట్లు తీసుకున్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్ జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు పడగొట్టి మూడో స్థానంలో ఉన్నాడు.

ముంబైని ముంచేందుకే తెచ్చుకున్నారు

- **ముంబై జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు**

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో గుజరాత్ టైటాన్స్‌ను విజయవంతంగా నడిపించిన హార్దిక్ పాండ్యా.. ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా శుభారంభం చేయడంలో విఫలమయ్యాడు. తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ఓడిన ముంబై ఇండియన్స్ ఇప్పుడు ఎస్ఆర్‌హెచ్‌పై కూడా ఓడిపోయింది. దీంతో ముంబై ఇండియన్స్ వరసుగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఐపీఎల్ 2024 8వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ముంబై ఇండియన్స్ జట్టు ఓడిపోయింది. ఈ ఓటమి తర్వాత ముంబై జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు మొదలయ్యాయి. దీనికి ప్రధాన కారణం ఆయనలోని నాయకత్వ లక్షణాలే. ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్లు ఖరీదైనందున, హార్దిక్ జస్ప్రీత్ బుమ్రాను ఉపయోగించకపోవడం ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ 11 ఓవర్లలో 160ం పరుగులు చేసింది. కానీ, హార్దిక్ పాండ్యా ఎప్పుడూ బుమ్రాను ఉపయోగించుకోలేదు. తొలి పదకొండు ఓవర్లలో కేవలం 1 ఓవర్ మాత్రమే ఇచ్చాడు. దీంతో జట్టులో అత్యుత్తమ బౌలర్‌తో ఎప్పుడు బౌలింగ్ చేయాలో తెలియదా? అంటూ టీమిండియా మాజీ ప్లేయర్ కామెంట్స్ చేస్తున్నారు. ఇది చాలా పేలవమైన నాయకత్వం అని టీమిండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ విమర్శించారు. ఇదే విషయమై ఎక్స్‌లో పోస్టు చేసిన ఆస్ట్రేలియా లెజెండ్ టామ్ మూడీ, జస్ప్రీత్ బుమ్రా ఎక్కడ ఉన్నారు? మ్యాచ్ మొత్తం చేజారిపోతున్నప్పటికీ అత్యుత్తమ బౌలర్‌కు ఒక్క ఓవర్ మాత్రమే ఇస్తారా. అలాంటి కెప్టెన్సీకి అర్థం ఏంటని ప్రశ్నించారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రోహిత్ శర్మను కెప్టెన్‌గా తొలగించడం చాలా ఆశ్చర్యకరమైన చర్య అని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ అన్నాడు. అది కూడా హార్దిక్ పాండ్యా పేలవ నాయకత్వాన్ని చూశాకా ఇదే అర్థమవుతుంది. ముంబై ఇండియన్స్ బౌలర్లను ఎస్ఆర్‌హెచ్ బ్యాట్స్‌మెన్స్ నిరంతరం దెబ్బతీస్తున్నప్పటికీ హార్దిక్ పాండ్యా ఆశ్చర్యకరమైన చర్యలో జస్ప్రీత్ బుమ్రాను దూరంగా ఉంచాడు. ఇది హార్దిక్ పాండ్యా నాయకత్వ లక్షణాలను ఇది హైలైట్ చేసిందని ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, హెన్రిక్ క్లాసెన్‌ను కట్టడి చేసేందుకు హార్దిక్ పాండ్యా మొదటి 10 ఓవర్లలో బుమ్రాకు 1 ఓవర్ మాత్రమే బౌలింగ్ చేశాడు. అయితే, క్లాసెన్ రాకముందే ఎస్ఆర్‌హెచ్ బ్యాట్స్‌మెన్ 10 ఓవర్లలో 148 పరుగులు చేసి చరిత్ర సృష్టించారు. అయితే హార్దిక్ పాండ్యా ఒక్కడు చాలు ముంబై ఇండియన్స్‌ను ముంచేందుకు అంటూ అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ముంబై ఇండియన్స్ జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హార్దిక్ పాండ్యా భవితవ్యం చాలా పేలవంగా కనిపిస్తోంది. ఓ వైపు రోహిత్ శర్మ ఫ్యాన్స్ వెక్కిరించడం, మరోవైపు లెక్కలు తారుమారవడం వల్ల పాండ్యా కష్టాల్లో పడ్డాడన్నది వాస్తవం.

ఉప్పల్ వేదికగా సరికొత్త రికార్డులు

హైదరాబాద్,మార్చి 28 (జనంసాక్షి) : బుధవారం రాత్రి జరిగిన ఐపిఎల్ మ్యాచ్ లో భాగంగా సన్‌రైజర్స్, ముంబై ఇండియన్స్ తలబడ్డాయి. ఇరు జట్లు ఆకాశమే హద్దుగా సిక్సర్ల వర్షం కురిపించి హైదరాబాద్ ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసారు. ఇరు జట్లు ఆకాశమే హద్దుగా సిక్సర్ల వర్షం కురిపించి క్రికెట్ ప్రేక్షకులను అలరించారు. ముఖ్యంగా మొదటి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ జట్టు ఆకాశమ హద్దుగా చెలరేగి ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సాధించిన టీం గా రికార్డ్ సృష్టించింది. అయితే లక్ష చేదనలో బ్యాటింగ్ వచ్చిన ముంబై బ్యాటర్స్ కూడా తామేమి తక్కువ కాదంటూ టార్గెట్ చాలా దూరం ఉన్నా కానీ.. తమ సాయశక్తుల ప్రయత్నించారు. ఇక ఈ హై వోల్టేజ్ మ్యాచ్ లో పలు రికార్డులు నమోదయ్యాయి. వాటికి సంబంధించిన వివరాలు చూస్తే.. ఈ మ్యాచ్ లో మొత్తంగా 523 పరుగులు నమోదయ్యాయి. ఐపీఎల్ లోని ఓ మ్యాచ్ లో అత్యధిక పరుగుల రికార్డు ఇదే. ఇదే మ్యాచ్ లో తొలి 10 ఓవర్లలో సన్‌రైజర్స్ సాధించిన స్కోరు 148 పరుగులు. దీంతో గతంలో 2014లో పంజాబ్, 2021లో ముంబయి చేసిన 131 పరుగుల రికార్డు బ్రేక్ అయింది. అలాగే ఈ మ్యాచ్ లో ముంబయి ఇండియన్స్‌పై సన్ రైజర్స్ హైదరాబాద్ సాధించిన స్కోరు 277/3. ఈ స్కోర్ ఐపీఎల్ చరిత్రలోనే ఓ జట్టు సాధించిన అత్యధిక స్కోరు. గతంలో 2013 లో పుణె వారియర్స్ పై ఆర్సీబీ సాధించిన 263/5 పరుగుల రికార్డ్ ను బ్రేక్ చేసారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే పురుషుల టీ20ల్లో నేపాల్ (314/3), అఫ్గానిస్థాన్ (278/3) టీమ్స్? మాత్రమే సన్‌రైజర్స్ కన్నా ఇప్పుడు ముందున్నాయి. ఇక సన్ రైజర్స్ హెడ్, అభిషేక్ బ్యాటింగ్ ద్వయం ఓ రికార్డ్ సాధించింది. ఐపీఎల్‌లోని ఒకే మ్యాచులో ఒకే జట్టు నుంచి 20 బంతుల్లోగా హాఫ్ సెంచరీలు బాదిన తొలి ద్వయంగా నిలిచారు.

వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జీవన్ గెలుపు

- **సెక్రటరీగా ముదసిర్ అహమ్మద్ ఖయ్యూం**

వరంగల్ ఈస్ట్, మార్చి 28 (జనం సాక్షి) : వరంగల్ నగరంలోని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తీగల జీవన్ గెలుపొందారు. ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా తీగల జీవన్, సెక్రటరీగా ముదసిర్ అహమ్మద్ ఖయ్యూమ్లు గెలుపొందారు మొత్తం 719 ఓటర్లు ఉండగా 514 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఇందులో అధ్యక్షుడుగా ఎన్నికైనటువంటి తీగల జీవన్ 80 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శామంతుల శ్రీనివాస్ నాగరాజ్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి సానియా మీర్జా

- **హైదరాబాద్ పాలిటికల్ సర్కిళ్లలో చర్చ**
- **కాంగ్రెస్ నుంచి సలద్‌పై పోటీ చేస్తారని ప్రచారం**

హైదరాబాద్, మార్చి 28(జనంసాక్షి) : టెన్నిస్ స్టార్ సానియా మీర్జా పోలిటికల్ ఎంట్రీ ఇవ్వనున్నారనే ఓ చర్చ పోలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమె బరిలో దిగనున్నారనే ప్రచారం అయితే సదరు సర్కిల్‌లో సాగుతోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం ఎంఐఎం పార్టీకి కంచుకోట అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఓవైసీకి ప్రత్యర్థిగా సానియాను బరిలో దింపాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకోవైపు లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను కాంగ్రెస పార్టీ ఎంపిక చేసి ప్రకటించింది. మరికొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఆ క్రమంలో అభ్యర్థుల ఎంపిక కోసం.. న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ బుధవారం సమావేశమైంది. ఈ సమావేశంలో హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి పేరు ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ఇక తన రాజకీయ రంగ ప్రవేశంపై సానియా మిర్జా కానీ ఆమె తండ్రి ఇమ్రాన్ మిర్జా కానీ ఎటువంటి ప్రకటన అయితే ఇప్పటి వరకు చేయలేదు. దీంతో హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి ఎవరనే అంశంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి రేపుతోంది. మరోవైపు హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత పేరును ఆ పార్టీ అగ్రనాయకత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ సారి ఎలాగైనా హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని బీజేపీ నాయకత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఆ క్రమంలో పాతబస్తీతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతోన్న మాధవి లత పేరును బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా ఖరారు చేసిన విషయం విధితమే. హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని పలు దశాబ్దాలుగా ఎంఐఎం పార్టీ కైవసం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. హైదరాబాద్ ఎంపీగా ఎంఐఎం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సలావుద్దీన్ ఓవైసీ, ఆ తర్వాత ఆయన పెద్ద కుమారుడు అసదుద్దీన్ ఓవైసీ వరుసగా గెలుస్తూ వస్తున్నారు. దీంతో ఆ పార్టీకి ఈ నియోజకవర్గానికి కంచుకోటగా మారింది. అలాంటి వేళ హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని కైవసం చేసుకోనేందుకు బీజేపీ అగ్రనాయకత్వం సైతం మాధవి లతను బరిలో దింపి వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. అలాంటి వేళ ఈ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ సైతం బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపే అవకాశాలు ఉన్నాయని.. దాంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపికపై తీవ్ర కసరత్తు జరుగుతోందనే ఓ చర్చ సైతం పోలిటికల్ సర్కిల్‌లో ప్రచారం జరుగుతోంది. అలాంటి సమయంలో సానియా మిర్జాను రంగంలోకి దింపే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ సైతం సాగుతోంది. అదీకాక సానియా మిర్జాకి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీతో సన్నిహిత సంబంధాలున్న సంగతి అందరికీ తెలిసిందే.

మార్చి ఆఖర్లో మంటలే!

- **వడగాలులు వచ్చే ఛాన్స్**
- **9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం**



హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : దేశంలో మార్చి ఆఖరి వారంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితులున్నాయి. వడగాలులకూ అవకాశాలున్నాయి. గతంలో మహారాష్ట్ర, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనే మార్చి నెలలో 40 డిగ్రీలు నమోదయ్యేవి. ప్రస్తుతం దేశమంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా మొత్తం 9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశాలు కొంతమేర ఉన్నాయి. ఈ విషయాన్ని అమెరికా శాస్త్రవేత్తల బృందం క్లైమేట్ సెంట్రల్' వెల్లడించింది. ఈ బృందం 1970 నుంచి ఇప్పటివరకు భారతదేశంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల తీరుతెన్నుల్ని విశ్లేషించింది. దీని ప్రకారం.. ఉత్తర భారతం సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉత్తరాదిలో శీతాకాలంలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 1970లతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో 2.8, మిజోరంలో 1.9 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని 51 నగరాల్లో మార్చి ఆఖరి వారంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరే అవకాశాలున్నాయని అమెరికా శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. సాధారణంగా మార్చి నెలలో వడగాలులు రావడం చాలా అరుదు అని క్లైమేట్ సెంట్రల్' ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆండ్యూ పర్సింగ్ పేర్కొన్నారు. అయితే గ్లోబల్ వార్మింగ్ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం మార్చిలోనూ వడగాలులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈసారి ఈ నెల ఆఖరి వారంలోనూ వడగాలులు వచ్చే అవకాశం ఉందన్నారు. వేసవి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు తగిన విధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వడగాలులకు వాతావరణ పరిస్థితుల్లో మార్పులే కారణం. కర్బన ఉద్గారాలతో వాతావరణం వేడెక్కుతోంది. దేశంలో సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పట్టణాలు, నగరాలు పెరగడం, వేగవంతమైన పారిశ్రామికీకరణ, కాలుష్య ఉద్గారాలు అధికం కావడం ఇందుకు కారణాలు. వాతావరణాన్ని చల్లబరచడమే సమస్యకు పరిష్కారం. ఇందుకోసం పచ్చదనం పెరగాలి. పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించాల్సి ఉంది.

అమెరికాలో తెలంగాణ వాసి గుండెపోటుతో మృతి

హైదరాబాద్,మార్చి28(జనంసాక్షి) : తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అమెరికాలో గుండెపోటుతో చనిపోయాడు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం వంగ సుదర్శన్ రెడ్డి నగర్‌లో చిట్టోజు ప్రమీల, మదనాచారి దంపతుల పెద్ద కుమారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ జాబ్ చేసిన అనంతరం గత మూడు సంవత్సరాల క్రితం అమెరికాకు వెళ్లాడు. జార్జియాలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో జాబ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో మహేష్ విధులు నిర్వహిస్తుండగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే తోటి ఉద్యోగులు అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. మహేష్‌కు భార్య రాధ, నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.

అవినాష్ ముందస్తు బెయిల్‌పై విచారణ

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తమ పిటిషనర్ బెయిల్ రద్దు చేయాలని.. కోరే అధికారం అప్రూవర్ దస్తగిరికి లేదని అవినాష్ తరఫు న్యాయవాది వాదించారు. ఈ కేసులో నెల రోజుల క్రితమే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ పిటిషన్‌ను డివిజన్ బెంచ్ అనుమతించిందని హైకోర్టు పేర్కొంది. అప్రూవర్‌కి అడిగే హక్కు డివిజన్ బెంచ్ తీర్పులో స్పష్టంగా ఉందని న్యాయస్థానం తెలిపింది. అప్రూవర్ దస్తగిరి పిటిషన్‌ను తిరస్కరించలేమని స్పష్టం చేసింది. తదుపరి విచారణ ఏప్రిల్ 4కు వాయిదా వేస్తూ కోర్టు నిర్ణయించింది. ఈ క్రమంలో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై అఏఎ కౌంటర్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్లపై విచారణను ఏప్రిల్ 3కు విచారణ వాయిదా వేసింది.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
29 మార్చి 2024

సెక్యూలర్ పార్టీతోనే అభివృద్ధి

- సినీ నటుడు సుమన్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఒక కార్యక్రమంలో నటుడు సుమన్ మాట్లాడుతూ దేశంలో సెక్యులర్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రతి సంవత్సరం వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను హీరో సుమన్ చేతుల మీదుగా రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడల్ల కులం, మతం అంటూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చి 45 సంవత్సరాలు అయితుందని, సినీ ఇండస్ట్రీలో అన్ని మతాలకు చెందిన వాళ్ళం ఉన్నప్పటికీ అందరూ కలిసి మెలిసి ఉంటామని అన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హీరో సుమన్, వెలుగు ఫౌండేషన్ మడుపు రాం ప్రకాష్ అరుణ, బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్ రహీం, జనయత్రి ఫౌండేషన్ సలీం అక్తర్, మంచిర్యాల మంచిర్యాల్ ముస్లిం ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు ఆయేషా జబీన్, సావిత్రి ఫర్నిచర్ యాజమాన్య శ్రీధర్, భాస్కర్, కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాప్రాలోని కస్టోడియన్ భూముల్లో కూల్చివేతలు

కాప్రా, మార్చి 28 (జనంసాక్షి) : కాప్రా మండలం పరిధిలోని లోని కస్టోడియన్ భూముల్లో వెలసిన పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు కాప్రా తాసిల్దార్ సుచరిత తెలిపారు. సర్వే నెంబర్లు 47, 141, 151,152,153 లలో 69 ఎకరాల 21 గుంటల కస్టోడియన్ భూములు ఉన్నాయన్నారు. గత రెండు రోజులుగా కొందరు వ్యక్తులు ఫెన్సింగ్ వేసి, రేకులతో నిర్మించిన గదులను తొలగించామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

మాజీ డీసీపీ బోస్ ఎక్కడ?

- కాషాయ కండువాతో స్వాగతం పలికిన కిషన్ రెడ్డి
- అనేక అక్రమ కేసులకు కారకుడు
- డ్రగ్ పెడ్లర్‌కు కేపికి అత్యంత సన్నిహితుడు
- ఆ కేసులో గత ప్రభుత్వం కాపాడినట్లు సమాచారం
- మాజీ మంత్రికి షాడోగా వ్యవహరించిన బోస్
- ఫోన్ ట్యాపింగ్‌లో బోస్ పాత్ర?

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనం సాక్షి) : ఖమ్మం లో ఎస్ ఐ గా ప్రస్థానం ప్రారంభించి, పదోన్నతి పొంది. మాజీ మంత్రి అండతో అడిషనల్ డిసిపి (లా అండ్ ఆర్డర్)గా పని చేసిన సందర్భంలో మాజీ మంత్రికి తప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చి మాజీ మంత్రిని తప్పుదోవ పట్టించాడని సమాచారం. అనేక మంది బిజేపి నాయకుల పై తప్పుడు కేసులు బనాయించి, బిఆర్ఎస్ నాయకులతో అంటకాగి, బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడి మేరకు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కల్పించాడు. బిజేపి నాయకులు కనీసం నిరసన తెలిపే హక్కు లేకుండా వారిని ఈడ్చుకొని వెళ్లి జైల్లో కూర్చో పెట్టాడు. సాయి గణేశ్ మృత దేహాన్ని దహన సంస్కారాలు సరిగ్గా సాంప్రదాయ పద్ధతిలో జరగకుండా చేసాడు. ఎస్బీ రిపోర్టు ద్వారా తప్పుడు నివేదికలు ఇచ్చి బిఆర్ఎస్ నాయకులను కాపాడటం కోసం స్టేషన్ లో సిఐ ల పై ఒత్తిడి తీసుకు వచ్చాడు. బిజేపి కార్యకర్తలను, నాయకులను అడుగడుగున అడ్డుకొని, వారి పై తప్పుడు కేసులు బనాయించి వారి మనోధైర్యాన్ని తీవ్రంగా దెబ్బ తీసాడు. ఈ రోజు బిజేపి నాయకులు కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారంటే దానికి కారణం మాజీ డిసిపి బోస్. తన ఇంటిని కేంద్రంగా చేసుకొని సెటిల్మెంట్లకు తెరలేపాడనే ఆరోపణలు ఉన్నాయి. మాజీ మంత్రి వద్ద శునక భక్తి ప్రదర్శించి పోలిస్ పోస్టింగుల నుంచి మొదలు అన్ని తానై నడిపాడు. పోస్టింగు కావాలంటే మంత్రిని కాకుండా బోస్ ని ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చింది. అనేక మంది సిఐ లకు హుకుం జారీ చేసి ఇప్పుడు ఆ సిఐ లకు పోస్టింగులు రాకుండా కారణం అయ్యాడు. డ్రగ్ పెడ్లర్ కేపి చౌదరి తో అత్యంత సాన్నిహిత్యం ఉండటం మరింత వివాదస్పదం అయ్యింది. డ్రగ్ పెడ్లర్ కేపి చౌదరిని నందిగామ లో ఒక హత్య కేసులో నుంచి కాపాడడని సమాచారం. అనేక భూ సెటిల్మెంట్లు, ఆర్థిక లావాదేవిలు, ప్రైవేట్ బెదిరింపులు, హెచ్చరికలు అన్ని తానై పోలిస్ పదవిని, పోలిస్ ఉద్యోగులను తన ప్రైవేట్ సైన్యంగా వాడుకున్నాడు. బోస్ వ్యవహరశైలి తీవ్ర వివాదస్పదం అయ్యి రాష్ట్ర వ్యాప్త చర్చకు దారి తీసింది. ఈ మధ్య కాలంలో అర్బన్ పిఎస్ లో బోస్ పై కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో బోస్ పాత్ర ఉన్నట్లు సమాచారం. ఖమ్మంలో పొంగులేటి , తుమ్మల , రేణుక, సంద్ర, వద్ది రాజు తో పాటు పలువురు వ్యాపార వేత్తలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేయించాడని సమాచారం. ఫోన్ టాపింగ్ వ్యవహరం పూర్తిగా తేలక ముందే గతంలో చేసిన తప్పులు మెడకు చుట్టుకోకుండా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజేపిలో చేరాడు. అతనే చేరాడా లేక తనకు రక్షణ కవచంగా ఉండాలని మాజీ మంత్రి సలహా మేరకే చేరాడా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేసిన వారిని శిక్షించడానికి నడుం బిగించింది. కఠిన శిక్షల నుంచి తప్పించుకోవడం కోసం కాషాయ తీర్థం పుచ్చుకున్నట్లు తెలుస్తుంది. కమ్మ సంఘం జిల్లాధ్యక్షుడు , చిన్న జీయర్ స్వామికి అత్యంత సన్నిహితుడు, భక్తుడైన ఎర్నేని. రామారావు పై దాడి చేయించి, కేసుని మమ అనిపించాడు. ఖమ్మం జిల్లా నాయకత్వం అత్తలూరి సుభాష్ చంద్రబోస్ చేరిక పై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. అనేక కేసులు పెట్టి వేధింపులకు గురి చేసి చార్జ్ షీట్లు ఫైల్ చేసి జీవితాలతో చెలగాటమాడిన సుభాష్ చంద్రబోస్ ని ఎవరి అనుమతి, అభిప్రాయంతో చేర్చుకున్నారని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. సుభాష్ చంద్రబోస్ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న సాయి గణేశ్ ఆత్మ క్షోభించే పనులు చేయడం మానుకోవాలని సూచిస్తున్నట్లు సమాచారం.

రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసిన అగ్రికల్చర్ బేస్డ్ కంపెనీ

- లబోదిబోమంటున్న డీలర్లు...

శేరిలింగంపల్లి, మార్చి 28 (జనంసాక్షి) : అందమైన ప్రకటనలను గుర్తించి... ఆనక డీలర్ షిప్ ను అంటగట్టి... అందరకాడికి దండుకొని నమ్మిన వారిని నట్టేట ముంచిన ఓ అగ్రికల్చర్ బేస్డ్ కంపెనీ ఉదంతం గురువారం వెలుగులోకి వచ్చింది. సైబరాబాద్ పోలీస్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... రాయదుర్గం లాలెడ్జి సిటీ పరిధిలోని టీ హబ్ లో గతేడాది ఆదిత్య దేశ్ పాండే అనే ఓ వ్యక్తి ల్యాబ్ టు ల్యాండ్ అగ్రిటెక్ సొల్యూషన్స్ పేరుతో ఓ పెస్టిసైడ్ కంపెనీని ప్రారంభించారు. టి హబ్ ప్రాతిపదికన సదరు కంపెనీ మార్కెట్లోకి రావడంతోపాటు ఆకర్షనీయమైన ప్రకటనలను గుర్తించడంతో అరటి కాలంలోనే మంచి ప్రచారం లభించి డీలర్లు సైతం భారీ సంఖ్యలో సదరు కంపెనీలో చేరారు. డీలర్ షిప్ తీసుకోవడానికి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని డీలర్లు డీలర్ షిప్ లను దక్కించుకున్నారు. ఈ క్రమంలో ల్యాండ్ టు ల్యాబ్ అగ్రి బేస్డ్ కంపెనీ కంపెనీ ఓనర్ ఆదిత్య దేశ్ పాండే సంస్థ తరపున ఉద్యోగులను నియమించుకొని డీలర్లకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ల వివరాలను, ఇతర ఆర్థిక వనరులకు సంబంధించిన వివరాలను ఉద్యోగుల ద్వారా సేకరించాడు. ఇందులో భాగంగా క్రెడిట్ లైన్ పేరుతో ఒక్కో డీలర్ కు దాదాపు 50 వేల రూపాయల విలువచేసే పెస్టిసైడ్స్(పురుగుల మందులు) అడ్వాన్స్ గా సరఫరా చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని సదరు డీలర్ల పేరుతో ఒక్కొక్కరి వద్ద దాదాపు 5 లక్షల రూపాయల వరకు వసూలు చేయడం జరిగింది. దీనికి తోడు శ్రీరామ్ ఫైనాన్స్, మింట్ ఫైన్ ఫైనాన్స్ సంస్థ నుండి కోట్లాది రూపాయల రుణాలను పొందడం జరిగింది. ఇందులో విచిత్రం ఏమిటంటే డీలర్ల ఆస్తులను తనఖాపెట్టి భారీ మొత్తంలో డబ్బులను అప్పుగా తీసుకున్న విషయం ఆయా డీలర్లకు సమాచారం లేకపోవడం! ఇక తాను అనుకున్న పథకం ప్రకారం ఆదిత్య దేశ్ పాండే కు డీలర్లతో పని అయిపోగానే తన కంపెనీ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడంతో పాటు కదా అక్టోబర్ నుండి వారికి వేతనాలు సైతం చెల్లించడంకూడా నిలిపివేసి మొహం చాట్ చేయడం జరుగుతుంది. కంపెనీ ప్రతినిధులు మాత్రం ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తూ నెట్టుకొస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోయిన ఉద్యోగులు కంపెనీ ప్రతినిధులపై ఒత్తిడి పై తెచ్చారు. అయితే విషయం తెలుసుకున్న డీలర్లు సైతం కంపెనీలో ఏదో గందరగోళం చోటు చేసుకుంటుందని... తమకు వాస్తవాలు తెలియాలంటూ కంపెనీ ప్రతినిధులతో తేల్చుకోవడానికి సిద్ధపడ్డారు. ఇంతలోనే ఆదిత్య దేశ్ పాండే తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించాలంటూ ఆయా డీలర్లకు సదరు ఫైనాన్స్ కంపెనీల నుండి నోటీసులు వెళ్లడంతో బిత్తర పోయిన డీలర్లు ల్యాబ్ టు ల్యాండ్ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకొని కంపెనీ సీఈఓ ను నిలదీశారు. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో గురువారం వారు సైబరాబాద్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కంపెనీ ముందు నిరసనకు దిగారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తి దర్యాప్తును కొనసాగించి త్వరలోనే విషయాలను వెల్లడిస్తామని తెలియజేశారు.

ఖాళీ బిందెలతో ఆందోళనలు

దంతాలపల్లి మార్చి 28(జనం సాక్షి) : తాగునీటి కష్టాలు తీర్చాలని మహిళలు గురువారం మండలంలోని కుమ్మరి కుంట్ల బస్ స్టేషన్ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు అధికారులు, ప్రజా ప్రతినిధులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. 'నీళ్ళు వస్త లేవని 15 రోజుల నుంచి మోతుకుంటునము అయినా ఒక్క లైన పట్టించుకునే వాళ్లే కరువైతిరి ఓట్ల అప్పుడే మేం గుర్తుకొచ్చామా? నీళ్లు కావాలంటే పట్టించుకోవడం లేదు' అని వారు వాపోయారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కొంపెల్లి ఉప్పమ్మ, చేన్నబోయిన ధనమ్మ, కారు పోతుల పద్మ, మాట్లాడుతూ వారం రోజుల నుంచి బస్ స్టేషన్ వాడల్లో త్రాగునీటి బోర్ మోటర్ లేదు వారం రోజుల నుంచి నీరు అందడం లేదు, మిషన్ భగీరథ నీరు రావడంలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి విషయమై, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, గ్రామంలో బోర్ మోటార్,చేతి పంపులు కాలిపోయి, కరాబ్ అయిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు సమస్యను తెలుసుకొని తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మంచి చేయడంలోనే ఆత్మసంతృప్తి

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

వరంగల్ ఈస్ట్, మార్చి 28 (జనం సాక్షి) : మానవాళిని పాపాల నుంచి రక్షించేందుకు శిలువనెక్కి తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యేసుక్రీస్తు త్యాగనిరతి గొప్పదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని యేసు క్రీస్తు జీవితంలోని ఆదర్శాలను మంత్రి స్మరించుకున్నారు. ఒకరికి మంచి చేయడంలోనే ఎంతో ఆత్మసంతృప్తి ఉంటుందనే సందేశాన్ని యేసు క్రీస్తు జీవితం మనకు అందిస్తుందని మంత్రి తెలిపారు. క్రీస్తు జీవించిన కాలం ఆధారంగా మానవ చరిత్రను క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని విభజించేంతగా ఈ భువి పై క్రీస్తు ప్రభావం ఉందని మంత్రి తెలిపారు. క్రీస్తు ఆచరించి ప్రేమ, సహనం, కరుణ, త్యాగం అనే గుణాలను నిత్య జీవితంలో ఆచరించి యేసును మనలో నిలుపుకోవచ్చని మంత్రి సురేఖ పేర్కొన్నారు. అశాంతితో కొట్టుమిట్టాడుతున్న సమాజానికి క్రీస్తు బోధనలు సరైన దారి చూపుతాయని మంత్రి సురేఖ తెలిపారు.

ఆర్బీఐ నినాదాల పోటీల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం

- ప్రతిభచాటిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి

చెన్నారావుపేట, మార్చి 28 (జనంసాక్షి) : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆన్లైన్ వేదికగా నిర్వహించిన నినాదాల పోటీలలో మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వెలిదె ఆకాష్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారని వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.జయ తెలిపారు. 4000 రూపాయల నగదు బహుమతిని,ప్రశంసా పత్రాలను అందుకోనున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం పొందిన విద్యార్థి ఆకాష్ ,గైడ్ టీచర్ మమత లను జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి ఫోన్ ద్వారా అభినందించారు. వ్యాసం, నినాదాలు, పోస్టర్ మూడు విభాగాలలో మార్చి మొదటి వారంలో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించ గా వ్యాసరచన నినాదాలు రెండు విభాగాలలో ఉప్పరపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలలో ఆన్లైన్ వేదికగా పాల్గొన్నారని, ప్రకటించిన ఫలితాలలో నినాదాల పోటీలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం సాధించడం పట్ల హెచ్ఎం జయ హర్షం వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రే నేను మిలియనీరుగా మారుతే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను? అనే అంశంపై ఎనిమిదో తరగతి విద్యార్థి బి. కీర్తన జిల్లాస్థాయి విజేతగా నిలిచి 2000 రూపాయల బహుమతి అందుకుందని,ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ కొండి మాధవి గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు. సేవింగ్ అండ్ పవర్ ఆఫ్ కాంపౌండింగ్ అనే అంశంపై నిర్వహించిన నినాదాల పోటీలలో వెలిదె ఆకాష్ వరంగల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి 2000 రూపాయల బహుమతి అందుకున్నారని, తెలుగు స్కూల్ అసిస్టెంట్ వేముల మమత గైడ్ టీచర్ గా వ్యవహరించిందన్నారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలలో బహుమతులు సాధించడం పట్ల హెచ్ఎం జయ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. విద్యార్థి ఆకాష్, గైడ్ టీచర్ మమత లను హెచ్ ఎం జయతో పాటు ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్ ,కె.సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె. మాధవి టి.మురళి, బి. రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కృష్ణ, రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.

అన్నవరం, గండ్రలకు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కార ప్రదానం



హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : ప్రతిష్టాత్మక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 2022వ ప్రతిభా పురస్కారాలను కరీంనగర్ కు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు అన్నవరం శ్రీనివాస్‌కు, ప్రముఖ అవధాని డాక్టర్ గండ్ర లక్ష్మణరావులు హైదరాబాదులో అందుకున్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తంగేడ కిషన్ రావు , ముఖ్యఅతిథి ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు కవి బి.నరసింగరావు చేతుల మీదుగా జిల్లాకు చెందిన ఇరువురు ఈ పురస్కారం అందుకున్నారు. పురస్కార పత్రంతోపాటు 20000 రూపాయల పారితోషికం స్వీకరించారు. 2022 సంవత్సర ప్రతిభా పురస్కారాలు రిరువురితో పాటు మరో పదిమంది వివిధ రంగాలకు చెందిన వారికి అందజేశారు. విశ్వవిద్యాలయ పురస్కాలను స్వీకరించిన విజేతలు ఆయా రంగాల్లో మరింత కృషి చేసి సమాజ సేవ చేయాలని ఆచార్య కిషన్ రావు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ బట్టు రమేష్ , ఫస్ట్ అండ్ డైరెక్టర్ రింగు రామ్మూర్తి లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కొలకలూరి ఇనాక్ , డాక్టర్ అందెశ్రీ, తెలంగాణ ఎకానమిక్ ఫోరం 'సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య, తంగేడు నవనీత రావు తదితరులు పాల్గొన్నారు.

జనగామ ఎసిపి దామోదర్ రెడ్డిపై ఇసి వేటు

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) :

ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంగించి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న జనగాం ఏసీపీ దామోదర్ రెడ్డి మీద ఈసీ వేటు వేసింది. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా ఏసీపీ దామోదర్ రెడ్డి ఈనెల 23న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంగించి పాల్గొన్నారని ఎన్నికల సంఘానికి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే కంప్లైంట్‌పై విచారణ జరిపిన అనంతరం ఏసీపీ దామోదర్ రెడ్డినీ డీజీపీ ఆఫీస్‌కి అటాచ్ చేస్తూ ఈసీ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

రాజ గోపుర ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, మార్చి 28 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని ఉప్పల్ పరిధిలోని, రామంతా పూర్ వెంకట్ రెడ్డి నగర్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం రామంతాపూర్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ రాజ గోపుర (గాలిగోపురం) ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఐవీఎఫ్(అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. రాజ గోపుర (గాలిగోపురం) ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు జాలి గుణం, దాన గుణం ఉంటుంది అని, ఆధ్యాత్మికం తో పాటు అన్న దాన ధర్మాలు చేసే సేవా గుణము..కల్గి ఉంటారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.. గంజి రాజమౌళిగుప్త, సంబు పాండు, బోనగిరి శ్రీనివాస్, శ్రవణ్, రమేష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105